'రాజ్యం - విప్లవం'తో ప్రపంచానికి దశ-దిశ
- రెడ్‌బుక్‌డేలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- హమాలీ వర్కర్లతో 'రాజ్యం విప్లవం' పుస్తకావిష్కరణ

2

PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 201 | విజయవాడ, శనివారం 22 ఫిబ్రవరి 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Saturday 22 February 2025 | Rs

ప్లాట్‌ఫామ్‌పైకి దూసుకెళ్లిన ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ పిఎన్ బస్‌స్టాండ్‌లో పెను ప్రమాదం తప్పింది. శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో 2వ నెంబర్ ప్లాట్‌పామ్‌పైకి ఆర్‌టిసి బస్సు దూసుకెళ్లింది. ఆర్‌టిసి డ్రైవర్, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. స్టాండ్‌లో ఉన్న ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డిపోకు చెందిన ఆర్‌టిసి అల్ట్రా డీలక్స్ బస్సును తీసే సమయంలో ఒక్కసారిగా అదుపు తప్పింది. ఎయిర్‌బ్రేక్ ఫెయిల్ అవ్వడంతో బస్సు ప్లాట్ ఫామ్‌పైకి దూసుకెళ్లి మూడో నెంబర్ పిల్లర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగంతోపాటు అద్దాలు నుజ్జునుజ్జు అయ్యాయి. పిల్లర్‌కు అమర్చిన ఇనుప రేకు, రెయిలింగ్ దెబ్బతిన్నాయి. అదే సమయంలో అక్కడ ప్రయాణికులు ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్‌కు కూడా ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం తెలిసిన వెంటనే ఆర్‌టిసి ఉన్నతాధికారులు, పోలీసు ఆ ప్రాంతానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

చిరువ్యాపారులపై విద్యుత్ వడ్డన ఉపసంహరించండి

సిపిఎం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

చిరు వ్యాపారులపై విద్యుత్ వడ్డన ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్రకమిటీ డిమాండ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ప్రకటించిన 2025-26 విద్యుత్ టారిఫ్‌లో చిరువ్యాపారులపై 'టైమ్ ఆఫ్ డే'(టిఒడి) పేరిట అదనపు భారం వేయడాన్ని ఆ పార్టీ రాష్ట్రకమిటీ ఖండించింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్రకార్యదర్శి వి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయిందని, రిలయన్స్, క్రోమా, డిమార్ట్ తదితర భారీ మాల్స్‌తో ఇప్పటికే చిల్లర వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నదని వివరించారు. గ్రామాల్లో వ్యాపారాలు అంతంతమాత్రంగానే జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పుడు టిఒడి పేరిట సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు యూనిట్‌కు 50పైసల నుంచి రూపాయి వరకు అదనపు చార్జీ విధించడం దారుణమని పేర్కొన్నారు. ఆ భారం చిల్లర దుకాణాల కొనుగోలుదార్లపైనే పడుతుందని వివరించారు. కోవిడ్ అనంతరం వ్యాపారాలు పుంజుకోక, మరోవైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న చిరువ్యాపారుల సంక్షేమానికి రక్షణ చర్యలు చేపట్టడం మాని ఇలా కరెంట్ చార్జీలు పెంచడం ప్రభుత్వానికి తగని పని అని పేర్కొన్నారు. గంట గంటకూ రేటు మార్చడం కోసం వాడకాన్ని లెక్కగట్టడానికి స్మార్ట్‌మీటర్ ఉంటేనే సాధ్యమవుతుందని తెలిపారు. ఇటువంటి మోసపూరిత కండిషన్లు పెట్టి విద్యుత్ వినియోగదార్లకు ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు అంటగట్టే కుట్ర అని విమర్శించారు. కేంద్రంలోని మోడీ సర్కార్ తీసుకొచ్చిన ఆర్‌డిఎస్ఎస్ షరతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఈ విధాంగా అమలుకు పూనుకోవడం క్షంతవ్యం కాదన్నారు. మోడీ ప్రభుత్వ షరతుల అమలు, మరోవైపున అదాని వంటి కార్పొరేట్లకు స్మార్ట్‌మీటర్ల ద్వారా లబ్ధి చేకూర్చడమే రాష్ట్రప్రభుత్వ విధానంగా ఉందని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి కూడా పయనించడాన్ని రాష్ట్రప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఇప్పుడు చిరువ్యాపారులకు అలవాటు చేసి, ఆ తరువాత గృహ వినియోగదార్లపై కూడా టిఒడి ధరలు వడ్డించక మానరని పేర్కొన్నారు. టిఒడి పేరుతో విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్రప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దొంగదెబ్బ తీసే ఇటువంటి భారాలను ప్రజలు వ్యతిరేకించాలని, నిరసనలు తెలపాలని విజ్ఞప్తి చేశారు.

పరాన్నజీవులనటం సరికాదు
- జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై మాజీ బ్యూరోక్రాట్ల అభ్యంతరం

ఢిల్లీ రిమోట్ కంట్రోల్‌ను అంగీకరించం
- యుజిసి ముసాయిదా నిబంధనలపై ప్రతిపక్షాల ఆగ్రహం

7

పి4 సర్వేతో ఆందోళన

సంపాదనపరుల జాబితాలో వ్యవసాయ కూలీలు, పింఛనుదారులు

- వ్యక్తిగత వివరాలూ సేకరిస్తున్న సిబ్బంది
- భద్రతపై అనుమానాలు

చిత్తూరులో సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది





ఏయే జిల్లాల్లో

అనంతపురం	అన్నమయ్య
చిత్తూరు	కర్నూలు
నంద్యాల	ప్రకాశం
నెల్లూరు	సత్యసాయి
తిరుపతి	వైఎస్ఆర్ కడప

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గుట్టుచప్పుడు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు పేరుతో ఎంపికచేసిన జిల్లాల్లో నిర్వహిస్తున్న పి-4 సర్వేతో ప్రజానీకంలో ఆందోళన వ్యక్తమవుతోంది. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారి స్థితిగతులు మెరుగుపరిచే పేరిట పది జిల్లాల్లో ఈ సర్వేను ఈ నెల 20వ తేది (గురువారం) ప్రారంభించింది. మార్చి రెండవ తేది వరకు ఈ సర్వే కొనసాగనుంది. దీనిలో భాగంగా సర్వే సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల వివరాలు సేకరిస్తున్నారు. అయితే, సర్వే సిబ్బంది తీసుకుంటున్న వివరాల్లో ఎక్కువ భాగం ఆదాయానికి సంబంధించిన ప్రశ్నలే ఉండటంతో సంక్షేమ పథకాలపై కోత పడుతుందన్న ఆందోళన ప్రజానీకంలో వ్యక్తమవుతోంది. అదే సమయంలో సర్వేలో పాల్గొనడానికి నిరాకరించిన వారి పేర్లను సైతం నమోదు చేయాలని ఆదేశించడం, అటువంటి వివరాలు నమోదు చేసినప్పుడు బయోమెట్రిక్ ద్వారా ధృవీకరించి తీరాలని ఆదేశించిడం కూడా అనుమానాలకు కారణమౌతోంది. సర్వేలో పాల్గొనడానికి నిరాకరిస్తే ఏమౌతుందోనన్న ఆందోళన నెలకొంది.

ఏమిటీ సర్వే...?

స్వర్ణ ఆంధ్ర మిషన్‌లో భాగంగా పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20శాతం మంది వివరాలు సేకరించడానికి ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు ఈ నెల 18వ తేదిన జారీ చేసిన మెమోలో ప్రభుత్వం పేర్కొంది. గ్రామ సచివాలయాలు, వార్డు సచివాలయాల శాఖ సహకారంతో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు, సచివాలయాల సిబ్బంది సర్వేలో భాగస్వాములు అవుతున్నట్లు తెలిపింది. సర్వేలో పాల్గొనే సిబ్బందిని గుర్తించడంతో పాటు, వారికి శిక్షణ కార్యక్రమాలను కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. సర్వే సిబ్బందికి ఇచ్చిన పత్రాల్లో సేకరించిన డాటా ఆధారంగా, ఇళ్ల అవసరాలను కనుగుంటామని, దానికి అనుగుణంగా ప్రైవేటు రంగంతో కలిసి ప్రత్యేక ప్రాజెక్టులను అమలు చేస్తామని పేర్కొన్నారు. దీంతో సర్వేలో సేకరించే డేటా భద్రతపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే సమయంలో సంబంధిత ఇళ్ల వారు లేకపోతే, సిబ్బంది మళ్లీ వెళ్ళి వివరాలను తప్పనిసరిగా సేకరించాలని. ఒక వేళ ఇతర ప్రాంతాలకు వలస వెడితే ఆ వివరాలను కూడా నమోదు చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది.

ఆదాయం ఏ కొంచెమున్నా....

ఆదాయం ఏమాత్రం ఉన్నా కూడా సంపాదనపరులుగా నమోదు చేయాలని సిబ్బందికిచ్చిన మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొనడం చర్చనీయాంశంగా మారింది. 'ఏదైనా ఆదాయ వనరు కలిగిఉంటే వారిని సంపాదన కలిగిన సభ్యులు'గా పరిగణించాలని సర్వే పత్రాల్లో ప్రభుత్వం సూచించింది. పెన్షన్ పొందుతున్న వారు, వ్యవసాయ కూలీలను కూడా సంపాదన పరులకు ఉదాహరణలుగా ప్రభుత్వం చూపింది.

18 ప్రశ్నలు

మొత్తం 18 ప్రశ్నలకు సమాధానాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ధేశించింది. కుటుంబంలో ఎంత మంది సంపాదిస్తున్న వారు ఉన్నారు? ఇంట్లో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉన్నారా? సభ్యులు ఎవరైనా గడిచిన రెండేళ్లలో ఇన్‌కమ్ ట్యాక్స్‌చెల్లించారా? ఐటి రిటర్న్ దాఖలు చేశారా? ఇంట్లో ఎవరికైనా బ్యాంకు ఖాతా ఉందా? పట్టణ లేదా మునిసిపాలిటీ పరిధిలో ఆస్తులు ఏమైనా ఉన్నాయా?. కుటుంబ యజమాని ఆధార్ నెంబర్ నమోదు చేయాల్సిఉంటుంది. ఆయా కుటుంబాలు నివశిస్తున్న ఇళ్లు కచ్చా ఇళ్లా లేక పక్కా ఇల్లా అనేది యాప్‌లో నమోదు తప్పనిసరి. వీటితో పాటు వాణిజ్యేతర (నాన్ కమర్షియల్) 4 వీలర్ లేదా 2 వీలర్ (కుటుంబ జీవనోపాధికి ఉపయోగించని వాహనం) ఉంటే ఆ వాహనం వివరాలు నమోదుతో పాటు వ్యక్తిగతంగా ఉపయోగించే కార్లు, బైక్‌లను వాణిజ్యేతర వాహనంగా పరిగణిస్తారు. కుటుంబ సభ్యుల విద్యుత్ వినియోగం, ఇంట్లో టివి, ఫ్రిజ్, ఎసి,ఉన్నట్లయితే వాటి వివరాలు కూడా సర్వే టీమ్ నమోదు చేయడం తప్పనిసరి.

ఇవీ అనుమానాలు...

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారి వివరాల కన్నా ఇతర వివరాలు సేకరించడంపైనే ప్రభుత్వ దృష్టి ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆస్తులు, ఆదాయపన్ను చెల్లింపు వంటి వివరాలను అడగుతుండటమే దీనికి కారణం. పేదరికాన్ని చిహ్నాలైన చదువును మధ్యలోనే మానివేయడం, బాలకార్మికులు, ఆహార కొరత, పౌష్టికాహార లోపం,రక్తహీనతతో పాటు ఇతర అనారోగ్యాల వంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు ఈ సర్వేలో లేదు.

వ్యవసాయ కార్మికులపై న్యాయమూర్తుల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

చర్చా వేదికలో వక్తలు డిమాండ్



చర్చావేదికలో మాట్లాడుతున్న వి శ్రీనివాసరావు, చిత్రంలో రామకృష్ణ తదితరులు


ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సబ్సిడీలు, సంక్షేమ పథకాల వల్ల వ్యవసాయ కార్మికులు సోమరిపోతులుగా మారుతున్నారని న్యాయమూర్తులు, కార్పొరేట్ల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఉచిత పథకాల వల్ల తాత్కాలిక ఉపశమనమే తప్ప పేదరికం తగ్గదని అన్నారు. విజయవాడలోని ప్రెస్‌క్లబ్‌లో ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాలైన ఎఐఎడబ్ల్యూయు - బికెఎంయు ఆధ్వర్యాన శుక్రవారం చర్చా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్షులు దడాల సుబ్బారావు, సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు ధర్మాసనం నుంచి ఈ వ్యాఖ్యలు రావడం దారుణమైన విషయమన్నారు. రాజ్యాంగ లక్ష్యానికి, నిబద్ధతకు అనుగుణంగా ఈ వ్యాఖ్యలు లేవన్నారు. ప్రభుత్వం అమలు చేస్తుంది ఉచిత పథకాలు కాదు... ఉత్పత్తి పథకాలని చెప్పారు. ఇవి ఉంటేనే దేశంలో ఉత్పత్తి జరుగుతుందన్నారు. ఆరువేల జీతంలో పేదలు బతుకుతున్నారంటే ఈ పథకాలే కారణని అన్నారు. ఇవే లేకపోతే వ్యవస్థలో ఎప్పుడో తిరుగుబాటు వచ్చేదని తెలిపారు. పథకాల వల్ల సోమరితనం పెరుగుతుందనడాన్ని తప్పుబట్టారు. సామాన్య ప్రజలు రక్తమాంసాలను పిండితేనే జిడిపి పెరుగుతుందన్నారు. నిజానికి జిడిపికి అనుగుణంగా ప్రజల కొనుగోలు శక్తి లేదన్నారు. కొనుగోలు శక్తి లేదని ఆర్థిక సర్వేలో చెప్పారన్నారు. దీంతో ఉత్పత్తి సంక్షోభంలో పడుతుందన్నారు. శ్రమజీవులను అవమానించే వారికి ఆ కుర్చీలో కూర్చునే అర్హత లేదన్నారు. సోమరిపోతులంటే కార్పొరేట్లేనన్నారు. శ్రమజీవులపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. అమలులో ఉన్న పథకాలు నిలబెట్టుకోవడంతోపాటు కొత్త పథకాలను సాధించుకునేందుకు పోరాటాలు చేయాలని కోరారు.

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు.. వ్యవసాయ కార్మికులను పరాన్నభుక్తులుగా పేర్కొనడాన్ని తప్పుబట్టారు. ప్రాజెక్టులకు రాళ్లెత్తిందెవరు, వ్యవసాయ పనులు చేస్తుందెవరని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఇటువంటి వ్యాఖ్యలు చర్చకు వచ్చినా సరైనవి కాదని అనేక మంది తోసిపుచ్చారన్నారు. పేదరికాన్ని మిగతా 2లో

ఏప్రిల్ 20న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాల)లో ఆరోతరగతిలో చేరాలనుకున్న విద్యార్థులకు 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20న జరగనుంది. ఇందుకు సంబంధించిన వివరాలను పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజు శుక్రవారం విడుదల చేశారు. ఈ నెల 24 నుంచి మార్చి 31వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష ఫీజును విద్యార్థులు చెల్లించొచ్చు. ఈ నెల 25 నుంచి మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మెరిట్ జాబితాను, ఎంపికైన విద్యార్థుల జాబితా ఏప్రిల్ 27వ తేదీన ప్రకటిస్తారు. సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఏప్రిల్ 30వ తేదీన నిర్వహించి జూన్ నుంచి తరగతులు ప్రారంభిస్తారు. అభ్యర్థులు మరింత సమాచారం www.cse.ap.gov.in, www.apms.acfss.in వెబ్‌సైట్లలో పొందుపరిచారు. దరఖాస్తులు ఎప్పటి వరకు సమర్పించాలో వెల్లడించలేదు.

మిర్చికి రూ.11,600కు పైగా మద్దతు ధర

కేంద్రానికి మంత్రి రామ్మోహన్ నాయుడు విజ్ఞప్తి




ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మిర్చి క్వింటా ధర రూ.11,600కు పైగా పెంచాలని కోరామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తెలిపారు. శుక్రవారం నాడిక్కడ కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ కార్యాలయంలో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయశాఖ అధికారులు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు. అమరావతి నుంచి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయశాఖ అధికారులు వర్చువల్‌గా సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మిర్చి రైతుల సమస్యలపై చర్చించారు. సమావేశం అనంతరం రామ్మోహన్‌నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. మిర్చి రైతులకు సంబంధించి సిఎం చంద్రబాబు విజ్ఞప్తులపై చర్చ జరిగిందన్నారు. మిర్చి సేకరణ వెంటనే ప్రారంభించాలని అడిగామని, సేకరణను వీలైనంత త్వరగా ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుంచి డిఫరెన్స్ ఆఫ్ ప్రైస్ చెల్లించడానికి ఉన్న మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐసి) 25 శాతాన్ని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఆమోదం తీసుకుని 75 శాతం వరకు పొడిగి స్తామని స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. మార్కెట్ ధర, ఉత్పత్తి ఖర్చు మధ్య తేడాను కూడా పరిశీలిస్తామని చెప్పినట్లు తెలిపారు. క్వింటా మిర్చి ధర రాష్ట్ర ప్రభుత్వం రూ.11,600 నిర్ణయిస్తే, కేంద్ర ప్రభుత్వం రూ.10 వేల వరకే ఇచ్చిందని తెలిపారు. ఈ అంశాన్ని కూడా లేవనెత్తామని, క్వింటా ధర రూ.11,600, ఆపై ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. ఐకార్‌కు సంబంధించిన అధికారులను కూడా పిలిపించారని, ఆ ధరను ఆమోదించాలని వారికి కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆదేశాలిచ్చారని తెలిపారు. మిర్చి ఎగుమతులు గతంలో జరిగినట్లు ఇప్పుడు జరగటం లేదని, దానిపై కూడా చర్చించామని పేర్కొన్నారు. ఎగుమతులను ప్రోత్సహించేందుకు తీసుకున్న నిర్ణయాలు అమలుకు రాష్ట్ర స్థాయిలోనే మిర్చి ఎగుమతుదారులు, ఎఫ్‌పిఒఎస్, రైతులతో సమావేశం ఏర్పాటుచేసి వారితోనే సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కెఆర్ఎంబి సమావేశం 24కు వాయిదా

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో




కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కెఆర్ఎంబి) అత్యవసరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నీటి వాటాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించాలని కెఆర్ఎంబి నిర్ణయించి ఈ మేరకు సమాచారం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణా బోర్డు చైర్మన్ అతుల్‌జైన్ శుక్రవారం మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది. అయితే, తనకు ముందుగానే నిర్ణయించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందున ఈ సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని, దీన్ని సోమవారానికి వాయిదా వేయాలని కృష్ణా బోర్డుకు ఆంధ్రప్రదేశ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ విజ్ఞప్తి చేశారు. దీంతో, శుక్రవారం జరగాల్సిన ప్రత్యేక సమావేశాన్ని కెఆర్ఎంబి చైర్మన్ వాయిదా వేశారు. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు హైదరాబాద్‌లోని జలసౌధలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు సమాచారం పంపించింది.

తెలంగాణ అభ్యంతరం

కెఆర్ఎంబి సమావేశం వాయిదాపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది. సాగర్ నుంచి అదనంగా ఒక్క చుక్క నీటినీ తరలించకుండా ఎపిని అడ్డుకోవాలని తెలంగాణ ఇరిగేషన్ కార్యదర్శి రాహుల్ బొజ్జా బోర్డుకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం సమావేశానికి హాజరైన ఆయన ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపుపై నిరసన వ్యక్తం చేశారు. రానున్న జులై వరకు తాగు, సాగు నీటి అవసరాల కోసం నాగార్జున సాగర్ నుంచి 116 టిఎంసిలు విడుదల చేయాలని కోరుతూ కెఆర్ఎంబి చైర్మన్‌ను రాహుల్ బొజ్జా లేఖ అందజేశారు.

ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కశ్యప్ పటేల్



వాషింగ్టన్ : అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ సంస్థ డైరెక్టర్‌గా భారత సంతతికి చెందిన కశ్యప్ పటేల్ నియమితులయ్యారు. సెనెట్‌లో గురువారం జరిగిన ఓటింగ్‌లో 51-49 ఓట్ల తేడాతో కశ్యప్ గెలిచారు. డెమొక్రటిక్ పార్టీ ఎంపిలందరూ కశ్యప్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు. ఎఫ్‌బిఐకి తొమ్మిదవ డైరెక్టర్‌గా ఆయనను నియమిస్తూ అధ్యక్షుడు ట్రంప్ అధికారిక సంతకం చేశారు. ఎఫ్‌బిఐను పారదర్శకత, బాధ్యత, న్యాయానికి మారుపేరుగా పునర్నిర్మిస్తామని కశ్యప్ ఎక్స్‌లో పోస్టు చేశారు. గుజరాత్‌కు చెందిన తల్లిదండ్రులకు 1980లో న్యూయార్క్‌లో కశ్యప్ జన్మించారు. న్యూయార్క్‌లో న్యాయ పట్టా పొందారు. యుకెలోని యూనివర్సిటీ కాలేజ్ లండన్ ఫ్యాకల్టీ ఆఫ్ లాస్‌లో అంతర్జాతీయ న్యాయ విద్యలో సర్టిఫికెట్ పొందారు. నేషనల్ సెక్యూరిటీ అడ్వైజర్‌గా, హౌజ్ పర్మనెంట్ సెలెక్ట్ కమిటీ ఆన్ ఇంటెలిజెన్స్‌లో సీనియర్ కౌన్సిల్‌గా పనిచేశారు.

రాజకీయాలెవరు చేస్తున్నారు?

ధర్మేంద్ర ప్రదాన్ వ్యాఖ్యలపై స్టాలిన్ ఆగ్రహం

చెన్నై : డిఎంకె ఉనికిలో ఉన్నంతకాలం తమిళభాష, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎటువంటి చర్యలనూ అనుమతించదని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ స్పష్టం చేశారు. గురువారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్టాలిన్ రాసిన లేఖకు కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శుక్రవారం స్పందించారు. విద్యను రాజకీయం చేయొద్దని, ఎన్ఇపి 2020ను చిన్నచూపు చూడొద్దని, ప్రగతిశీల విద్యాసంస్కరణలను బెదిరింపులుగా మార్చే రాజకీయాలు తగవని' ప్రధాన్ ఎక్స్‌లో స్టాలిన్‌ను ఉద్దేశించి లేఖ పోస్టు చేశారు. ఈ లేఖపై స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రాజకీయాలు ఎవరు చేస్తున్నారు? మీరా? మేమా? త్రిభాషా విధానానికి ఆమోదిస్తేనే నిధులు విడుదలవుతున్నాయి.బ్లాక్‌మెయిల్ చేయడం రాజకీయం కాదా? ఎన్ఇపి పేరుతో హిందీని రుద్దడం రాజకీయం కాదా? భిన్న భాషలున్న దేశాన్ని ఒకే భాషా దేశంగా చేయాలనుకోవడం రాజకీయం కాదా? ఒక పథకానికి ఉద్దేశించిన నిధులను మరో పథకానికి మళ్లించడం రాజకీయం కాదా? అని కేంద్రాన్ని నిలదీశారు. ప్రజల సంక్షేమం కోసం డిఎంకె ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తుంటే... బిజెపి ప్రభుత్వం మతపరమైన ఉద్రిక్తతల కోసం ఖర్చు చేస్తోందని అన్నారు. పిఎంశ్రీ స్కూల్ పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల రూ.5 వేల కోట్లు తమిళనాడు నష్టపోతోందని ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. 'మంత్రి గారూ.. తమిళనాడు నుంచి వచ్చే పన్నులు మీకు ఇవ్వం. అని చెప్పడానికి ఒక్క సెకను కూడా పట్టదు' అని హెచ్చరించారు. సమాఖ్య స్ఫూర్తి ఇచ్చి పుచ్చుకోవడంలో ఉంటుందని, రాజ్యాంగం ప్రధానం లక్షణం కూడా అదేనని అన్నారు. దీన్ని అర్థం చేసుకోకుండా పాలించడం దేశానికి పెద్ద శాపమని అన్నారు. నూతన విద్యావిధానాన్ని తీసుకొచ్చింది హిందీని వ్యాప్తి చేసేందుకేనని, విద్యను ప్రోత్సహించడానికి కాదని విమర్శించారు.


ద్విభాషా విధానాన్నే అనుసరిస్తాం : ఉదయనిధి

అంతకుముందు తమిళనాడు ఉపముఖ్యమంత్రి ఉధయనిధి స్టాలిన్ చెన్నైలో మీడియాతో మాట్లాడుతూ తమిళనాడు ద్విభాషా విధానాన్ని మాత్రమే అనుసరిస్తుందని, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) -2020, త్రిభాషా విధానాన్ని డిఎంకె ఎప్పటికీ ఆమోదించదని చెప్పారు. 'మేం మా వాటా నిధులు దాదాపు రూ.2,150 కోట్లను అడుగుతున్నాం. వారు (కేంద్రం) మమ్మల్ని ఎన్ఇపి, త్రిభాషా విధాన్ని అంగీకరించాలని అడుగుతున్నారు. తమిళనాడు ఎల్లప్పుడూ త్రీ భాషా విధానాన్ని వ్యతిరేకిస్తుంది. కాబట్టి ఇక్కడ రాజకీయాలు చేయడానికి ఏం ఉంది' అని ప్రశ్నించారు.

అందుబాటులోకి ఇంటర్ హాల్ టికెట్లు

- వెబ్‌సైట్‌తోపాటు వాట్సాప్ ద్వారా పొందే అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. మార్చి ఒకటి నుంచి ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు మొదలుకానున్న విషయం తెలిసిందే. విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్‌సైట్‌తోపాటు వాట్సాప్‌లో పొందే అవకాశాన్ని ఇంటర్మీడియట్ బోర్డు కల్పించింది. మన మిత్రలో భాగంగా 9552300009 వాట్సాప్ నెంబర్ ద్వారా పొందవచ్చు. విద్యార్థి ఆధార్ నెంబర్, పుట్టినరోజు తేదీ పొందుపరిచి హాల్ టికెట్ పొందొచ్చు. అదే విధంగా బోర్డు వెబ్‌సైట్ bie.ap.gov.in నుంచి ఆధార్ నెంబర్, పుట్టిన తేదీ ఉపయోగించి హాల్ టికెట్ డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉంది.

సైనిక లాంఛనాలతో జవాన్ అంత్యక్రియలు

ప్రజాశక్తి-కర్లపాలెం, బాపట్ల

సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాను పరిశా మోహన వెంకట్ అంత్యక్రియలు శుక్రవారం ముగిశాయి. ఫీల్డ్ ఫైరింగ్ ప్రాక్టీసు చేస్తుండగా మిస్ ఫైర్ జరిగి రాజస్థాన్‌లో మంగళవారం ఆయన మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి జవాన్ స్వగ్రామం పిట్టలవానిపాలెనికి మృతదేహం చేరుకుంది. శుక్రవారం జరిగిన అంతిమయాత్రలో ఆర్మీ అధికారులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మాజీ సైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సైనిక లాంఛనాలతో ఆర్మీ జవాన్లు గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపిన అనంతరం కుటుంబసభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. జవాన్ కుటుంబ సభ్యులను బాపట్ల శాసనసభ్యులు నరేంద్రవర్మ ఓదార్చారు.

ఫిర్యాదులు పరిశీలన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నిషేధిత భూముల జాబితాలో ప్రైవేట్ భూములను చేర్చారంటూ ప్రభుత్వానికి ఫిర్యాదులు భారీగా అందుతున్నాయి. కొందరైతే ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో కోర్టు సూచనతో వచ్చిన అర్జీలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలించాలని నిర్ణయించింది. సిసిఎల్‌ఎ తాజాగా విడుదల చేసిన ఉత్తర్వుల్లో కలెక్టర్ల నేతృత్వంలోని కమిటీ ఆయా ఆర్‌డిఒల ద్వారా వినతులను విచారణ చేయనుంది. నిషిద్ధ జాబితాలోకి ఎకరా, రెండెకరాలు చేర్చాల్సి ఉన్నప్పటికీ సర్వే నెంబరు మొత్తం జాబితాలోకి చేర్చారు. పరిశీలన పూర్తయ్యి జిల్లా కలెక్టర్ల నుంచి జిల్లా రిజిస్ట్రార్లకు జాబితా చేరే వరకు నిషిద్ధ జాబితాలో ఉన్న భూములు రిజిస్ట్రేషన్లు జరగవని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు.

మెరుగైన వైద్య సేవలకు 30 సూత్రాల ఎజెండా

- మంత్రి సత్యకుమార్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజలకు మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు, వైద్యారోగ్య శాఖ పర్యవేక్షణ పరిపాలనను పటిష్టం కోసం ఆ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ 30 అంశాలతో ఎజెండాను రూపొందించారు. ఆయా అంశాలపై నిర్దిష్ట కాలపరిమితుల మేరకు నిరంతర ప్రయాస, పనితీరు, ఫలితాల సమీక్షలు జరపాలని వైద్యారోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబును శుక్రవారం ఆదేశించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలు, ఆలోచనలు, వైద్య సేవలు, శాఖ పనితీరుపై చేసిన సమీక్షల్లో వెల్లడైన అంశాల ఆధారంగా ఈ ఎజెండాను రూపొందించినట్లు ఆరోగ్యశాఖ సమీక్షలో తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్-2047 విజన్ పత్రంలోని లక్ష్యాలను, మార్గాలను ప్రజలకు తెలిపి లక్ష్యసాధన ప్రయత్నంలో సంబంధిత అందర్నీ భాగస్వాములను చేయాలని తెలిపారు.

గ్రీన్ కెమిస్ట్రీ రంగంలో ఉద్యోగ అవగావకాశాలు మెండు

- సిటియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టివి కట్టమణి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

గ్రీన్ కెమిస్ట్రీ రంగంలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉంటాయని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ టివి కట్టమణి తెలిపారు. 'గ్రీన్ అండ్ సస్టయినబుల్ కెమిస్ట్రీ' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు శుక్రవారం సిటియులో ప్రారంభమైంది. సాయి ఫార్మా స్యూటికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ బి.వి.శశిధర్ గౌరవ అతిథిగా, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ అఖిల కుమార్ సాహూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పర్యావరణ అనుకూల రసాయన ప్రక్రియలకు పెరుగుతున్న ప్రాముఖ్యత, స్థిరమైన పారిశ్రామిక పద్ధతుల అవసరం, గ్రీన్ కెమిస్ట్రీలో తాజా పరిశోధన ధోరణులను వివరించారు. వైస్ ఛాన్సలర్ టివి కట్టిమని అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యా నైపుణ్యం, పరిశోధన-ఆధారిత ఆవిష్కరణలను పెంపొందించడానికి కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం కట్టుబడి ఉంటుందని, ప్రపంచస్థాయిలోగల వివిధ పర్యావరణ సవాళ్లను పరిష్కరించడానికి కెమిస్ట్రీలో కొత్త పద్ధతులను అన్వేషించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సదస్సులో హైదరాబాద్ ఐఐటి ప్రొఫెసర్ జి.సత్యనారాయణ, భువనేశ్వర్ ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ రాంబాబు దండేలా, రూర్కెలా ఐఐటి నుంచి డాక్టర్ యాదగిరి డోంగారి, వెల్లూరు విట్ నుంచి ప్రొఫెసర్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియాలో అనుచిత పోస్టుల కట్టడికి చర్యలు చెప్పండి

- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి

సామాజిక మాధ్యమాల్లో అసభ్య, అభ్యంతరకర పోస్టులపై హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. వాటిని కట్టడి చేసి తీరాలని గట్టిగా చెప్పింది. వాటిని నిరోధించకుంటే ప్రత్యర్థులపై కక్ష సాధింపులకు ఆస్కారం ఉంటుందని హెచ్చరించింది. స్వేచ్ఛను వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు దుర్వినియోగం కారాదంది. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తీసుకునే చర్యలు వివరించాలని ఆదేశించింది విచారణను ఈ నెల 27కు వాయిదా వేస్తూ జస్టిస్ న్యాపతి విజయ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సోషల్ మీడియా పోస్టుల వ్యవహారంలో నమోదైన కేసుల్లో తమకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వైసిపి సోషల్ మీడియా మాజీ ఇన్‌ఛార్జి సజ్జల భార్గవ్‌రెడ్డి ఇతరులు వేసిన పిటిషన్లను హైకోర్టు మరోసారి విచారించింది.

'రాజ్యం - విప్లవం'తో ప్రపంచానికి దశ-దిశ

- రెడ్‌బుక్‌డేలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- హమాలీ వర్కర్లతో 'రాజ్యం - విప్లవం' పుస్తకావిష్కరణ


రెడ్ బుక్‌డే సందర్భంగా రాజ్యం - విప్లవం పుస్తకాన్ని చదువుతున్న వి శ్రీనివాసరావు, హరికిషోర్, కార్మికులు, తదితరులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

లెనిన్ రచించిన 'రాజ్యం..విప్లవం' పుస్తకం ప్రపంచానికి కొత్త దశ-దిశను నిర్దేశించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. రెడ్‌బుక్‌డే సందర్భంగా లెనిన్ ప్రసిద్ధ రచన 'రాజ్యం విప్లవం' పుస్తకావిష్కరణ శుక్రవారం సాయంత్రం బాలోత్సవ భవన్లో జరిగింది. హమాలీ కార్మికులు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఈ పుస్తకంలోని కొన్నిముఖ్యమైన కొటేషన్లతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సిపిఎం సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ, సంస్కరణల అమలు చేపట్టిన 30 ఏళ్ల తరువాత ప్రపంచీకరణ సంక్షోభంలో పడిందని అన్నారు. ఈ నేపథ్యంలో రాజ్యం - విప్లవం పుస్తక ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. కమ్యూనిస్టు ప్రణాళికకు కొనసాగింపుగా ఈ పుస్తకం వచ్చిందన్నారు. కమ్యూనిస్టు ప్రణాళిక అమలు, కార్యాచరణపై ప్రతి ఒక్కరూ సంపూర్ణ అవగాహన ఉండాలని తెలిపారు. 1871లో జరిగిన పారిస్ కమ్యూన్‌ను పెట్టుబడిదారులు కూల్చివేశారని, బూర్జువా వర్గాన్ని ఎదుర్కోవాలంటే అన్ని రకాల శక్తియుక్తులతోపాటు పార్టీ చైతన్యం అత్యంత కీలకమని తెలిపారు.

విద్యావిధానంలో గత 30 ఏళ్లుగా వచ్చిన మార్పుల్లో వ్యక్తివాదం ముందుకు వచ్చి సామాజికాభివృద్ధి వెనక్కుపోయిందని అన్నారు. సంస్కరణల అమల్లో భాగంగా విద్యావ్యవస్థను దెబ్బతీశారని, ఇది సామాజికాభివృద్ధిని దెబ్బతీసిందని, దాని ప్రభావం వల్ల సంక్షోభం ఏర్పడిందని వివరించారు. యువతలో స్ఫూర్తిని నింపడం ద్వారా కమ్యూనిజాన్ని, మార్క్సిజాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. సిపిఎం సీనియర్ నాయకులు బి.ఆర్.తులసీరావు మాట్లాడుతూ కార్మికవర్గం దోపిడీకి గురవుతోందని, ఇలాంటి సమయంలో రాజ్యం విప్లవం పుస్తక సారాంశాన్ని యువతలోకి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్ కె.లక్ష్మయ్య వక్తలను వేదికమీదకు ఆహ్వానించారు. ప్రజాశక్తి జనరల్ మేనేజర్ హరికిషోర్ అధ్యక్షత వహించారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, ప్రజానాట్యమండలి కళాకారులు చంద్రానాయక్, జగన్ విప్లవ గేయాలు ఆలపించారు.

పిజిసెట్ రద్దు చేయాలి

- ఉన్నత విద్యామండలి వద్ద ఎస్ఎఫ్ఐ నిరసన

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉమ్మడి పిజిసెట్ ప్రవేశ పరీక్షను రద్దు చేసి యూనివర్సిటీల వారీ ప్రవేశాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యామండలి కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కె ప్రసన్నకుమార్, ఎ అశోక్ మాట్లాడుతూ.. యూనివర్సిటీ పరిధిలో పిజిసెట్ ప్రవేశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిందని తెలిపారు. అధికారంలోకి వచ్చాక మరలా ఉమ్మడి ప్రవేశాలకు నోటిఫికేషన్ ఇవ్వడం తగదన్నారు. 2021 వరకు యూనివర్సిటీల పరిధిలో ఉన్న ఈ పరీక్షను జాతీయ విద్యావిధానం ముసుగులో ఉన్నత విద్యామండలి నిర్వహిస్తుందని తెలిపారు. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో 40 శాతం అడ్మిషన్లు తగ్గాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తగ్గారనే నెపంతో కోర్సులు రద్దు చేయడం గానీ విలీనం చేయడం గానీ చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కృష్ణా, ద్రావిడ, ఆంధ్రా యూనివర్సిటీల్లో ఇలానే చేశారని వివరించారు. విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్లు లేక విలవిలలాడుతున్నాయని తెలిపారు. గత విధానాలనే కూటమి ప్రభుత్వం కొనసాగిస్తూ ఉన్నత విద్యను విద్యార్థులకు దూరం చేస్తోందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడే విధంగా ఏ యూనివర్సిటీకి ఆ యూనివర్సిటీనే ప్రవేశాలను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ మధుమూర్తిని కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓ పరమేష్, అబ్దుల్లా, సహాయ కార్యదర్శి రవి, సభ్యులు రంగప్ప, బంగి శివ, నాయకులు ప్రణీత, శ్రీనుమాధవ్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటు ఏజెన్సీలకు సిబ్బంది నియామక అధికారం సరికాదు

- మంత్రివర్గ నిర్ణయం ఉపసంహరించుకోవాలి
- మంత్రి నారాయణకు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆప్కాస్‌ను రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు పొరుగు సేవల సిబ్బందిని నియమించుకునే అధికారం ఇవ్వాలనే మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) మంత్రి నారాయణను కోరింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, రాష్ట్ర నాయకులు కె వెంగమ్మ, తిరుపాల్, సుంకర రవి, ప్రకాష్, నాగరాజు తదితరులు వినతిపత్రం సమర్పించారు. పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్, డైరెక్టర్ సంపత్‌కుమార్‌కూ వినతి ఇచ్చారు. అనంతరం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. శాశ్వత స్వభావం కలిగి ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రాణాలొడ్డి పనిచేస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్, ఎన్‌ఎంఆర్ కార్మికులను పర్మినెంటు చేయాలని కోరారు. ఆప్కాస్‌లో నమోదైన వారు సుమారు లక్ష మంది ఉంటే అందులో దాదాపు 45 వేల మంది మున్సిపల్ కార్మికులేనని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పిన వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేయలేదని, హామీని తుంగలో తొక్కి ఆప్కాస్‌ను తెచ్చిందన్నారు. దీనివల్ల ప్రైవేటు ఏజెన్సీల బెడద తగ్గి కార్మికులకు ప్రతినెలా జీతాల్లో కోత లేకుండా వేతనాలు ఒకటి లేదా రెండో తేదీల్లో పడ్డాయని వివరించారు. వేతనాలు సకాలంలో చెల్లించరని, ఇఎస్ఐ, పిఎఫ్ నిధులు గోల్‌మాల్ అయ్యే అవకాశం ఉందన్నారు. దళారుల ఇష్టారాజ్యం అవుతుందని చెప్పారు. ఈ ప్రభుత్వమైనా ప్రైవేటు ఏజెన్సీల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. ఒకవేళ ఆప్కాస్‌ను రద్దు చేస్తే కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఇంజినీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలని, గత 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జిఓలు జారీ చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ.. త్వరలోనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

'శ్రమే' జగతికి మూలం

- 'శ్రమకావ్యం' గాన సభలో వక్తలు
- అలరించిన అశోక్‌తేజ గానం



శ్రమకావ్యం గానం చేస్తున్న రచయిత సుద్దాల అశోక్‌తేజ, వేదికపై సిహెచ్ నర్సింగరావు, కందారపు మురళి, మల్లారపు నాగార్జున

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

'శ్రమ జగతికి మూలం.. కష్టానికి తగ్గ విలువ రావాలి' అని పలువురు వక్తలు 'శ్రమకావ్యం' గాన సభలో ఉద్ఘాటించారు. తిరుపతిలోని వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ప్రముఖ సినీ రచయిత సుద్దాల అశోక్ తేజతో 'శ్రమ కావ్యం' గానం కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంస్థ కార్యదర్శి మల్లారపు నాగార్జున అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సుద్దాల అశోక్‌తేజ హాజరై మాట్లాడారు. 2016లో 'శ్రమకావ్యం' రాశానని, దానికి బీజం అంతకు పది సంవత్సరాల ముందే పుట్టిందని తెలిపారు. తాను ఇంటర్మీడియట్ చదివే రోజుల్లో భవన నిర్మాణ మేస్త్రీ వద్ద అసిస్టెంట్‌గా పని చేశానని, శని.. ఆదివారాల్లో కూలి పనులకు వెళ్లి వచ్చే డబ్బుతో చదువుకున్నానని తెలిపారు. అప్పుడే తనకు శ్రమ గొప్పతనం తెలిసిందని, అప్పటి నుంచి శ్రమజీవులపై పాటలు, కవితలు రాస్తూనే ఉన్నానన్నారు. ప్రేమపై ఇప్పటి వరకు సినీ గేయాలలో పది వేల పాటలు వచ్చి ఉంటాయని, జీవితంలో ప్రేమ ఒక భాగమని, జీవితంలో గొప్పది శ్రమ అని వివరించారు. భూమి పుట్టినప్పటి నుంచి ఎన్ని చెమట చుక్కలు భూమిపై రాలి ఉంటాయో, వాటన్నిటికీ లెక్కలు కడితే శ్రమపై ఎన్ని లక్షల కోట్లు పాటలు రావాలని అన్నారు. ఆ ఆలోచనే తన కావ్యానికి పునాది వేసిందని తెలిపారు. తాను రచించిన శ్రమ కావ్యాన్ని తానే గానం చేసి ప్రేక్షకులను అలరింపజేశారు. మరో ముఖ్య అతిథి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. విశాఖపట్నంలో మొదటిసారిగా శ్రమ కావ్యం గానం ఏర్పాటు చేశామన్నారు. అప్పటి నుంచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇప్పటి వరకు 57 కావ్య గానాలు జరిగాయని తెలిపారు. శ్రమ జగతికి మూలమని, ఇది జగమెరిగిన సత్యమని చెప్పారు. మన పాలకులు ఆదాని, అంబానిలే మూలం అనేలా వ్యవహరిస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ.. శ్రమను గుర్తిస్తూ సుద్దాల అశోక్ తేజ రచించిన శ్రమ కావ్య గానాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షులు మల్లారపు నాగార్జున మాట్లాడుతూ 58వ శ్రమ కావ్య గానాన్ని తిరుపతిలో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. సమాజ పరిణామక్రమాన్ని అణువణువునా అధ్యయనం చేసి సుద్దాల అశోక్ తేజ శ్రమకావ్యం రచించారన్నారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞాన కేంద్రం గౌరవ అధ్యక్షులు టెంకాయల దామోదరం, సుద్దాల అశోక్ తేజ సతీమణి నిర్మల పాల్గొన్నారు.

'రోస్టర్' తప్పులపై ప్రకటన చేయాలి: షర్మిల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనలు, విజ్ఞప్తులను ప్రభుత్వం పెడచెవిన పెట్టడం దారుణమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ షర్మిల పేర్కొన్నారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిదిద్దే అంశంపై, మెయిన్ పరీక్ష నిర్వహణపై ప్రభుత్వం వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. ఆందోళనలో ఉన్న మెయిన్ అభ్యర్థులను పిలిచి చర్చించాలని సిఎం చంద్రబాబును కోరారు. రోస్టర్ విధానంలో తప్పులు సరిచేయకుంటే నష్టం జరుగుతుందని అభ్యర్థులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. న్యాయపరమైన ఇబ్బందులతో నోటిఫికేషన్ రద్దయ్యే అవకాశం ఉందని చెప్పారు. హడావిడిగా ఈ నెల 23న పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.

క్రీడాకారులు అత్యుత్తమంగా రాణించాలి

- శాప్ ఛైర్మన్ రవినాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

క్రీడలు అత్యుత్తమంగా రాణించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టతలను ప్రపంచ వ్యాప్తంగా ఇనుమడింపజేయాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు కోరారు. క్రీడాకారుల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. పారా స్పోర్ట్స్ క్రీడాకారులు.. ఛైర్మన్‌ను విజయవాడలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 10 నుంచి 13వ తేదీ వరకూ దుబాయ్‌లో జరిగిన 16వ ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో హైజంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించినట్లు శ్రీకాకుళానికి చెందిన పారా అథ్లెట్ మంత్ర లోకేష్ వివరించారు. 62వ నేషనల్ రోలర్ స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు తాడేపల్లికి చెందిన స్కేటర్ మెరుగుపాల హసీన్ తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి క్రీడాకారులందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఛైర్మన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎపి పారా స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రటరీ రామస్వామి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలతో ఎర

- ఆశ చూపించి సైబర్ మోసాలు
- నిందితులపై 20 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాల్లో 213 ఎఫ్ఐఆర్‌లు
- ముగ్గురు పాన్ ఇండియా నిందితులు అరెస్టు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోను ప్రొఫైల్ పిక్చర్‌గా వాడుతూ ప్రభుత్వ పథకాలను ఆశగా చూపించి ప్రజలను మోసం చేస్తున్న ముగ్గురు పాన్‌ఇండియా సైబర్ నేరగాళ్లను అరెస్ట్ చేసినట్లు బాపట్ల జిల్లా ఎస్‌పి తుషార్ డూడీ తెలిపారు. ఈ వివరాలను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన వెల్లడించారు. ఎస్‌పి తెలిపిన వివరాల మేరకు.. రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన ఆచారి రంజిత్ సింగ్, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం అల్లినగరం గ్రామానికి చెందిన ఆవులమండ వెంకట నారాయణ, వెస్ట్ ఢిల్లీకి చెందిన జతిన్ ఏ సాహిల్ ముఠాగా ఏర్పడి.. సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. 2024 డిసెంబర్ 19న చీరాలలోని ఆనందపేటకు చెందిన వ్యక్తికి సైబర్ మోసగాళ్లు కాల్ చేశారు. ఫోన్ చేసిన వ్యక్తి తనకు తాను ఆరోగ్య శాఖ ప్రతినిధిగా చెప్పుకుని మాట్లాడారు. పాలిచ్చే తల్లుల కోసం ముఖ్యమంత్రి జనని సురక్ష పథకం కింద రూ.70 లక్షలు కేటాయించారని నమ్మించారు. ఆనందపేటకు చెందిన వ్యక్తి పరిధిలోని వ్యక్తుల ఫోన్ నంబర్లను తీసుకొని సదరు వ్యక్తులను సంప్రదించి మాయ మాటలతో ప్రలోభపెట్టి ఫోన్‌పే ద్వారా ముందు కొంత డబ్బు బదిలీ చేయమని వారిని ఒప్పించారు.

మొత్తం ముగ్గురి నుంచి రూ.1,64,724 నగదును బదిలీ చేయించుకున్నారు. తర్వాత తాము మోసపోయిన విషయం గుర్తించిన బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చీరాల రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ కేసును సవాలుగా తీసుకున్న పోలీసులు ఒక బృందాన్ని ఢిల్లీకి పంపించారు. ఢిల్లీలో జతిన్‌ను అరెస్టు చేశారు. అతనిచ్చిన సమాచారం మేరకు మిగతా ఇద్దరినీ పట్టుకున్నారు. నిందితులు ఢిల్లీలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసి సైబర్ క్రైమ్ కార్యకలాపాలను నిర్వహిస్తూ వచ్చారు. కాల్ డేటా విశ్లేషణలో నేరస్తులు 96 సిమ్‌కార్డులను ఉపయోగించి 132 మందిని మోసం చేశారు. ఎపిలో 107 మందిని, తెలంగాణలో 12, ఉత్తరప్రదేశ్‌లో మూడు, రాజస్థాన్‌లో ఏడు, జార్ఖండ్ లో ముగ్గుని మోసం చేసి మొత్తం రూ.66 లక్షల మేర కాజేశారు. నిందితులను గతంలో పోరుమామిళ్ల, కడపలో సైబర్ మోసం కేసులలో 2023 జనవరిలో పోలీసులు అరెస్టు చేసినప్పుడు వారినుంచి అనేక బ్యాంకు ఖాతాలు, సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై 20 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో మొత్తం 213 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. సుమారు రూ.నాలుగు కోట్ల మేర మోసం చేసినట్లు తేలిందని ఎస్‌పి తెలిపారు. నిందితుల నుంచి రూ. 1,90,000 నగదు, మూడు సెల్‌ఫోన్లు, 15సిమ్‌కార్డులు, రెండు ఎటిఎం కార్డులు, నాలుగు బ్యాంకు పుస్తకాలు సీజ్ చేశామని తెలిపారు.

మిర్చిని ప్రభుత్వమే కొనాలి

- రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మార్క్ ఫెడ్ ఆధ్వర్యాన క్వింటాలు రూ.25 వేలు ధర చెల్లించి రైతులు, కౌలు రైతులు వద్ద ఉన్న మిర్చి మొత్తాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఎపి రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, పి ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విదేశీ మారకద్రవ్యాన్ని తెచ్చిపెడుతున్న మిర్చి రైతుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు. మిర్చికి ఇప్పటి వరకూ కనీస మద్దతు ధర ప్రకటించకపోవడం, రైతులు, కౌలు రైతులు, పీకల్లోతు సంక్షోభంలో ఉన్నా పట్టించుకోకపోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన వరి, పత్తి, మిరప, కంది, ఉలవలు, శనగ, జొన్న, మొక్కజొన్న, వంటి ఏ ఒక్క పంటకు ఈ ఏడాది మద్దతు ధర లభించలేదన్నారు. ధాన్యానికి క్వింటాకు రూ.400 నుంచి రూ.500, పత్తి క్వింటాకు రూ.5 వేల నుంచి రూ.6 వేలు, కందికి క్వింటాకు రూ.3 వేలు, శనగ, ఉలవలు క్వింటాకు రూ.4 వేలు చొప్పున రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఏజెన్సీలతో రైతుల దగ్గర ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ముందుకు రాకపోవడాన్ని తప్పుబట్టారు. కేంద్రానికి వినతులతో సరిపెట్టుకోకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

వివేకా పిఎ ఫిర్యాదు అవాస్తవమని ఎలా చెప్తారు?

- పోలీసులను ప్రశ్నించిన పులివెందుల కోర్టు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి పిఎ కృష్ణారెడ్డి ఫిర్యాదు వ్యవహారంలో పులివెందుల పోలీసులకు ఎదురుదెబ్బ తగిలింది. తమకు అనుకూలంగా సాక్ష్యం చెప్పాలని వివేకా కుమార్తె వై.ఎస్.సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సిబిఐ విచారణ అధికారి రామ్‌సింగ్‌లు బెదిరించారని 2023లో పులివెందుల కోర్టులో వారిపై కృష్ణారెడ్డి ప్రయివేటు కేసు వేశారు. దీనిపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి విచారణ చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఆ ముగ్గురిపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టివేయాలని రామ్‌సింగ్, సునీత, రాజశేఖర్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఈ కేసును కొట్టేయడం సాధ్యం కాదని చెప్పడంతో సుప్రీం కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కేసును రీ వెరిఫికేషన్ చేశారు. పలుమార్లు కృష్ణారెడ్డిని, సాక్షులను పోలీసులు విచారించి వారి నుంచి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారు. ఈ స్టేట్‌మెంట్ల ఆధారంగా కృష్ణారెడ్డి ఫిర్యాదులో వాస్తవం లేదని గురువారం కోర్టుకు పులివెందుల పోలీసులు రిపోర్టును అందజేశారు. ఈ నేపథ్యంలో ఈ కేసును కొట్టివేయమని ఎలా కోరుతారని పోలీసులను కోర్టు ప్రశ్నించింది. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, కొట్టివేయడం సాధ్యం కాదని కోర్టు చీవాట్లు పెట్టింది.

స్టేట్‌మెంట్ ఇవ్వాలని అడిగితే ఇవ్వలేదు : కృష్ణారెడ్డి

వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, అప్పటి సిబిఐ విచారణ అధికారి రామ్‌సింగ్‌ను పోలీసులు పలుమార్లు విచారించి స్టేట్‌మెంట్లు రికార్డు చేశారని, అందుకు సంబంధించిన కాపీ ఇవ్వాలని అడిగినా ఇవ్వడం లేదని కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం పులివెందుల డిఎస్‌పి కార్యాలయం వద్ద విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. తాను ఎప్పటికీ ఒకే విధంగా స్టేట్‌మెంట్ ఇచ్చానన్నారు. తాను చేసిన ఆరోపణలో వాస్తవం లేదని పోలీసులు ఎలా కోర్టుకు నివేదికలు ఇస్తారని ప్రశ్నించారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక రీ ఇన్వెస్టిగేషన్ పేరుతో సునీతతో పోలీసులు కుమ్మక్కై కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రాభివృద్ధికి సహకారం

- కేంద్ర మంత్రి హరదీప్‌సింగ్‌పురి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రాభివృద్ధికి కేంద్రం అన్ని విధాలా సహకరిస్తుందని కేంద్ర మంత్రి హరదీప్‌సింగ్‌పురి తెలిపారు. కేంద్ర బడ్జెట్‌పై విజయవాడ నోవాటెల్‌లో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత్ వినియోగించే క్రూడ్ ఆయిల్ రోజుకు 5.5 మిలియన్ బ్యారల్స్‌కు పెరిగిందన్నారు. ఐఐఎం విశాఖ, ఐఐటి తిరుపతి, ఐఐఎస్ఇఆర్ తిరుపతి, ఐఐఐటిడిఎం కర్నూలులో నెలకొల్పారన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టులు, రాజధాని, పోర్టు నిర్మాణం కోసం కేంద్రం నిధులు కేటాయించిందన్నారు. స్మార్ట్ సిటీస్ మిషన్ కింద అమరావతి, కాకినాడ, తిరుపతి, విశాఖపట్నంలను ఎంపిక చేశారన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద 3 కారిడార్లను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 4,741 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారులను నిర్మించినట్లు తెలిపారు. దగదర్తి, భోగాపురం, ఓర్వకల్లు వద్ద గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 2,525 కిలోమీటర్ల జాతీయ రహదారి కారిడార్ల అభివృద్ధి జరగనుందన్నారు. ఎర్రుపాలెం, అమరావతి మీదుగా నంబూరు మధ్య 57 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్ నిర్మాణం ఐదేళ్లలో పూర్తవుతుందన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద రాష్ట్రంలో 73 రైల్వే స్టేషన్లను పునరుద్ధరిస్తున్నారని, ఇటీవల విశాఖలో ప్రధాని మోడీ రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారన్నారు. విశాఖ-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విశాఖ, మచిలీపట్నం, దొనకొండ, ఏర్పేడు, శ్రీకాళహస్తి పారిశ్రామిక ఆర్థిక కారిడార్ల అభివృద్ధిలో కీలకమైన భాగాలని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి, బిజెపి మీడియా రాష్ట్ర ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీకి భారీ జరిమానా

ప్రజాశక్తి-అమరావతి

మెడికల్ విద్య చదివే అవకాశాన్ని దెబ్బతీసిందని ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత విద్యార్థికి రూ.7 లక్షలను పరిహారంగా చెల్లించాలని వర్సిటీని ఆదేశించింది. రెండు నెలల్లో ఆ విద్యార్థినికి చెల్లించాలంది. పిటిషనర్ కన్నా తక్కువ మెరిట్ ఉన్న విద్యార్థినికి సీటు కేటాయించడం చట్ట వ్యతిరేకమని ప్రకటించింది. వర్సిటీ చర్యలను తప్పుపట్టింది. ఎక్కువ మెరిట్ ఉన్న పిటిషనర్‌కు సీటు ఇవ్వని వర్సిటీ ఖర్చులు కింద మరో రూ.25 వేలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తాన్ని కూడా రెండు వారాల్లో ఆ విద్యార్థినికి చెల్లించాలంది. వర్సిటీ తప్పువల్ల పిటిషనర్ మెడికల్ సీటు కోల్పోయి, డెంటల్ కోర్సులో చేరారని, ఇప్పుడు ఎంబిబిఎస్ సీటు కేటాయింపు సాధ్యం కాదని తీర్పులో పేర్కొంది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ రావు రఘునందన్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ కీలక తీర్పు చెప్పింది. నెల్లూరు జిల్లా, బాలాజీ నగర్‌కు చెందిన రేవూరు వెంకట ఆశ్రిత ఎంబిబిఎస్‌లో ప్రవేశం నిమిత్తం 2022లో నీట్ పరీక్ష రాశారు. ఆమెకు ఎన్‌సిసి బి-గ్రేడ్ సర్టిఫికెట్ కూడా ఉంది. దీంతో ఎన్‌సిసి ఓపెన్ మహిళా కేటగిరి కింద ఎంబిబిఎస్‌లో ప్రవేశం కోరారు. ఎన్‌సిసి కోటా కింద నారాయణ మెడికల్ కాలేజీ, పద్మావతి మెడికల్ కాలేజీ, శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజీల్లో ఒక్కో సీటు ఉంది. ఆమె కన్నా తక్కువ మెరిట్ ఉన్న వ్యక్తికి నారాయణ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీటు కేటాయింపు జరిగింది. మెరిట్‌ను పరిగణనలోకి తీసుకోని ఎన్‌టిఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం చర్యను సవాల్ చేసిన కేసులో ఈ తీర్పు వెలువడింది.

న్యాయమూర్తుల వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

లేకుండా చేస్తే ఇటువంటి సమస్యలు వచ్చేవి కాదని చెప్పారు. రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు రూ.46,796 కోట్లు రుణం ఇస్తే తిరిగి చెల్లించింది రూ.456 కోట్లు మాత్రమేనన్నారు. మిగిలిన మొత్తం ప్రభుత్వం మాఫీ చేసిందని తెలిపారు. పేదలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా వామపక్షాలు ఖండిస్తాయని పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జెల్లి విల్సన్ మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని పూర్తిగా చదివి ఆకళింపజేసుకున్న పరిస్థితి న్యాయమూర్తులకు, నాయకులకు ఉండటం లేదన్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన న్యాయమూర్తులే ఈ విధంగా మాట్లాడితే రాజ్యాంగానికి రక్షణ ఎక్కడుంటుందని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్లకు ఊడిగం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. పేదలకు ఉపాధి కల్పించే అంశం ఈ ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయనున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సంక్షేమ పథకాల విషయంలో న్యాయమూర్తులు, కొంతమంది పెద్దలు చేస్తున్న వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని బండి వెంకటేశ్వరరావు బలపరిచారు. ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ (లిబరేషన్) రాష్ట్ర నాయకులు హరినాథ్, ఎంసిపిఐ (యు) రాష్ట్ర నాయకులు ఖాదర్ బాషా, ఎఐటియుసి రాష్ట్ర నాయకులు రావుల రవీంద్రనాథ్, సిఐటియు రాష్ట్ర నాయకులు సుబ్బరావమ్మ, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, సిపిఐ నాయకులు అక్కినేని వనజ, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర నాయకులు సుబ్బారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర నాయకులు జమలయ్య, మహిళా సమాఖ్య నాయకులు దుర్గాభవాని తదితరులు చర్చా వేదికలో ప్రసంగించారు.

వేలానికి రూ.3,900 కోట్ల గో ఫస్ట్ ఆస్తులు

న్యూఢిల్లీ : దివాలా తీసిన విమానయాన సంస్థ గో ఫస్ట్ ఇండియా ఆస్తులను వేలం వేయాలని రుణదాతలు నిర్ణయించారు. ఆ సంస్థకు చెందిన ముంబయి మెట్రోపాలిటన్ ఏరియా, థానే తదితర ప్రాంతాల్లోని రూ.3,900 కోట్ల విలువ చేసే భూములను వచ్చే మార్చిలో వేలం వేయనున్నట్లు ప్రకటించాయి. ఈ తనఖా భూములను విక్రయించడం ద్వారా తాము ఇచ్చిన రుణాలను రికవరీ చేసుకోవాలని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కన్సార్షియం కలిగిన విత్త సంస్థలు స్పష్టం చేశాయి. వేలం రిజర్వు ధరను రూ.1,782 కోట్లుగా నిర్ణయించాయి. ఇప్పటికే ఈ భూములను సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్వాధీనం చేసుకుంది, బ్యాంక్ ఆఫ్ బరోడా, సెంట్రల్ బ్యాంక్, ఐడిబిఐ బ్యాంక్ తరఫున మహారాష్ట్రలోని ఘోడ్‌బందర్ రోడ్ థానే ఆనుకుని ఉన్న 94.71 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుంది. వాడియా రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్ పేరున ఉన్న ఈ స్థలాన్ని 2025 మార్చి 12న ఇ-వేలం వేయనుంది. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26 ప్రథమార్ధంలో రుణాలను రికవరీ చేసుకోగలమని ఆ బ్యాంకులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

'మన్యం' అభివృద్ధికి
రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- పలుచోట్ల నిరసనలు, వినతులు అందజేత

ప్రజాశక్తి - పార్వతీపురం మన్యం జిల్లా

పార్వతీపురం మన్యం జిల్లా అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్‌తో పాటు పలు మండల కార్యాలయాల వద్ద శుక్రవారం ధర్నాలు చేపట్టారు. జియ్యమ్మవలస మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్లే నేటికీ జంఝావతి పూర్తి కాలేదన్నారు. జిల్లాలోని ఆదారిగెడ్డ, పెద్దగెడ్డ, వెంగళరాయ, తోటపల్లి, గుమ్మిడిగెడ్డ, పాలగెడ్డ, కంచరగెడ్డ, జంపరకోట ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదని తెలిపారు. విద్య, వైద్య రంగాల్లోనూ జిల్లా వెనుకబడి ఉందన్నారు. జిల్లాలో యూనివర్సిటీ, పిజి, మెడికల్ కాలేజీలు లేకపోవడంతో విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అనేక మంది గిరిజన యువతకు ఉపాధి లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి జీడి, మామిడి, చింతపండు, పైనాపిల్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించి ఆదుకోవాలని కోరారు. ఈ సమస్య పరిష్కారానికి బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.ఇందిర, కె.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



పార్వతీపురం కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు



కడప కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న గ్రూప్-2 అభ్యర్థులు, డివైఎఫ్ఐ నాయకులు

రోస్టర్ విధానం సరిచేయాలి

- కడప కలెక్టరేట్ ఎదుట గ్రూప్-2 అభ్యర్థుల నిరసన

ప్రజాశక్తి - కడప అర్బన్


గ్రూప్-2 మెయిన్స్ పరీక్షల్లో రోస్టర్ విధానం సరిచేయాలని, తమకు న్యాయం చేయాలని కోరుతూ కడప కలెక్టరేట్ ఎదుట గ్రూప్2 మెయిన్స్ అభ్యర్థులు, డివైఎఫ్ఐ నాయకులు ఆందోళన చేశారు. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్ మాట్లాడుతూ.. అనేక పోరాటాల తర్వాత గత ప్రభుత్వం గ్రూప్-2లో 899 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. రోస్టర్ పాయింట్లలో తప్పులు ఉండడంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రోస్టర్ పాయింట్లు సరిచేయకుంటే అభ్యర్థులకు న్యాయం జరగదన్నారు. రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని గతంలో ఈ ప్రభుత్వం అంగీకరించింది, ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రోస్టర్ పాయింట్లను సరిచేసి పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అభ్యర్థులు సుమన్, సిఖర్ రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పూర్ణచంద్ర, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

కొత్త కూలిరేట్ల జిఓ విడుదల చేయాల్సిందే

- సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

హమాలీలకు పెంచిన కొత్త కూలిరేట్ల జిఓను వెంటనే విడుదల చేయాలని ఎపి సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కర్నూలులోని సివిల్ సప్లయ్ హమాలీ యూనియన్ కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్ కేంద్రం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లయ్ హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఐదేళ్లుగా పెంచిన కూలి రేట్లు రూ.25 నుండి రూ. 28 సంబంధించిన జిఓను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయ్ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. బోనస్, స్వీట్స్, కుట్టుకూలీతో పాటు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీల సమస్యలను పరిష్కరించకపోతే త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, యూనియన్ జిల్లా కార్యదర్శి బజారి, కర్నూలు ఎంఎల్ఎస్ పాయింట్ యూనియన్ కార్యదర్శి సోలమన్ రాజు, శివ, వినయ్, ప్రకాష్, రమేష్, శ్రీను, రాజు, వెంకటేష్, చంద్ర నాయకులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సివిల్ సప్లయ్ హమాలీలు ధర్నాలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణ

Redington

7000 స్టోర్లలో ఐఫోన్ 16ఇ లభ్యం

- రెడింగ్టన్ వెల్లడి

న్యూఢిల్లీ : దేశంలోని 7,000 పైగా రిటైల్ స్టోర్లలో ఆపిల్ ఐఫోన్ 16ఇని అందుబాటులోకి తెస్తున్నట్లు డింగ్టన్ వెల్లడించింది. ఈ సంస్థ ఆపిల్ సహా ఇతర టెక్ బ్రాండ్ ఉత్పత్తులను డిస్ట్రిబ్యూషన్ చేస్తోంది. ఐఫోన్ 16ఇ ప్రీ బుకింగ్స్‌ను ఫిబ్రవరి 21 నుంచే ప్రారంభిస్తోన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 28 నుంచి డెలివరీ, విక్రయాలను ప్రారంభించనున్నట్లు తెలిపింది. ఈ స్మార్ట్‌ఫోన్ ఎ18 చిప్, 48 ఎంపి 2ఇన్ 1 కెమెరా సిస్టమ్‌ను కలిగి ఉంది.

జగన్ కొత్త నాటకం

- తెలుగు రైతు విభాగం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

మాజీ సిఎం వైఎస్ జగన్... రైతు ద్రోహి అని, కొత్త ముసుగు వేసుకుని రైతుల పట్ల ప్రేమ, అభిమానం, దయ అంటూ కొత్త నాటకానికి తెరలేపారని తెలుగు రైతు విభాగం అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. టిడిపి కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతుక్షేమం చేయలేదని నమ్మించే ప్రయత్నానికి జగన్ నాంది పలికారని అన్నారు. రైతు గెలిస్తేనే వ్యవసాయం బతుకుతుందని, సమాజం అభివృద్ధి చెందుతుందని సిఎం చంద్రబాబు భావించారని తెలిపారు. జగన్ రైతుల వద్దకు వచ్చి మొసలి కన్నీరు కార్చారు మోసం చేసే కార్యక్రమం చేపట్టారని పేర్కొన్నారు. నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకూ నీరు అందించాలనే ఆలోచన చంద్రబాబుది అని తెలిపారు.

వినతులు స్వీకరించిన మంత్రి జనార్ధన్ రెడ్డి

మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి టిడిపి కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ సుబ్బారెడ్డి, బుడా ఛైర్మన్ సలగల రాజశేఖర్ బాబుతో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.

చేబ్రోలులో మహిళకు జిబిఎస్ పాజిటివ్

- ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు

ప్రజాశక్తి - ఉంగుటూరు (ఏలూరు జిల్లా), కలెక్టరేట్ (కృష్ణా)

ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన ఓ మహిళకు జిబిఎస్ (గులియన్ బారే సింగ్రోమ్)గా నిర్ధారణ అయ్యింది. దీంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. దీనికి సంబంధించి వైద్యాధికారులు తెలిపిన వివరాల మేరకు... చేబ్రోలుకు చెందిన గృహిణి మూడు నెలలుగా జ్వరంతో బాధపడుతున్నారు. విజయవాడలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో కోలుకొని ఇంటికి వెళ్లిపోయారు. ఈ నెల 14న కాళ్ల తిమ్మిర్లు రావడంతో మళ్లీ అదే ఆస్పత్రికి వెళ్లారు. పరీక్షల్లో ఆమెకు జిబిఎస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు గురువారం సమాచారం అందింది. దీంతో బాధితురాలిని ప్రయివేటు ఆస్పత్రి నుంచి విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన వైద్య సిబ్బంది చేబ్రోలు పిహెచ్‌సి వైద్యాధికారి కలిదిండి సుబ్బరాజువర్మ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో ఫీవర్ సర్వే చేపట్టారు. ప్రస్తుతం బాధిత మహిళ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యాధికారి వర్మ తెలిపారు.

బందరు ప్రభుత్వాస్పత్రిలో జిబిఎస్ అనుమానిత కేసు

అనారోగ్యంతో కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నం (బందరు) ప్రభుత్వాస్పత్రికి చికిత్స కోసం వచ్చిన వ్యక్తికి జిబిఎస్ అనుమానిత లక్షణాలు ఉన్నట్టు వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు. మచిలీపట్నం ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ ఆశాలత కథనం ప్రకారం... ఏలూరు జిల్లా కైకలూరు మండలం కోరుకొల్లు గ్రామానికి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి కృష్ణా జిల్లా పెడనలోని బంధువుల ఇంటికి వచ్చారు. గురువారం నడవలేని స్థితిలో చికిత్స కోసం బందరు ఆస్పత్రిలో చేరారు. ఆయనలో జిబిఎస్ లక్షణాలు కనిపించడంతో వ్యాధి నిర్ధారణకు వైద్యులు రక్త నమూనాలను ల్యాబ్‌కు పంపారు. జిబిఎస్ అనుమానిత కేసుగా గుర్తించి అవసరమైన చికిత్స ప్రారంభించారు. శుక్రవారం నాటికి రోగి కొంత కోలుకున్నారని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని న్యూరో సర్జన్ రవి కిరణ్ తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ శర్మిష్ట ప్రభుత్వాస్పత్రిలో రోగిని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అయితే వ్యాధి నిర్ధారణ కాకుండా వ్యాధి సోకినట్లు ప్రకటించడం పై ఆసుపత్రి సూపరిటెండెంట్‌పై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.



కర్నూలు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ కార్యాలయం ముందు ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న అంజిబాబు

'ఎపిజిబి'ని కడపలో కొనసాగించాల్సిందే

- కర్నూలులో ఆయా బ్రాంచీ కార్యాలయాల వద్ద ధర్నా

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కడప కేంద్రంగా కొనసాగుతున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఎపిజిబి) ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని డిమాండ్ చేస్తూ కర్నూలులోని ఆయా బ్రాంచీ కార్యాలయాల ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. అమరావతికి తరలిస్తామన్న ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి.అంజిబాబు, నగర అధ్యక్షులు ఆర్.నరసింహులు, నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా మాట్లాడారు. గతంలో అనంత గ్రామీణ బ్యాంకు, పినాకిని గ్రామీణ బ్యాంకు, రాయలసీమ గ్రామీణ బ్యాంకులు 2006లో విలీనమై ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుగా ఏర్పడ్డాయన్నారు. కడపలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయంగా కొనసాగడానికి అన్ని సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. గతేడాది నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక శాఖ డిపార్టుమెంట్ ఆఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ఆర్ ఆర్ బి సెక్షన్ విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం గ్రామీణ బ్యాంకు ఏదైనా ఒక పెద్ద గ్రామీణ బ్యాంకులో విలీనం అయినప్పుడు అతిపెద్ద గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఎక్కడుందో అక్కడే విలీనం తర్వాత ఏర్పడే రాష్ట్ర స్థాయి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారన్నారు. దీని ప్రకారం ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం కడపలోనే కొనసాగించాలని కోరారు. లక్షలాది డిపాజిట్లు, రూ. కోట్ల టర్నోవర్ కలిగిన బ్యాంకు కాబట్టి ప్రధాన కార్యాలయాన్ని కడపలోనే కొనసాగించాలని, అమరావతికి తరలించాలన్న ఆలోచనను ఉపసంహరించుకోకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కొత్త ప్రసార సేవల చట్టానికి సిఫార్సులు

- విడుదల చేసిన ట్రాయ్

న్యూఢిల్లీ : కొత్త ప్రసార సేవల చట్టం కోసం పలు సిఫార్సులను ప్రతిపాదిస్తూ టెలికం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023 ప్రకారం ప్రసార సేవలను అందించడం కోసం సర్వీస్ ఆథరైజేషన్ల కోసం దీన్ని ప్రతిపాదించింది. ఐపిటివి సర్వీసులను అందించడానికి ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్‌లకు కనీస నికర విలువ రూ.100 కోట్లను తొలగించాలని ఇందులో ప్రతిపాదించింది. రేడియో బ్రాడ్‌కాస్టింగ్ సర్వీస్‌కి సంబంధించిన నిబంధనలు, షరతులు, డిజిటల్ టెక్నాలజీని స్వీకరించడానికి వీలుగా పలు సిఫార్సులు చేసింది. టెరెస్ట్రియల్ రేడియో సర్వీస్ కోసం ఫ్రీక్వెన్సీ అసైన్‌మెంట్ కోసం స్పెక్ట్రమ్ వేలం విడిగా జరుగుతుందని ట్రాయ్ పేర్కొంది. ఇప్పటికే ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టాన్ని రద్దు చేసి టెలికమ్యూనికేషన్స్ చట్టం (2023)ను నోటిఫై చేసినట్లు గుర్తు చేసింది. టెలికమ్యూనికేషన్స్ చట్టంలోని సెక్షన్ 3 (1)(ఎ) ప్రకారం ప్రసార సేవా అధికారాలు మంజూరు చేయాలని సిఫార్సులలో ప్రతిపాదించింది. ప్రసార సేవల విషయంలో మైగ్రేషన్ కోసం ప్రాసెసింగ్ రుసుము లేదా ప్రవేశ రుసుము అవసరం లేదని పేర్కొంది. సర్వీస్ ప్రొవైడర్ల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, సర్వీస్ ఆథరైజేషన్స్ (జాతీయ భద్రతకు సంబంధించిన కారణాలు మినహా) నిబంధనలు, షరతులకు, సవరణలకు సిఫార్సులు అవసరమని సూచించింది.

సంపాదకీయం


విద్యుత్ షాక్!

విద్యుత్ చార్జీలు పెంచడం లేదంటూనే వినియోగదారుల జేబులకు కత్తెర వేసే టైమ్ ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని చిరు వ్యాపారులకు సైతం అమలు చేస్తామని ప్రకటించడం దారుణం. తప్పనిసరిగా విద్యుత్‌ను వినియోగించాల్సిన సమయాల్లో చార్జీల మోత మోగిస్తారు. డిమాండ్‌ను బట్టి చార్జీలు విధించే ఈ విధానాన్ని రాష్ట్రంలో విస్తృతంగా అమలు చేయడానికి ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) అనుమతి ఇవ్వడం విచారకరం. విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను, రాయితీలను ఇస్తామని తాజాగా బడ్జెట్ ప్రతిపాదనల్లో పేర్కొన్న విషయం అందరికీ తెలుసు. సంస్కరణల బాటలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరుగులు తీస్తున్న నేపథ్యంలో ఈ టిఒడి చార్జీల విధానం గృహ వినియోగదారుల తలుపు తట్టడానికి ఎక్కువ సమయం పట్టకపోవచ్చు. ఇది శాంపిల్ మాత్రమే!

వినియోగదారులు ఏ సమయంలో ఎంత విద్యుత్ వినియోగించారని తెలుసుకోవాలంటే స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు తప్పనిసరి కానున్నాయి. రాష్ట్రంలో వాటిని అమర్చే కాంట్రాక్ట్‌ను దక్కించుకున్న అదాని కంపెనీ 59,21,344 మీటర్లను బిగించనుంది. అదాని స్మార్ట్ మీటర్ల కోసమే టైం ఆఫ్ డే టారిఫ్ విధానాన్ని అమలు చేస్తున్నారని విద్యుత్ నిపుణులు పేర్కొంటున్న విషయం సత్య దూరం కాదు. టిఒడి విధానాన్ని అనుమతించొద్దని ఇఆర్‌సి నిర్వహించిన బహిరంగ విచారణలో సిపిఎంతో పాటు ప్రజాసంఘాలు, పరిశ్రమలు కూడా డిమాండ్ చేశాయి. విద్యుత్ చార్జీలు పెంచబోవడం లేదని, గతంలో ఉన్న చార్జీలో ఎలాంటి మార్పు లేదని ఎపిఇఆర్‌సి ఇన్‌చార్జి చైర్మన్ ఠాగూర్ రామ్ సింగ్ చెప్పడం అర్ధ సత్యమే! ఇది ఆయనకు పాడి కాదు. మూడు డిస్కములు ఏఆర్‌ఆర్ (రాబడి అవసరాలు)లలో ఇఆర్‌సి అనుమతించిన మేరకు ఆదాయ వ్యయాల మధ్య వ్యత్యాసం 12,632.40 కోట్ల రూపాయలను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. కొత్త ఇంటి నిర్మాణం చేసుకునే వినియోగదారులకు డొమెస్టిక్ టారిఫ్ అమలు చేయడం వారికి ఊరటే! డెవలప్‌మెంట్ చార్జీలో 50 శాతం మాత్రమే చెల్లించి గృహ వినియోగదారులు అదనపు లోడు క్రమబద్ధీకరణ పథకాన్ని ప్రకటించడం సానుకూల చర్యే కానీ పెద్ద మొత్తంలో వినియోగదార్ల నుండి అదనపు డిపాజిట్లు వసూలు చేస్తారు. ఈ కష్ట కాలంలో అది ప్రజలకు ఇబ్బందే!

ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోవడం, రిలయన్స్, క్రోమా, డి-మార్ట్ తదితర భారీ మాల్స్‌తో ఇప్పటికే చిల్లర వ్యాపారం తీవ్రంగా దెబ్బతిన్నది. ఇప్పుడు టిఒడి పేరిట సాయంత్రం ఆరు గంటల నుండి రాత్రి పది గంటల వరకు యూనిట్‌కు 50 పైసల నుండి రూపాయి వరకు అదనపు చార్జీ విధించడం దారుణం. ఆ భారం చిల్లర దుకాణాల కొనుగోలుదార్లపైనే పడుతుంది. కోవిడ్ అనంతరం వ్యాపారాలు పుంజుకోక, మరోవైపు ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న చిరువ్యాపారుల సంక్షేమానికి ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టడం మాని ఇలా కరెంటు చార్జీలు పెంచడం తగదు. మోసపూరిత కండిషన్లు పెట్టి విద్యుత్ వినియోగదార్లకు ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లు అంటగట్టే కుట్ర ఇది. కేంద్రంలోని మోడీ సర్కారు తీసుకొచ్చిన ఆర్‌డిఎస్‌ఎస్ షరతులను టిడిపి కూటమి ప్రభుత్వం ఈ విధంగా అమలుకు పూనుకోవడం క్షంతవ్యం కాదు. మోడీ ప్రభుత్వ షరతుల అమలు, మరోవైపున అదానివంటి కార్పొరేట్లకు స్మార్ట్ మీటర్ల ద్వారా లబ్ధి చేకూర్చడమే రాష్ట్ర ప్రభుత్వ విధానంగా ఉంది. గత వైసిపి ప్రభుత్వం బాటలోనే కూటమి కూడా పయనించడాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. అధికారం చేపట్టిన ఈ తొమ్మిది మాసాల్లో దాదాపు రూ.16 వేల కోట్ల విద్యుత్ భారాన్ని టిడిపి కూటమి ప్రభుత్వం విధించింది. ఇప్పుడు టిఒడి పేరిట విద్యుత్ చార్జీల పెంపును రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవడం అవశ్యం. ఆదాయాలు తరిగి, నిత్య జీవితావసరాల ధరలు పెరగడంతో ఇక్కట్ల పాలవుతున్న ప్రజలపై దొంగదెబ్బ తీసే ఇటువంటి చర్యలను జనం వ్యతిరేకించడం, నిరసనలు తెలపడం సహజం. ఆ పరిస్థితిని నివారించడం సర్కారు చేతుల్లోనే వుంది. విజ్ఞతతో వ్యవహరించాలి.

మహనీయుల మాట



వ్యక్తుల చైతన్యాన్ని నీరుగార్చడం పెట్టుబడిదారీ వ్యవస్థ సృష్టించే అనర్థాలన్నిటిలోకీ పెద్ద అనర్థం. మన విద్యా వ్యవస్థ మొత్తం దీనివల్ల నాశనం అవుతోంది. విద్యార్థిలో అతిశయంతో కూడిన పోటీ ప్రవేశ పెడుతున్నారు. ఎలాగైనా విజయం సాధిస్తే తన భవిష్యత్తు బాగుపడుతుందనే ఉద్దేశంతో విద్యార్థి విజయం కోసం పరితపించి పోతున్నాడు.

- ఐన్‌స్టీన్,
ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త.

Albert Einstein

నివాళి

కాలానికి గానగంధం అద్దిన ప్రజా గాయకుడు

ప్రజాకళాకారుడు, బుర్రకథ పితామహుడు షేక్ నాజర్ ప్రజా ఉద్యమాలకు తన పాటను, మాటనూ ఉత్తేజకర ఉపకరణంగా అందించాడు. పేదరికం వెంటాడినా కళా కాగడాను ఎత్తిపట్టాడు. ప్రజా సమూహాలకు వెలుగు దారి చూపేందుకు బుర్రకథను ఒక దివిటీగా మార్చుకున్నాడు. గుంటూరుకు సమీపంలో ఉన్న పొన్నకల్లులో దూదేకుల కుటుంబంలో 1920 ఫిబ్రవరి ఐదున పుట్టేడు నాజర్. పెదనాన్న షేక్ నాజర్ పెద్ద షెహనాయ్ విద్వాంసుడు. అతడు మరణించిన నెలలోనే పుట్టిన కారణంగా 'నాజర్' పేరే పెట్టినందుకు ఆ పేరుకు వన్నె తెచ్చే 'బుర్రకథా పితామహ' అన్న గౌరవాన్ని అలంకరించేడు.

రెక్కాడితేగాని డొక్కాడని ఇంట పుట్టిన నాజర్ బడిలో ఎక్కాలతో పాటు సుమతీ, దాశరథి, భాస్కర శతకాలు అప్పజెప్పించుకునే పంతులు గారితో తిట్లు, దీవెనలు తిన్నాడు. ఇంటికొచ్చీసరికి తిండికి లేదని తెలిసి ఆకలి బాధను పాటలోకి వొంపుకుని 'సజ్జ జొన్నలు లేవు గానీ.. చల్లతోనే చదువుకోవాలి' అని పాడుకుంటూ మజ్జిగ నీళ్ళతో సరిపెట్టుకునేవాడట. నాజర్ పాటలను విన్న పెద్దలు 'మస్తానూ.. నీ కొడుకును బాగా చదివించు. సన్నాయి నేర్పించు. నీ అన్న పేరు పెట్టినందుకు ఆ పేరు నిలబెడతాడు' అని అతడి తండ్రితో అనేవారట. పాఠశాలలో ప్రదర్శించిన 'ద్రోణ విజయం' నాటికలో ద్రోణాచార్యుడుగా నటన, అప్పుడు పొందిన ప్రశంసలు నాజర్ కళాప్రతిభకు నాంది అయ్యాయి. 'బాగా చదువుకోరా, మంచి నటుడివీ, గొప్ప గాయకుడివీ అవుతావు' అని ఉపాధ్యాయుడు దీవించి ఇచ్చిన ఐదు రూపాయలు, పుస్తకమూ, పెన్సిలూ తరువాత కాలంలో పద్మశ్రీ పురస్కారం స్వీకరించే ప్రస్థానానికి దారులు వేశాయి. హార్మోనిస్టు బ్రదర్ ప్రోత్సాహంతో 'కనకతార' నాటకం ప్రదర్శిస్తున్నపుడు నాటకం చూస్తున్న ఒకాయన "ఎవరీ కుర్రాడు? ఏం పాడుతున్నాడు..! కంచు కంఠంరా.. కానీ పళ్ళు కొంచెం ఎత్తుగున్నాయి" అన్నాడట. అది విన్న నాజర్ తండ్రి నాజర్‌ను ఓ తోటలోకి తీసుకెళ్ళి చెకుముకి ఆకురాయితో ముందరి పళ్ళను అరగదీసి సరిచేయాలని ప్రయత్నించేడట. కొడుకు కళాకారుడుగా రాణించాలని ఎంత ఆరాటమో ఆ తండ్రికి!

మరుగుళ్ళ సీతారామయ్య దగ్గర సంగీతం నేర్చుకోవాలంటే నెలకు మూడ్రూపాయలు కట్టలేని దౌర్భాగ్యానికి అంగవస్త్రం నాలుగు చెరగులు ముడేసి చంకకు తగిలించి మధూకరం చెయ్యడానికి పంపిన సంఘటన హృదయ విదారకం. గురువు గారు మరుగుళ్ళ వారు శిష్యుని వెంటబెట్టుకుని భోగం వారి వీధిలో 'అమ్మా' అని కేక వేసేరనీ, ఆ అరుపును తానెప్పుడూ మరిచిపోలేనని అంటారు నాజర్. పల్నాటి యుద్ధం కథలో పేరిందేవిని అలరాజు చితిపై కాల్చేటప్పుడు 'అమ్మా' అని వేసే కేక అదే అని చెప్పే నాజర్ గుండెలో ఆ సంఘటన ఎంతగా ముద్రపడి నిలిచిపోయిందో అర్థమవుతుంది. తన నటనకు, గానానికి వచ్చిన బంగారు పతకాలు అమ్మి చెల్లెలి పెళ్ళి చేసేక తన సంగీత సాధన సగంలో ఆగిపోయింది. ముట్నూరి కోటివీరయ్య భాగవతార్ రామాయణ హరికథకు హార్మోనియం లాగే అవకాశం దొరకబుచ్చుకుని ప్రేక్షకుల కోరికపై 'శాంతము సౌఖ్యము లేదు' అనే కృతిని పాడి భాగవతార్ ఆశ్రయం పొంది శంకరాభరణం, కాంభోజి రాగాలు నేర్చేడట. తండ్రి మరణంతో గుడిమేళం కోసం సన్నాయి నేర్చుకున్నాడు. బాడుగ బండిని నడిపి, ఆ పని లేని రోజుల్లో అమ్మ, పెంచిన అమ్మలతో కూలి పనులకు వెళ్లేవాడు.



నేడు నాజర్ వర్ధంతి

ఏ రోజు భత్యం ఆ రోజుకే చాలని సంసారం లాక్కు రావడం, సంక్రాంతి పండగలో జోలి తగిలించుకుని పెదనాన్న కొడుకులతో కలసి సన్నాయి, బూర వాయిస్తూ యాచన చేయడం.. ఈ దుర్భర దారిద్ర్యం నాజర్‌ను రాటుదేలేలా చేసేయనిపిస్తుంది. బతకడానికి, జానెడు పొట్ట నింపుకోడానికి ఎన్నెన్ని పనులు చెయ్యాల్సి వచ్చేదో! జీవిక కోసం దున్నను అమ్మి, కుట్టు మిషను కొని దర్జీ పనిలో కొన్నాళ్ళు దర్జాగానే నెట్టుకొచ్చేడు. ఆ రోజుల్లోనే నాటకాల్లో నటించడం, ఆ పరిచయాలతో అభ్యుదయ భావాలను ఒంటబట్టించుకోవడం జరిగింది. మరోవేపు ఆసక్తిగల అమ్మాయిలకు హార్మోనియం, సంగీతం, నాటకాలు నేర్పించడం దినచర్యగా మారింది. ఆనాటి ఆయన శిష్యుల్లో ఒకరు ప్రముఖ సినీ సంగీత దర్శకుడు చక్రవర్తి.

1942లో మేనమామ కూతురు కాశింబీతో నాజర్ వివాహం జరిగింది. కళాకారునిగా నాజర్ జీవితాన్ని తూళ్ళూరు కమ్యూనిస్టు సభ గొప్ప మలుపు తిప్పింది. వేమూరి రామకోటి, ముక్కామల పురుషోత్తం వంతలుగా నాజర్ ప్రధాన గాయకుడిగా బుర్రకథకు అప్పుడే ఆరంభం జరిగింది. కాకుమాని సుబ్బారావు రచించిన 'టాన్యా' కథకు మంచి ప్రాముఖ్యత లభించింది. గత అనుభవాలు, నేర్చుకున్న పాటలు, రగడలు, పద్యాలు, సొంతంగా రాసుకున్న పాటలతో 'బుర్రకథ'ను పార్టీ పెద్దల సూచనలకు అనుగుణంగా ప్రదర్శిస్తూ, వర్తమాన రాజకీయాలపై చురకలు వేస్తూ గొప్ప ఊపును తెచ్చేడు నాజర్. మోటూరు హనుమంతరావు, ఉదయం, పులుపుల శివయ్య సిద్ధాంత గ్రంథాలు చదివించి రాజకీయంగా తర్ఫీదు ఇచ్చేవారు. తంబూరకు తీగలు కూర్చి, శ్రుతి చేసి దరువులకు అనుగుణంగా రామకోటి తంబూర మీటడం నేర్పేవాడు. విజయవాడ రైతు మహాసభలో వేలాదిమంది ప్రేక్షకుల సమక్షంలో టాన్యా బుర్రకథ ప్రదర్శన విజయవంతం కావడం నాజర్‌కు గొప్ప ఆనందకారకం. జిల్లా ప్రజానాట్యమండలి ఏర్పాటు, గ్రూప్ డాన్సులు, చెంచులు, పకీర్లు, పగటి వేషగాళ్ళు, పిట్టల దొర ప్రసంగాలు ప్రజల్లో గుర్తింపునిచ్చి నాజర్‌కు ఒక ప్రత్యేకతను తెచ్చిపెట్టేయి. గతంలో తాను నేర్చిన రగడల సాయంతో పాటలు కట్టి బుర్రకథలో పోరాట ఘట్టాల్లో పాడితే కేకలు, ఈలలు, అరుపులతో సభాస్థలి దద్దరిల్లి పోయేదట. ముందుకీ వెనక్కీ అడుగులు వేస్తూ, పళ్ళు పటపట కొరుకుతూ, కళ్ళెర్రజేస్తూ ఉచ్ఛస్థాయిలో కథ చెబుతుంటే ప్రేక్షకుల ఈలలతో ఆ ప్రాంగణమంతా మార్మోగిపోయేది.

డా. గరికపాటి రాజారావు ఆధ్వర్యంలో ప్రజానాట్య మండలిలోకి రావడం నాజర్ నట జీవితంలో మరో కీలకమైన మలుపు. 'మాభూమి' నాటకంలో జమీందారుగా, కృష్ణ రాయభారంలో నవాబుగా, వీధి భాగవతంలో భూపాలగా తన ప్రతిభను ప్రదర్శించే అవకాశం కలిగింది. డప్పుల డాన్సు,

రెక్కాడితేగాని డొక్కాడని ఇంట పుట్టిన నాజర్ బడిలో ఎక్కాలతో పాటు సుమతీ, దాశరథి, భాస్కర శతకాలు అప్పజెప్పించుకునే పంతులు గారితో తిట్లు, దీవెనలు తిన్నాడు. ఇంటికొచ్చీసరికి తిండికి లేదని తెలిసి ఆకలి బాధను పాటలోకి వొంపుకుని 'సజ్జ జొన్నలు లేవు గానీ.. చల్లతోనే చదువుకోవాలి' అని పాడుకుంటూ మజ్జిగ నీళ్ళతో సరిపెట్టుకునేవాడట. నాజర్ పాటలను విన్న పెద్దలు 'మస్తానూ.. నీ కొడుకును బాగా చదివించు. సన్నాయి నేర్పించు. నీ అన్న పేరు పెట్టినందుకు ఆ పేరు నిలబెడతాడు' అని అతడి తండ్రితో అనేవారట. పాఠశాలలో ప్రదర్శించిన 'ద్రోణ విజయం' నాటికలో ద్రోణాచార్యుడుగా నటన, అప్పుడు పొందిన ప్రశంసలు నాజర్ కళాప్రతిభకు నాంది అయ్యాయి. 'బాగా చదువుకోరా, మంచి నటుడివీ, గొప్ప గాయకుడివీ అవుతావు' అని ఉపాధ్యాయుడు దీవించి ఇచ్చిన ఐదు రూపాయలు, పుస్తకమూ, పెన్సిలూ తరువాత కాలంలో పద్మశ్రీ పురస్కారం స్వీకరించే ప్రస్థానానికి దారులు వేశాయి.

కూచిపూడి, భరతనాట్యం నేర్చుకోవడంతో నాటకాలు, విచిత్ర వేషాలు వేస్తూ పార్టీ ప్రచారం కోసం రాష్ట్రమంతటా పర్యటించడం, జానపద కళల పోటీలో జాతీయ స్థాయి ప్రథమ బహుమతి పొందడం నాజర్ నట జీవితంలో చెప్పుకోదగ్గ అనేక గొప్ప సన్నివేశాల్లో కొన్ని. పెదపూడి చారిత్రిక విజ్ఞాన రాజకీయ పాఠశాలలో ఆర్థిక, సాంస్కృతిక శాస్త్ర పరిశోధకులు, రచయితలు కొడవటిగంటి కుటుంబరావు, పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రి, మల్లంపల్లి సోమశేఖర శర్మ, నిడదవోలు వెంకటరావు, శ్రీశ్రీ తదితరులు బోధించిన మెళకువలు తనకు బాగా ఉపయోగపడ్డాయి. ముఖ్యంగా పాటలు, గీత, సీస పద్యాలు రాయడం నేర్చుకోవడం తన బుర్రకథ ప్రయాణంలో ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పేరు నాజర్.

1944 బెంగాల్ కరువులో కూడు దొరకని ప్రజలు కలకత్తా వీధుల్లో ఎంగిలి విస్తర్ల కోసం కుక్కలతో కొట్లాడే వార్తలు చదివి బెంగాలు కరువు బుర్రకథలో ముగింపుగా ఆనాటి పాకిస్తాన్ సమస్యనూ జోడిస్తూ...

గుమ్మాన యుద్ధ రాకాసి భళిభళి
దేశాన కరువు పిశాచీ "
దేశమందు తిండి దొంగలు "
దాచివేసిరి తిండిగింజలు "

అని రాయడం నాజరు సమయజ్ఞతకు నిదర్శనం. పుచ్చలపల్లి సుందరయ్య ఆ పాట విని, కౌగలించుకొని "నా బిడ్డ ఎంతో ఎదిగేడు" అని మెచ్చుకున్నారట.

కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం కారణంగా నాయకులు రహస్యంగా ప్రజల్లో పనిచేయాల్సి వచ్చింది. ప్రజానాట్య మండలి కళాకారులు గ్రామాల్లో యువకులకు నాటకాలు నేర్పి, దళితవాడల్లో కూలిసంఘాలు, పాలేర్ల సంఘాలు ఏర్పాటు చేయడంలో పల్లెల్లోనే ఉంటూ, భూస్వాములకు, పోలీసులకు కనపడకుండా రహస్య జీవితం గడిపే రోజులు...అయినా పాటలు రాయడం కొనసాగుతూనే ఉండేది. తాను స్వయంగా చూసిన పేదల స్థితిగతులను వివరిస్తూ 'ఎన్నాళ్లీ కాపురాలు..' అన్న పాట ఆరోజుల్లో రాసిందే! 'కష్టజీవికి ఇరువైపుల నిలబడ్డవాడే కవి' అన్న శ్రీశ్రీ మాటలకు అసలైన సాక్షిగా నిలిచేడు నాజర్.

1947-48 మధ్య కాలంలో ఆయన రాసిన అనేక పాటల పుస్తకాల్ని పోలీసులు ఎత్తుకుపోవడం వల్ల తెలుగు నేల ఎంత నష్టపోయిందో! రహస్య జీవితం గడుపుతున్నపుడే నిండు చూలాలుగా ఉన్న భార్య నీళ్ళు తోడుతూ ప్రమాదవశాత్తూ బావిలో పడి మరణించింది. మళ్ళీ పెళ్ళి చేసుకోమని తల్లి బలవంతం చేస్తే ఇంటి పేరు నిలిచేలా సంతానం కోసం తన భార్య చిన్న చెల్లెలితో మూడో పెళ్ళి చేసుకున్నాడు. పోలీసుల వేట, వేధింపులు, హెచ్చరికలు, 'తంబూర వేలు నరికేస్తాం' అనే బెదిరింపులు నాజర్‌ను వెంటాడాయి.

పోలీసులు అతడిని అరెస్టు చేసి, మిలటరీ వాన్ ఎక్కించి జైలుకు తరలిస్తుంటే దారిపొడవునా జనం కన్నీటితో బారులు తీరేరట. జైలు నుంచి విడుదల అయ్యాక విస్తారమైన సాహిత్యాధ్యయనం చేసేడు నాజర్. రామకోటి ప్రోత్సాహంతో ఊపందుకున్న నాజర్ దళానికి బ్రహ్మరథం పట్టేరు జనం. సినీ ప్రముఖులైన భానుమతి, ఎన్టీఆర్, యు.విశ్వేశ్వరరావు, నాగభూషణం తదితరుల ప్రశంసలు అందుకున్నారు. సినీనటి జమున తనకు బుర్రకథ చెప్పిన కృతజ్ఞతతో ఆమె ప్రభుత్వంలో ఉండగా అకాడమీ సభ్యుడుగా ఉండమని కోరినా నిరాకరించాడు. అగ్గిరాముడు సినిమాలోని తన పాటకు మూలమైన అసలు జానపద గాయకులను వెతుక్కుని వెళ్ళి ఆ ముసలాళ్ళ దగ్గర పాట నేర్చుకున్న నిత్య విద్యార్థి. చివరి దాకా బుర్రకథ కోసమే జీవితాన్ని అంకితం చేసిన నిజమైన ప్రజాకళాకారుడు నాజర్. సినిమాలో ఎన్టీఆర్‌కి బుర్రకథ మెలకువలు నేర్పించాడు. ఘంటసాలకు తంబూర శృతి చేసి పాట నేర్పించాడు. ప్రజల పక్షాన నిలబడి ప్రజల కోసమే పాట రాసినవాడు. తాను నమ్మిన కళల కోసం చివరి రోజుల్లో తన జాతి విజ్ఞాన చరిత్ర గ్రంథాన్ని పూర్తి చేయాలనే తపనతో పరిశోధన, రాత ఎక్కువ చేయడంతో గతంలోని తన కట్టుబట్ట తడిపే జబ్బు తిరగబెట్టినా పుస్తకాన్ని పూర్తి చేసేడు. 1980లో ఉప రాష్ట్రపతి ఆర్.వెంకట్రామన్ చేతుల మీదుగా సత్కారం, రిపబ్లిక్ డే నాడు పద్మశ్రీ స్వీకారం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వ్యక్తిగత సన్మానం ఎంత గొప్పవైనా వీటన్నిటి కంటే ప్రేక్షకులు వేసే ఈలలు, కొట్టే చప్పట్లు గొప్పవని ప్రకటించి ప్రజాభిమానం కన్నా గొప్ప సన్మానాలూ, బిరుదులూ లేవని చెప్పిన నాజర్ నిజమైన ప్రజా కళాకారుడు. ప్రజా పక్షపాతి. 1997 ఫిబ్రవరి 22వ తేదీన నాజర్ కన్ను మూశాడు.

- గంటేడ గౌరునాయుడు

వ్యాఖ్య

ట్రంప్ దర్బారులో మోకరిల్లిన మోడీ


ఫిబ్రవరి 13న వైట్‌హౌస్‌కు ప్రధాని మోడీ పర్యటన...ఆయనకు తన మిత్రుడు డోనాల్డ్ ట్రంప్ ఎంత సన్నిహితమో ప్రదర్శించడానికీ, ఆ సందర్భంలో తీసుకున్న ఫోటోలను గొప్పగా చూపించుకోవడానికీ ఉద్దేశించింది. తీరా జరిగింది వేరే. వాషింగ్టన్‌కు మోడీ జరిపిన స్వల్ప కాల సందర్శన ఆయన హయాంలో భారతదేశ హోదా ఎంత కిందకు దిగజారిపోయిందో ప్రస్ఫుటం చేసింది.

వాస్తవానికి అధ్యక్షుడు ట్రంప్‌తో అధికార సమావేశం కోసం భారత ప్రధాని అంత ఆగమేఘాల మీద పరిగెత్తి వెళ్లవలసినంత హడావుడి ఏమీ లేదు. జనవరి 20న ఆయన ప్రమాణ స్వీకారోత్సవానికి మోడీకి ఆహ్వానం పొందడంలో విఫలమైన పరిస్థితి. కనుక శ్వేత సౌధంలో ట్రంప్ ఎలా కుదురుకుంటాడో, ఆయన విధానాలు ఏ విధంగా విచ్చుకుంటాయో చూడవలసింది. ఆ విధానాలలో అనేకం అంతర్జాతీయ సంబంధాలలో ప్రకంపనలకు కారణమవుతాయని భావిస్తున్నారు. అయితే మోడీ, బిజెపి స్వతస్సిద్ధ లక్షణాలు వేరు. తాము అమెరికాకు ఎంత సన్నిహితులమో చూపించుకోవడం వారికి కీలకం. భారత దేశం ప్రపంచ శక్తిగా తయారైందనే దానికి అది తిరుగులేని సూచిక అని వారి భావన. అందుకనే మోడీ ట్రంప్ అధ్యక్ష పదవి స్వీకరించిన నెలలోగానే కలుసుకున్న నాలుగో విదేశీ నేత అయ్యారు. అలా కలుసుకున్న మిగిలిన ముగ్గురూ ఇజ్రాయిల్, జపాన్, జోర్డాన్‌ల నేతలు ముగ్గురూ అమెరికాకు ఆప్త మిత్రులే.

ట్రంప్ మాటే వేదంగా...

భారత దేశంతో సహా అన్ని దేశాల మీద పోటా పోటీగా వాణిజ్య సుంకాలు విధించడం జరుగుతుందని ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటలలోనే మోడీ ఆయనతో శ్వేత సౌధంలో అధికారికంగా భేటీ అయ్యారు. ఏ దేశమైనా అమెరికా సరుకుల మీద ఎంత సుంకాలు విధిస్తుందో తాము కూడా అంతే సమానంగా విధిస్తామని ఈ ప్రకటనతో ట్రంప్ చెప్పేశాడు. ఈ సమావేశం తర్వాత మోడీతో జరిపిన సంయుక్త పత్రికా గోష్టిలో ట్రంప్ ఇండియా అత్యధిక సుంకాలు విధించే దేశంగా వుందని నొక్కి మరీ చెప్పారు.

భారత అమెరికాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల అంశాల్లో తన డిమాండ్లనూ సమస్యలనూ ముందుకు నెట్టడంలో ట్రంప్ కృతకృత్యుడైనాడని సమావేశం తర్వాత వెలువడిన సంయుక్త ప్రకటన స్పష్టం చేస్తున్నది. ఇరు దేశాల మధ్య వ్యాపారం 13,000 కోట్ల డాలర్లయితే అందులో అమెరికా లోటు 457 కోట్ల డాలర్లు వుంది. అమెరికా నుంచి ఇండియా చమురు, సహజ వాయువు దిగుమతి చేసుకోవడానికీ, అమెరికా రక్షణ సామగ్రి మరింతగా కొనుగోలు చేసేందుకు ట్రంప్ ఒప్పించగలిగారు. రక్షణ వాణిజ్యం వేగవంతం చేయడం, రక్షణ పరికరాలు సేవల కొనుగోలు వ్యవస్థలను మరింత బాగా సమన్వయం చేసుకోవడం గురించి సంయుక్త ప్రకటన పేర్కొన్నది.



అమెరికా నుంచి ఇండియా చమురు, సహజ వాయువు దిగుమతి చేసుకోవడానికీ, అమెరికా రక్షణ సామగ్రి మరింతగా కొనుగోలు చేసేందుకు ట్రంప్ ఒప్పించగలిగారు. రక్షణ వాణిజ్యం వేగవంతం చేయడం, రక్షణ పరికరాలు సేవల కొనుగోలు వ్యవస్థలను మరింత బాగా సమన్వయం చేసుకోవడం గురించి సంయుక్త ప్రకటన పేర్కొన్నది.భారత దేశంతో సహా అన్ని దేశాల మీద పోటా పోటీగా వాణిజ్య సుంకాలు విధించడం జరుగుతుందని ట్రంప్ ప్రకటించిన కొద్ది గంటలలోనే మోడీ ఆయనతో శ్వేత సౌధంలో అధికారికంగా భేటీ అయ్యారు. ఏ దేశమైనా అమెరికా సరుకుల మీద ఎంత సుంకాలు విధిస్తుందో తాము కూడా అంతే సమానంగా విధిస్తామని ఈ ప్రకటనతో ట్రంప్ చెప్పేశాడు. ఈ సమావేశం తర్వాత మోడీతో జరిపిన సంయుక్త పత్రికా గోష్టిలో ట్రంప్ ఇండియా అత్యధిక సుంకాలు విధించే దేశంగా వుందని నొక్కి మరీ చెప్పారు.

ట్రంప్‌ను సంతోష పెట్టడం కోసం భారత దేశం అమెరికా నుంచి మరింత ఖరీదైన చమురు, సహజ వాయువు కొనుగోలు చేయవలసి వుంటుంది. దానివల్ల మన చమురు భారం పెరిగిపోతుంది. ఇప్పుడు మనం చేస్తున్నట్టే రష్యా చమురు, సహజ వాయువు కొనుక్కోవడం మరింత చౌకగా వుంటుంది. ఇరాన్ నుంచి మరింత నాణ్యమైన ముడి చమురు కొనుగోలు చేసే అవకాశం వున్నా అమెరికా హుకుంల వల్లనే ఇండియా దాన్ని కొనుక్కోవడం నిలుపు చేసింది.

వాణిజ్య, రక్షణ కొనుగోళ్లు

ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం భారత దేశాన్ని రక్షణ పరికరాల కొనుగోలుకు సంబంధించిన పది సంవత్సరాల ఒప్పందంపై చర్చకు కట్టుబడి వుండేలా ఒప్పించింది. ఇది వ్యూహాత్మకంగానూ సైనికంగానూ భారత దేశాన్ని అమెరికాతో ముడివేస్తుంది. భారత దేశానికి ఎఫ్-35 గూఢచారి విమానాలు విక్రయిస్తామని అమెరికా సంసిద్ధత తెల్పడంపై మోడీ ప్రభుత్వం దిగులు పడాల్సిన విషయం. అవి భరించలేనంత ఖరీదైనవే గాక వాటి నిర్వహణ కోసం మొత్తం మన రక్షణ బడ్జెట్‌తో సాధ్యమయ్యేది కాదు. కానీ ఆ ప్రతిపాదనను నిరాకరించడం మోడీ వల్ల కుదిరేది కాదు. వందల కోట్ల డాలర్ల విలువైన అమ్మకాలు జరుగుతాయని ట్రంప్ సంయుక్త పత్రికా గోష్టిలో ప్రకటించారు.

క్వాడ్ కూటమికీ, ఇండో పసిఫిక్ వ్యూహాలకూ ట్రంప్ ఇచ్చే ప్రాధాన్యత కొనసాగేలా చూడటమనేది మోడీ ప్రభుత్వ ఆందోళనల్లో ఒకటి. ఢిల్లీలో క్వాడ్ నాయకుల శిఖరాగ్ర సభకు

PEOPLE'S DEMOCRACY
THE WEEKLY PAPER OF THE COMMUNIST PARTY OF INDIA (MARXIST)

అధ్యక్షుడు ట్రంప్‌కు ఆతిథ్యమివ్వాలనే అంశం సంయుక్త ప్రకటనలో ప్రస్తావించబడింది. ఇది మోడీ ఎంతగానో తాపత్రయ పడుతున్న ఆకాంక్ష.

వాణిజ్య సంబంధాలను సమీక్షించి ద్వైపాక్షిక వ్యాపార ఒప్పందంలో మొదటి విడతకు సంబంధించిన అవగాహనకు రావాలని అమెరికా, ఇండియాలు భావించాయి. కానీ ఇది భారత దేశానికి సంబంధించినంత వరకూ అటూ ఇటూ రెండు వైపులా పదునున్న కత్తి వంటిది. ట్రంప్ పాలనా యంత్రాంగం పెట్టుబడులు, వాణిజ్యానికి సంబంధించిన అన్ని అంశాల లోతుల్లోకి వెళుతుంది. భారత దేశ డేటా పరిరక్షణ నిబంధనలు, సబ్సిడీలు, పన్నుల వ్యవస్థ, నియంత్రణా చర్యలు అన్నీ ఈ చర్చలోకి వస్తాయి. మామూలుగా ఇవి విదేశీ వ్యాపారుల కన్నా దేశీయ వ్యాపారానికి అనుకూలంగా వుంటాయి. అమెరికా ఆర్థిక వ్యవస్థ చుట్టూ రక్షణ కుడ్యం ఏర్పాటు చేసుకుని భారతీయ ఆర్థిక వ్యవస్థపై మాత్రం అమెరికా సరుకులను రుద్దడం ట్రంప్ ఉద్దేశంగా వుంటుంది.

అణు విపత్తు సవాలు

అణు రియాక్టర్లను కొనుగోలు చేయాలని అమెరికా నుంచి వత్తిడి వస్తుందని ఊహించబట్టే మోడీ ప్రభుత్వం పౌర అణు విపత్తుల బాధ్యత చట్టం ఇప్పటికే ప్రకటించింది. భారత దేశానికి వెస్టింగ్‌హౌస్ తయారు చేసిన అరడజను అణు రియాక్టర్ల అమ్మకాన్ని వేగవంతం చేయాలంటున్నది సంయుక్త ప్రకటన. ఈ విషయంలోనూ మోడీ సర్కారు ఏవైనా ప్రమాదాలు జరిగితే అణు రియాక్టర్ల సరఫరా దారులపై భారం లేకుండా చేస్తున్నది. ఆ విధంగా భారతీయుల ప్రాణాలకూ భద్రతకూ ద్రోహం తలపెడుతున్నది.

అక్రమంగా ప్రవేశించిన భారతీయులను అమెరికా నుంచి పంపేయడంలో న్యాయమైన, మానవీయమైన పద్ధతులను అమలు పర్చేలా చేయడంలో విఫలత కూడా మోడీ పర్యటనలో కొట్టవస్తున్నట్టు కనిపించే లోపం. ఇలాంటి తొలి భారతీయుల బృందంలో వారికి సంకెళ్లు వేసి కాళ్లు కట్టేసి సైనిక విమానంలో వెనక్కు పంపేసినప్పుడు దేశంలో నిరసన పెల్లుబికింది. కానీ విదేశాంగ మంత్రి జైశంకర్ మాత్రం ఇది అమెరికా అధికారులు మామూలుగా అనుసరించే ప్రక్రియ ప్రకారమే జరిగిందని పార్లమెంటులో సిగ్గు లేకుండా మాట్లాడారు. మోడీ ఈ విషయాన్ని ట్రంప్ దగ్గర లేవనెత్తుతారని భావించబడింది. ఒకవేళ ఆయన ఆ పని చేశారా అనేది సందేహమే అయినా దాని ప్రభావం మాత్రం ఏమీ లేదు. మోడీ తిరిగి వచ్చాక అలా పంపేయబడిన వారు మరో రెండు విమానాలలో చేతులకు సంకెళ్ళు, కాళ్లకు బంధనాలతోనే అమృత్‌సర్ చేరుకున్నారు. ఈ విషయంలో కొలంబియా, మెక్సికో దేశాల అధ్యక్షులు అనుసరించిన ఆత్మాభిమాన పూరితమైన దృఢవైఖరికీ దీనికి పోలికే లేదు.

ముగ్గురూ మితవాద పక్షులే

చివరగా చెప్పాలంటే పచ్చి మితవాద విధానాలతో దుందుడుకు సామ్రాజ్యవాదంతో సాగుతున్న ట్రంప్ భావ తరంగాలకు మోడీ కూడా సమభావంతోనే వున్నారనేందుకు వాషింగ్టన్ పర్యటన ఒక సంకేతం. తాము గాజాను హస్తగతం చేసుకుని అక్కడున్న పాలస్తీనియన్లందరినీ తొలగించి అభివృద్ధి పర్చాలని చేసిన ప్రకటనపై భారత ప్రభుత్వం స్పందించలేదు. నెతన్యాహుతో జరిపిన ఉమ్మడి పత్రికా గోష్టిలో ట్రంప్ చేసిన ఈ ప్రకటన నెతన్యాహుకు మహానందం కలిగించింది. అందువల్ల ఇది అంతర్జాతీయ చట్టాలను ఘోరంగా ఉల్లంఘించడమే అవుతుందని మోడీ ట్రంప్ దగ్గర ఎలాంటి అనామోదం చెప్పే ప్రసక్తి వుండదు. ఎందుకంటే ఏది ఏమైనా ట్రంప్, నెతన్యాహు, మోడీ అందరూ భావజాల పరంగా ఒకే గూటి పక్షులుగా ఒకే జాతి ఈకలు కలిగిన వారే.

/ 'పీపుల్స్ డెమోక్రసీ' ఫిబ్రవరి 19 సంపాదకీయం/

1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో తీర్పు రిజర్వ్

న్యూఢిల్లీ : 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో కాంగ్రెస్ నేత, మాజీ ఎంపి సజ్జన్ కుమార్‌కు విధించే శిక్షా కాలంపై తీర్పును ఢిల్లీ కోర్టు ఈ నెల 25కి రిజర్వ్ చేసింది. సజ్జన్ కుమార్ రెచ్చగొట్టడంతో ఓ గుంపు తన భర్త, కుమారుడిని హత్య చేశారని, మరణశిక్ష విధించాలని ఒక బాధితురాలి పిటిషన్‌పై ఢిల్లీకోర్టు విచారణ పూర్తిచేసింది.

నాలుగో రోజూ నేల చూపులు

- **సెన్సెక్స్ 423 పాయింట్ల పతనం**
- **బ్యాంక్, ఆటో స్టాక్స్‌లో ఒత్తిడి**



ముంబయి : దలాల్ స్ట్రీట్ వరుసగా నాలుగో రోజూ నేల చూపులు చూసింది. ముఖ్యంగా బ్యాంకింగ్, ఆటో స్టాక్స్‌లో ఒత్తిడితో శుక్రవారం బిఎస్ఇ సెన్సెక్స్ 424.90 పాయింట్లు లేదా 0.56 శాతం పతనమై 75,311కి పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 117 పాయింట్లు లేదా 0.51 శాతం కోల్పోయి 117.25 వద్ద ముగిసింది. విదేశీ సంస్థాగత మదుపర్ల (ఎఫ్ఐఐ) విక్రయాలతో పాటు, ఐటి షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. నిఫ్టీ బ్యాంకింగ్ 0.7 శాతం, ఫిన్సెస్ 1.3 శాతం, ఐటి సూచీ 0.8 శాతం చొప్పున పతనమయ్యాయి. ప్రయివేటు రంగంలోని ఐసిఐసిఐ బ్యాంక్ షేర్ ఏకంగా 1.5 శాతం నష్టపోయింది. ఆటో సూచీ 2.6 శాతం పతనమయ్యింది. కేంద్ర ప్రభుత్వ ఇవి పాలసీ ఉందనే అంచనాలతో మహీంద్రా అండ్ మహీంద్రా షేర్ 6.1 శాతం, టాటా మోటార్స్ షేర్ 2.5 శాతం చొప్పున పతనమయ్యాయి.

ఎన్ఎస్ఇ -50లో ఏకంగా 35 స్టాక్స్ నష్టాలు చవి చూశాయి. మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్స్ వరుసగా 1.32 శాతం, 0.70 శాతం చొప్పున విలువ కోల్పోయాయి. ఫిబ్రవరి 20న రూ.3,311 కోట్ల విలువ చేసే ఎఫ్ఐఐలు తరలిపోయాయి. వాణిజ్య యుద్ధ భయాలు, దేశీయంగా ఎలాంటి సానుకూల ఆర్థిక అంశాలు కానరాకపోవడంతో మదుపర్లు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ ప్రభావం గత నెల రోజులుగా మార్కెట్లలో కనబడుతోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ప్రధాని మోడీ భేటీలోనూ భారత్‌కు ఒక్క సానుకూల అంశం కానరాకపోవడం మదుపర్లను కలవరపెడుతోంది. మరోవైపు భారత్‌పై సుంకాలు తప్పక వేస్తామని ట్రంప్ ప్రకటించడం అప్పటికే వరుస నష్టాల్లో ఉన్న మార్కెట్లపై మరో పిడుగు పడినట్లయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్ సన్నగిల్లడంతో ఆర్‌బిఐ ఇటీవల వడ్డీ రేట్లకు కోత పెట్టినప్పటికీ.. ఎలాంటి మద్దతు లభించకపోవడం విశేషం.

ఎల్‌ఒసి పరిస్థితులపై భారత్, పాక్ సైన్యం చర్చలు

శ్రీనగర్ : జమ్ము రీజియన్‌లోని నియంత్రణ రేఖ (ఎల్‌ఒసి) వెంబడి పరిస్థితులపై ఇరు పక్షాలు భారత, పాకిస్తాన్ సైన్యం చర్చలు జరిపాయి. పూంచ్ జిల్లాలోని పిర్ పంజాల్ లోయలో ఈ సమావేశం జరిగింది. లోయలోని చక్కన్ ద బాగ్ క్రాసింగ్ పాయింట్ వద్ద బ్రిగేడ్ కమాండర్ స్థాయిలో నిర్వహించిన ఈ సమావేశం ఉదయం 10:30 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు జరిగినట్లు ఒక అధికారి తెలిపారు. ఎల్‌ఒసి వద్ద పెరుగుతున్న ఉద్రిక్తతలు, వాటిని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై ఈ భేటీలో చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశం జరిగినట్లు ఇరు దేశాల సైన్యం ఎలాంటి ఉమ్మడి ప్రకటన కానీ, చర్చల వివరాలను కానీ వెల్లడించలేదు. 'ఎల్‌ఒసి వద్ద శాంతిని తీసుకురావడం, 2003, 2020లో జరిగిన కాల్పుల విరమణ ఒప్పందాలకు కట్టుబడి ఉండటం లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు' అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో పూంచ్‌లో ఎల్‌ఒసి వెంబడి రెండు పేలుడు ఘటనలు, కాల్పులు జరిగిన నేపథ్యంలో ఈ సమావేశం జరిగింది. 2020 నుంచి ఎల్‌ఒసి వెంబడి కాల్పుల విరమణ ఒప్పందాన్ని భారత్, పాక్‌లు అమలు చేస్తున్నాయి. ఈ ఏడాదిలో ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు ఇరు దేశాల సైన్యం ఒకరిపై ఒకరు పరస్పర విమర్శలు చేసుకున్నాయి. ఈ నెల 16న తమ పోస్టుపై పాక్ సైన్యం దాడి చేసిందని భారత సైన్యం విమర్శించింది. ఈ నెల 12 దేవ, బగ్యార్ సెక్టార్లలో భారత సైన్యం కాల్పుల ఉల్లంఘనలకు పాల్పడిందని, ఇద్దరు పాక్ సైనికులు గాయపడ్డారని డాన్ పత్రిక ఆరోపించింది. ఈ ఏడాదిలో ఇప్పటి వరకూ జమ్ము, రాజౌరి, పూంచ్ జిల్లాల్లోని ఎల్‌ఒసి వెంబడి ఆరుసార్లు ఉద్రిక్తతలు తలెత్తాయి. ఇందులో స్నిపర్ దాడులు కూడా ఉన్నాయి. స్నిపర్‌లు పేల్చిన ఐఇడి కారణంగా ఇద్దరు భారత సైనికులు గాయపడ్డారు. ఇద్దరు చొరబాటుదారులు మరణించారు.

అరెకటికలను ఎస్‌సి జాబితాలో చేర్చాలన్న పిటిషన్ తిరస్కరణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశవ్యాప్తంగా షెడ్యూల్ కులాల (ఎస్‌సి) జాబితాలో అరెకటిక (ఖాటిక్) కమ్యూనిటీని చేర్చేలా ఆదేశాలు జారీ చేయాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. తెలంగాణ రాష్ట్ర అరెకటిక (ఖాటిక్) సంఘం దాఖలు చేసిన పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోలేమని పేర్కొంది. అటువంటి విషయాల్లో కోర్టు జోక్యం వల్ల కలిగే పరిణామాలను స్పష్టం చేయడానికి మణిపూర్ సంక్షోభాన్ని ప్రస్తావించింది. ఈ అంశంలో కోర్టు జోక్యం చేసుకోలేదని, పార్లమెంట్‌కే ఆ అధికారం ఉందని పేర్కొంది.

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
IDFC FIRST Bank

(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)
CIN : L65110TN2014PLC097792
రిజిస్టర్డ్ ఆఫీసు: కెఆర్ఎం టవర్స్, 8వ అంతస్తు, హారింగ్టన్ రోడ్, చెట్‌పేట్, చెన్నై-600031.
TEL: +91 44 4564 4000 | FAX: +91 44 4564 4022.

అనుబంధం IV (రూల్ 8(1))
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది) యొక్క అధీకృత అధికారి, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, తేది:**14-09-2024** నాటి డిమాండ్ నోటీసు జారీచేసి రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు: **1) బొల్లినేని రాగయ్య, 2) బొల్లినేని సుజాత** వారిని సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తాలు **14.09.2024** నాటికి **రూ.13,76,137.29/- (రూపాయలు పదమూడులక్షల డెబ్బైఆరువేల ఒకవంద ముప్పైఏడు& ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరినారు.

రుణగ్రహీతలు మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **17 ఫిబ్రవరి, 2025**న **లాంఛనప్రాయంగా స్వాధీనంలోకి** తీసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో ఏ విధంగానూ లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది, **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)** వారికి **రూ.13,76,137.29/- (రూపాయలు పదమూడులక్షల డెబ్బైఆరువేల ఒకవంద ముప్పైఏడు& ఇరవై తొమ్మిది పైసలు మాత్రమే)**మరియు దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు, అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు శ్రద్ధ వహించగలరు.

స్థిరాస్తుల యొక్క వివరణ:

నెల్లూరు జిల్లా, రిజిస్ట్రేషన్ ప్రకాశం జిల్లా, కందుకూరు ఉప జిల్లా, లింగసముద్రం మండలం, విశ్వనాధపురం గ్రామ పంచాయతీ, విశ్వనాధపురం గ్రామం, ఆంధ్రప్రదేశ్-523113, సర్వే నెం.40/7లోని విస్తీర్ణం 4171 చదరపు అడుగులు లేదా 463.4/9 చదరపు గజాల ఖాళీ స్థలం కలిగిన ఆస్తి మొత్తం భాగం. సరిహద్దులు: **తూర్పు: పంచాయతీ రోడ్డు, ఈ వైపు కొలతలు-43 అ.లు, పడమర: పంచాయతీ రోడ్డు, ఈ వైపు కొలతలు-97 అ.లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, ఈ వైపు కొలత-43 అ.లు, దక్షిణం: బొల్లినేని లక్ష్మయ్య స్థలం, ఈ వైపు కొలత-97 అ.లు.**

తేది : 17-02-2025
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
Loan Account No : 122928910 & 68088653

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో అమాల్గమేట్ చేయబడినది)

ఆదిత్యా బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్
ADITYA BIRLA CAPITAL
PROTECTING INVESTING FINANCING ADVISING

నమోదిత కార్యాలయం : ఇండియన్ రెయాన్ కాంపౌండ్, వెరవల్, గుజరాత్- 362266
కార్పొరేట్ కార్యాలయం : 12వ అంతస్తు, ఆర్ టెక్ పార్క్, నిర్లోన్ కాంప్లెక్స్, హబ్ మాల్ వద్ద, గొరెగావ్ (తూ), ముంబై-400 063, ఎమ్‌హెచ్

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002, యొక్క రూల్ 8(1)చూడండి) స్వాధీనతా నోటీసు

ఏదైతే దిగువసంతకందారుడు అయిన **ఆదిత్యా బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిఎఫ్ఎల్)** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) యొక్క సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002, యొక్క రూల్ 3 తో చదువుతూ సెక్షన్ 13(12) క్రింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగిస్తూ సెక్షన్ 13(2) క్రింద సదరు నోటీసు రసీదు తేదీ నుండి **60 రోజులలోపు** నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని దానిపై వడ్డీతో తిరిగి చెల్లించాలని రుణగ్రహీతలకు **(పేర్లు మరియు చిరునామా క్రింద పేర్కొనబడ్డాయి) డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటలో విఫలమైనందున, రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు అందించిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారు **లాంఛనప్రాయంగా** స్వాధీనపరచుకోవడమైనది.
ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు **ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎబిఎఫ్ఎల్)** కు మొత్తాన్ని దానిపై వడ్డీతో సహా చెల్లించి జరుపవచ్చు.
రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు) పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం	స్థిరాస్తి (తనఖా ఆస్తులు) వివరణ	స్వాధీనతా తేది
1.	1. మెసెర్స్.సింఘ్ హోటల్, ప్రొప్రైటర్. కొల్లి దుర్గా ఇందు లత ద్వారా ప్రాతినిధ్యం, **2. కొల్లి దుర్గా ఇందు లత,** భర్త. శ్రీనివాసరావు, **3. శ్రీనివాసరావు కొల్లి,** తండ్రి. సూర్యనారాయణ కొల్లి. ఎల్ఎఎన్: ABVJWSTS000000614335	డిఎన్ తేది : 13.12.2024, రూ. 95,16,088.52/- 10.12.2024 నాటికి	కృష్ణాజిల్లా (పాత) ఏలూరు జిల్లా (కొత్త), నూజివీడు సబ్ రిజిస్ట్రార్, నూజివీడు మండలం, నూజివీడు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, నూజివీడు, కొప్పుల వేలమపేట, 23వ బ్లాక్ వద్ద మూల్యాంకనం నం.1071012314, బేరింగ్ డో.నం.23-24/11/2, ఎల్.పి.నం.57/1998, బేరింగ్ ప్లాట్ నం.64, నూజివీడు యొక్క ఆర్.ఎస్.నం.లు. 417/1 మరియు 412/1 లో ఉన్న రెసిడెన్షియల్ సైట్ పరిధి 248 చ.గ.లు. లేదా 207.36 చ.మీ.లు. తో కలిపి ఆర్‌సిసి రూఫ్‌గ్రౌండ్ మరియు రెసిడెన్షియల్ భవనం దానిపై 1వ అంతస్తు తో అన్నీ సౌలభ్య హక్కులు. **ఉన్న హద్దులు : తూర్పు :** 30 అ.లు. వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నం.65, **పడమర :** ప్లాట్ నం.56, **ఉత్తరం :** ప్లాట్ నం.63.	**18.02.2025** (లాంఛనప్రాయ స్వాధీనత)

ప్రదేశం : కృష్ణ, ఆంధ్రప్రదేశ్
తేది: 22.02.2025

సం/- అధీకృత అధికారి
ఆదిత్య బిర్లా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇ-వేలం ప్రకటన
వరదబారిన పడిన ఎలక్ట్రానిక్ ఐటెంలు & అప్లియెన్సెస్ మొ॥నవి

"లంసం" ప్రాతిపదికన "వరదబారిన పడిన ఎలక్ట్రినిక్ ఐటెంలు & అప్లియెన్సెస్ మొ॥" వాటి డిస్పోసల్ కొరకు ఇ-వేలం లో పాల్గొనుటకు ఆసక్తిగల కొనుగోలుదారును ఆహ్వానింపబడుచున్నది. మెసర్స్ **సాయితేజ ఇండొ ప్లాస్ట్** కు చెందిన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అద అలాగే ఉంటుంది" & "నొ కాంప్లైంట్" ప్రాతిపదికన సదరు సాల్వేజి విక్రయించబడుతుంది. సదరు మెటీరియల్స్‌ను- షెడ్ నం.1/3, శ్రీ వేంకటేశ్వర షెడ్, ఆర్ఎస్ నం.10, వినాయక కార్పొరేషన్ ఎదురుగా, దర్గ ప్లాట్లు, టెంపుల్ రోడ్, భవానిపురం, విజయవాడ-520012 వద్ద **22.02.2025 నుండి 04.03.2025 వరకు ఉ॥ 11గం.ల నుండి సా॥ 6గం.ల** మధ్య పరిశీలించవచ్చును. పరిశీలించుట కొరకు దయచేసి సంప్రదించండి: **శ్రీ దిలీప్ ఫోన్: 9248444171.**

ఇ-వేలం నిర్వహించబడు తేది: 05.03.2025

దయచేసి సంప్రదించండి: **శ్రీ బిభు ఝా ఫోన్: 8369652088.** ఇ-వేలం యొక్క నియమాలు& షరతులు కలిగియున్న ఫారం పొందుటకు లేదా వెబ్‌సైట్ https://www.sealthedeal.co.in/ నుండి డౌన్‌లోడ్ చేసుకోవలెను.

వేలందారులు: సీల్ & డీల్, దాని రిజిస్టర్డు ఆఫీసు: 148, ప్యాకెట్ సి2, సెక్టార్ 5, రోహిని, ఢిల్లీ-110085.

ఫారం & ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ దాఖలుచేయు చివరి తేది 04.03.2025.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పోలీస్ శాఖ
టెండరు ప్రకటన

సి.నం.**1605-బి/ఎస్ఎస్/జిహెచ్ఎస్/ఏపి/2025** తేది: **18.02.2025**

గ్రేహౌండ్స్‌లో వినియోగం కొరకు డ్రై రేషన్స్ సరఫరాచేయుట కొరకు, అధీకృత డీలర్లు & ఏజెన్సీల నుండి టెండర్లు కోరబడుచున్నవి. నియమాలు& షరతులతో టెండరు పత్రంను 22.02.2025న ఉ॥ 11గం.ల నుండి 05.03.2025న మ॥ 2గం.ల మధ్య ఇ-పోర్టల్ అనగా., www.eprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

DIPRNo.15357/CL/ADVT/1/1/2021-22

సం/- ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, హెచ్‌క్యూ గ్రేహౌల్డ్స్, ఆం.ప్ర.

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. మెస్సర్స్ ఎస్.ఆర్ మెడికల్ & ఇంజినీరింగ్ సర్వీస్స్, ప్రొ. శ్రీ యర్రడ్ల శ్రీనివాసులు (మరణించినారు) చట్టరిత్యా వారసులు యర్రడ్ల శ్రీనివాసులు, శ్రీమతి యర్రడ్ల వాసవి లత (స్వయం కోసం మరియు శ్రీ యర్రడ్ల ప్రసేన్ రెడ్డి తరపున మైనర్ కొడుకు మరియు శ్రీమతి యారడ్ల శేషాంక్ రెడ్డి-మైనర్ కొడుకు) డి.నెం. 133-10-2399, పాండురంగ నగర్, 1వ లైన్, అమరావతి రోడ్డు, గుంటూరు. **2. మెస్సర్స్ ఎస్.ఆర్ ఇండస్ట్రీస్** దాని ప్రొప్రయిటర్ శ్రీమతి యర్రడ్ల వాసవి లత, డి.నెం.133-10-2399, పాండురంగ నగర్, 1వ లైన్, అమరావతి రోడ్డు, గుంటూరు. **3. శ్రీ షేక్ అబ్దుల్ గఫూర్ (మెస్సర్స్ ఎస్.ఆర్ మెడికల్ & ఇంజనీరింగ్ సర్వీస్స్ హామీదారు),** తండ్రి: షేక్ అబ్దుల్ సత్తార్, డి.నెం.11-956/3, 1వ లైన్, మునిస్వామి నగర్, నగరాలు, అమరావతి రోడ్డు, గుంటూరు. **4. శ్రీ యర్రడ్ల శ్రీనివాసులు (మరణించినారు)**-(సహ-దరఖాస్తుదారు/హామీదారు) యర్రడ్ల శ్రీనివాసులు యొక్క చట్టపరమైన వారసులు శ్రీమతి యర్రడ్ల వాసవి లత (స్వయం కోసం మరియు శ్రీ యర్రడ్ల ప్రసేన్ రెడ్డి తరపున-మైనర్ కుమారుడు మరియు శ్రీమతి యారడ్ల శేషాంక్ రెడ్డి)- డి.నెం.133-10-2399, పాండురంగ నగర్, 1వ లైన్, అమరావతి రోడ్డు, గుంటూరు.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ యర్రడ్ల శ్రీనివాసులు(మరణించినారు) యర్రడ్ల శ్రీనివాసులు యొక్క చట్టపరమైన వారసులు శ్రీమతి యర్రడ్ల వాసవి లత (స్వయం కోసం మరియు శ్రీ యర్రడ్ల ప్రసేన్ రెడ్డి తరపున-మైనర్ కొడుకు మరియు శ్రీమతి యారడ్ల శేషాంక్ రెడ్డి-మైనర్ కొడుకు) కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-10-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.25-01-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.05-10-2021** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి-1: గుంటూరు, అమరావతి రోడ్డు, బి.వి.ఆర్ కన్వెన్షన్ హాల్‌కు ఎదురు రోడ్డు, 1వ లైన్ ఎక్స్‌టెన్షన్, పాండురంగ నగర్, ప్లాట్ నెం.17, డోర్ నెం.133-10-2300, 182.1/2 చ.గ.ల విస్తీర్ణంలో ఆర్.సి.సి రూఫ్ నివాస భవనం యొక్క సమానమైన తనఖా శ్రీ యర్రడ్ల శ్రీనివాసులు, తండ్రి: లక్ష్మి నరసింహా రెడ్డి (మరణించినారు) పేరున కలదు మరియు హద్దులు: **తూర్పు:** 32 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.16, **ఉత్తరం:** ప్లాట్ నెం.18&15, **దక్షిణం:** యర్రడ్ల శ్రీనివాసులు గారి ఆస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.10596/2011, తేదీ 07.09.2011 ఎస్.ఆర్.ఓ గుంటూరు). **ఆస్తి-2:** గుంటూరు, అమరావతి రోడ్డు, నగరాలు, బి.వి.ఆర్ కన్వెన్షన్ హాల్‌కు ఎదురు రోడ్డు, 1వ లైన్ ఎక్స్‌టెన్షన్, పాండురంగ నగర్, డి.నెం.251/సి రెడ్డిపాలెం, ప్లాట్ నెం.16, డోర్ నెం.133-10-2300, 177.00 చ.గ.లు లేదా 147.98 చ.మీ.ల విస్తీర్ణంలో ఆర్.సి.సి రూఫ్ నివాస భవనం యొక్క సమానమైన తనఖా శ్రీ యర్రడ్ల శ్రీనివాసులు, తండ్రి: లక్ష్మి నరసింహా రెడ్డి (మరణించినారు) పేరున కలదు మరియు హద్దులు: **తూర్పు:** ప్లాట్ నెం.17, **పడమర:** 50 అడుగుల వెడల్పు డొంక, **ఉత్తరం:** ప్లాట్ నెం.14&15, **దక్షిణం:** యర్రడ్ల శ్రీనివాసులు గారి ఆస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.6902/2013, తేదీ 07.06.2013 ఎస్.ఆర్.ఓ గుంటూరు). తనఖా పెట్టబడిన భూమి మొత్తం విస్తీర్ణం 359 1/2 చ.గ.లు మరియు తనఖా పెట్టిన ఆస్తి నిర్మాణం అంతకు మించి విస్తరించబడింది. అక్షాంశాలు: 16.323955, 80.441386.

తేది: 17-02-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

यूनियन बैंक ऑफ इंडिया / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
भारत सरकार का उपक्रम / భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ, 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఏపి-520001.

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరుచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6(2)/RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీతలు/కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు: 1. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు, (ఋణగ్రహీత), తండ్రి: బుచ్చి రాజు, చిరునామా: డోర్ నెం. 20-22-135, 1వ లైన్, పోస్టల్ కాలనీ, అలా హాస్పిటల్ దగ్గర, అమరావతి రోడ్డు, గుంటూరు-522002. **2. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు (తనఖాదారు),** తండ్రి: బుచ్చిరాజు, చిరునామా: డోర్ నెం. 3-63, అరెమనాడ గ్రామం, పొన్నూరు మండలం, గుంటూరు జిల్లా. **3. శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు, (ఋణగ్రహీత),** తండ్రి: బుచ్చిరాజు, ఏ.ఈ, ఏపి టూరిజం డెవలప్‌మెంట్, కార్పొరేషన్, నాగార్జున సాగర్, విజయపురి సౌత్, పల్నాడు జిల్లా-522439. **4. శ్రీమతి కారుమూరి సుస్మిత (హామీదారు/కో-బాబ్లిగెంట్),** భర్త: కారుమూరి వెంకట కోటేశ్వరరావు, చిరునామా: డోర్ నెం. 20-22-135, 1వ లైన్, పోస్టల్ కాలనీ, అలా హాస్పిటల్ దగ్గర, అమరావతి రోడ్డు, గుంటూరు-522002. **5. శ్రీమతి కారుమూరి సుస్మిత్, (హామీదారు/కో-అబ్లిగెంట్),** భర్త: కారుమూరి వెంకట కోటేశ్వరరావు, ఏ.ఈ, ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగార్జున సాగర్, విజయపురి సౌత్, పల్నాడు జిల్లా-522439.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170) వారికి శ్రీ కారుమూరి వెంకట కోటేశ్వరరావు కి చెందిన బకాయి వసూలు కొరకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను/బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-09-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది.08-12-2022** న అధీకృత అధికారి లాంఛనాత్మక స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి (79170)** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది. కాబట్టి, ఆస్తులను ప్రైవేటు అమ్మకం ద్వారా కూడా విక్రయించవచ్చును. లేదా వ్యక్తుల నుండి కొటేషన్లు కూడా పొందవచ్చును. బ్యాంక్ ఆమోదయోగ్యమైన మరియు కొనుగోలుదారుని ఉద్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు.

విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది.28-09-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు. చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం విముక్తి హక్కు అందుబాటులో ఉంది.

షెడ్యూల్ ఆస్తి

తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ వివరించబడ్డాయి:
ఆస్తి-1: గుంటూరు, రెడ్డిపాలెం, లక్ష్మీ ఎన్‌క్లేవ్, గుంటూరు డి.నెం. 331, 4వ అంతస్తులో 1640.00 బిల్టప్ ఏరియాతో 2 బెడ్ రూమ్ నివాస ఫ్లాట్ నెం.401 శ్రీ కరుమూరి వెంకట కోటేశ్వరరావు గారి పేరున కలదు. **ఆస్తి హద్దులు: తూర్పు:** కాసు రామిరెడ్డి గారి ఆస్తి, **దక్షిణం:** 30 అడుగుల రోడ్డు, **పడమర:** కాసు రామి రెడ్డి గారి ఆస్తి, **ఉత్తరం:** తనుబొడ్డు పెద్ద పున్నా రెడ్డికి చెందిన ఆస్తి. **ఫ్లాట్ నెం.401కి హద్దులు: తూర్పు:** కామన్ కారిడార్, **దక్షిణం:** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం:** శూన్యాకాశము. సేల్ డీడ్ వైడ్ డాక్యుమెంట్ నెం.1016/2019, తేది. 31-01-2019, అక్షాంశాలు: 16.324794,80.454572.

తేది: 17-02-2025
ప్రదేశము: విజయవాడ

అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

TATA
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా : 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్సులా బిజినెస్ పార్క్, గణపత్‌రావు కదం మార్గ్, లోయర్ ప్యారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా : టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
(ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్క నియమాలతో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్లుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 12-03-2025న విక్రయించబడుతుంది.** రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గైర్హాజరులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని ఇ-వేలం ద్వారా సదరు **12-03-2025న మ. 2.00 గం.లకు** విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, ఆర్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్వీస్ రోడ్, స్వీట్ మ్యాజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద **11-03-2025న సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా** టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి.
సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్షిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

12	10556840	శ్రీ బండి శ్రీనివాస్, శ్రీమతి బండి సాయి లక్ష్మి	**రూ.9,41,379/-** (రూపాయలు తొమ్మిది లక్షల నలభైఒకవే మూడువందల డెబ్బైతొమ్మిది మాత్రమే) **& 12-12-2022**	**రూ.6,00,000/-** (రూపాయలు ఆరులక్షలు మాత్రమే)	**రూ.60,000/-** (రూపాయలు అరవై వేలు మాత్రమే)	భౌతికంగా	**రూ.13,75,320/-** (రూపాయలు పదమూడు లక్షల డెబ్బైఐదువేల మూడువందల ఇరవై మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1991/2019 ఆధారంగా శ్రీ బండి శ్రీనివాస్ వారిపేరునగల ఆర్‌సి.నెం.225/4, 225/5, ఎపిసిఆర్‌డిఏ ఎల్‌పి నెం.28/2016, ప్లాట్ నెం.27, నందిగామా ఎస్‌ఆర్‌ఓ, చందర్లపాడు మండలం, ముప్పల గ్రామపంచాయతీ ఏరియా, ముప్పల గ్రామంలోని 150 చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం సరిహద్దులు దిగు విధంగా కలవు: **సరిహద్దులు: తూర్పు:** 40-00 అ.ల వెడల్పు రోడ్డు 30-0 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.26 45-0 అడుగులు, **పడమర:** ఇతరుల భూమి 30-0 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.28 సరిహద్దు 45-0 అ.లు. ఈ సరిహద్దుల మధ్య 150-0 చ.గ.లు లేదా 125-419 చ.మీ.ల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో కూడిన ఓపెన్ ల్యాండ్.

13	TCHHL08 03000100 084395	శ్రీ మొదేంటి దుర్గ ప్రసాద్ శ్రీమతి మొండేటి రూపవతి	**రూ. 29,16,115/-** (రూపాయలు ఇరవైతొమ్మిది లక్షల పదహారువేల ఒకవంద పదిహేను మాత్రమే) **& 15-11-2022**	**రూ.20,00,000/-** (రూపాయలు ఇరవైలక్షలు మాత్రమే)	**రూ. 2,00,000/-** (రూపాయలు రెండు లక్షలు మాత్రమే)	భౌతికంగా	**రూ. 42,65,521/-** (రూపాయలు నలభై రెండు లక్షల అరవైఐదువేల ఐదువందల ఇరవై ఒకటి మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.2029/2017 ఆధారంగా శ్రీ.మొండేటి దుర్గప్రసాద్ వారిపేరునగల అంబాపురం గ్రామం, అంబాపురంగ్రామ పంచాయితీ ప్రాంతం, విజయవాడ రూరల్ మండలం, నున్న సబ్ రిజిస్ట్రీ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్ లోని ఆర్ఎస్ నెం.99/4 & 99/5ఏ, ఆర్ఎల్‌పి నెం.361/2010/విజేఏ, ఫ్లాట్ నెం.61 డోర్ నెం.1-9 దగ్గరలోని 206.0 చ.గ.ల విస్తీర్ణంలో 36.0చ.గ.ల ఉమ్మడి విస్తీర్ణంతోపాటుగా 800.0చ.అ.ల నిర్మితమైన ఏరియాతో "లక్ష్మి శ్రీనివాస టవర్స్", 2వ అంతస్తులోని తూర్పువైపు ఫ్లాట్ నెం.ఎస్ఎఫ్-2 మొత్తం భాగం మరియు **స్థలానికి సరిహద్దులు: తూర్పు:** డి.రాజగోపాల రాజు మొదలైనవారు ఇతరులకు విక్రయించిన ఆస్తి 34.0 అ.లు, **దక్షిణం:** పి.వర ప్రసాదమ్మ యొక్క ప్లాట్ నెం.60- 54.6 అడుగులు, **పడమర:** 33.0అ.ల వెడల్పు రోడ్డు 34.0అడుగులు, **ఉత్తరం:** పి.నరేంద్రబాబు యొక్క ప్లాట్ నెం.62-54.6 అడుగులు. **ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు:** ఒపెన్ టు స్కై, **దక్షిణం:** ఒపెన్ టు స్కై, **పడమర:** ఉమ్మడి కారిడార్ & మెట్లు, **ఉత్తరం:** ఓపెన్ టు స్కై.

14	10229198	శ్రీ కొలగాని ఏడుకొండలు (రుణగ్రహీత) శ్రీమతి కొలగాని వీరనాగమ్మ (సహ రుణగ్రహీత)	Rs.12,70,441/- & 16.11.2021	**రూ.5,00,000/-** (రూపాయలు ఐదులక్షలు మాత్రమే)	**రూ.50,000/-** (రూపాయలు యాభై వేలు మాత్రమే)	భౌతికంగా	**రూ.20,06,128/-** (రూపాయలు ఇరవైలక్షల ఆరువేల ఒకవంద ఇరవై ఎనిమిది మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట సబ్-రిజిస్ట్రార్, సుబ్బాయి గూడెం గ్రామ పంచాయతీ మరియు గ్రామం, ఆర్ఎస్ నెం.35/2ఏ1ఏ, 35/2ఏ1బి, 35/2సి1, ఎల్‌పి నెం.53/2016 ఆధారంగా APCRDA విజయవాడ ద్వారా ఆమోదించిన లేఔట్‌కు సంబంధించి 248.75 చ.గ.ల విస్తీర్ణపు లేఔట్ ప్లాన్ ప్లాట్ నెం.207 మొత్తం. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.208, **దక్షిణం:** ప్లాట్ నెం.206, **పడమర:** 40-0 అ.ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ఇతరుల ఆస్తి. పేర్కొన్న సరిహద్దుల పరిధిలో 248.75 చ.గ.లు లేదా 207.97 చ.మీ.ల విస్తీర్ణంలో ఖాళీగా ఉన్న సైట్‌తో పాటు దానికి అనుబంధించబడిన హక్కులు మరియు హక్కులు.

15	10124413	శ్రీ ఎస్ కోటేశ్వరరావు శ్రీమతి ఎస్ పుష్పలత	**రూ.20,72,293/-** (రూపాయలు ఇరవైలక్షల డెబ్బైరెండువేల రెండువందల తొంభైమూడు మాత్రమే) & **12-10-2022**	**రూ.15,00,000/-** (రూపాయలు పదిహేను లక్షలు మాత్రమే)	**రూ.1,50,000/-** (రూపాయలు ఒకలక్షా యాభై వేలు మాత్రమే)	భౌతికంగా	**రూ.30,68,374/-** (రూపాయలు ముప్పైలక్షల అరవై ఎనిమిది వేల మూడువందల డెబ్బైనాలుగు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.12939/2017 ఆధారంగా శ్రీ.సంకబత్తుల కోటేశ్వర రావు వారి పేరునగల కృష్ణా జిల్లా, ఎస్‌ఆర్‌ఓ జగ్గయ్యపేట పరిధిలోని భీమవరం గ్రామం మరియు గ్రామపంచాయతీ, వత్సవాయి మండలంలోని రిఫరెన్స్ ఆర్‌సి నెం.సిఎఫ్‌జి5-10/2013, తేది.02.04.2015, టిఎల్‌పి నెం.141/2015/ఆర్ క్రింద ఆమోదిత డి.టి.సి.పి.లేఔట్ నెం.3217/138/2015/ఆర్3 ప్రకారం ప్లాట్ నెం.115, ఆర్.ఎస్.నెం.లు 327/1బి, 2, 3, 328/1(పి), 2ఏ1, 2ఏ2, 2బి మరియు 330/2ఏ(పి) & 327/2లోని ఎక 2.00 సెంట్లలోని 516 చ.గ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 33-0 అ.ల వెడల్పు రోడ్డు 99-0 అ.లు, **పడమర:** ప్లాట్ నెం.138, 137, 136లోని ఆస్తి 99-0అ.లు, **ఉత్తరం:** ప్లాట్ నెం.128లో ఆస్తి 47-0 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.124లోని ఆస్తి 47-0 అ.లు.

16	9793067	శ్రీ పోతు రెడ్డి ఎం. శ్రీమతి బుల్లెమ్మ మున్నంగి	**రూ. 98,61,026/-** (రూపాయలు తొంభైఎనిమిది లక్షల అరవైఒకవేల ఇరవైఆరు మాత్రమే) **& 12-12-2022**	**రూ. 1,00,00,000/-** (రూపాయలు ఒక కోటి మాత్రమే)	**రూ.10,00,000/-** (రూపాయలు పది లక్షలు మాత్రమే)	భౌతికంగా	**రూ.1,29,31,041/-** (రూపాయలు ఒకకోటి ఇరవైతొమ్మిది లక్షల ముప్పైఒకవేల నలభై ఒకటి మాత్రమే)

స్థిరాస్తి వివరణ : దీని మొత్తం భాగం : 1వ ఐటం : అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమర్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.6, సైటు యొక్క 350చ.గ.లు లేదా 292.63 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28 అ.ల వెడల్పు రోడ్డు 52-6 అ.లు, **దక్షిణం:** కన్నెదర సుబ్బారావు ప్లాట్ నెం.7 సైట్ 60 అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి విక్రయించిన స్థలం-52.6 అ.లు, **ఉత్తరం:** శివారెడ్డి ఆస్తి 60అ.లు. **2వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమర్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.2, సైటు యొక్క 183.34 చ.గ.లు లేదా 153.29 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 30అ.లు, **దక్షిణం:** మున్నంగి పోతి రెడ్డి ప్లాట్ నెం.3 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 30 అ.లు, **ఉత్తరం:** యారం శివారెడ్డి ప్లాట్ నెం.2 సైట్ 55 అ.లు. **3వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమర్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.3, సైటు యొక్క 220 చ.గ.లు లేదా 183.94 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** పెరుమాళ్ల రాంబాబు యొక్క ప్లాట్ నెం.4 సైటు 55 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** మున్నంగి బుల్లెమ్మ ప్లాట్ నెం.2 సైటు 55 అ.లు. **4వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమర్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.5, సైటు యొక్క 222 చ.గ.లు లేదా 185.61 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** మెట్టు చిన్న మల్లారెడ్డి ఆస్తి 36 అ.లు, **దక్షిణం:** ప్లాట్ నెం.5ఏ సైటు మరియు కుందుల రోడ్డు 55-6 అ.లు, **పడమర:** 28 అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **ఉత్తరం:** పెరుమాళ్ల రాంబాబు ప్లాట్ నెం.4 సైట్ 55-6 అ.లు. **5వ ఐటం:** అంకిరెడ్డిపాలెం గ్రామం, గుంటూరు మునిసిపాలిటీ, నల్లపాడు సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లాలోని డిమర్కేషన్ నెం.14/ఏ, 14/బి, ప్లాట్ నెం.8, సైటు యొక్క 240 చ.గ.లు లేదా 200.66 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం. సరిహద్దులుగా: **సరిహద్దులు: తూర్పు:** 28అ.ల వెడల్పు రోడ్డు 36 అ.లు, **దక్షిణం:** డి.వరప్రసాద్ ప్లాట్ నెం.9 సైటు 60అ.లు, **పడమర:** గాదె అంకిరెడ్డికి ఇతరులు విక్రయించిన స్థలం-36 అ.లు, **ఉత్తరం:** కె.సుబ్బారావు ప్లాట్ నెం.7లోని సైట్ 60 అ.లు.

17	10421835	శ్రీ వరద కోటేశ్వర రావు శ్రీమతి వరద లోక కళ్యాణి	**రూ. 9,83,782/-** (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభైమూడు వేల ఏడువందల ఎనభైరెండు మాత్రమే) **& 15-11-2022**	**రూ.6,50,000/-** (రూపాయలు ఆరులక్షల యాభై వేలు మాత్రమే)	**రూ.65,000/-** (రూపాయలు అరవై ఐదు వేలు మాత్రమే)	భౌతికంగా	**రూ. 14,03,550/-** (రూపాయలు పద్నాలుగు లక్షల మూడువేల ఐదువందల యాభై మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5689/2018 ఆధారంగా శ్రీ వరద కోటేశ్వర రావు వారి పేరునగల రావికంపాడు శివారులోని షేర్ ఎండి పేట్, జగ్గయ్యపేట మండలం, ఎస్‌ఆర్‌ఓ జగ్గయ్యపేట, కృష్ణా జిల్లాలోని "సిద్ధార్థ టౌన్‌షిప్", ఎల్‌పి నెం.49/2016/విజేఏ, ప్లాట్ నెం.31, సర్వే నెం.56లోని సైట్ యొక్క ఎక 11.50 సెంట్ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు: **సరిహద్దులు: తూర్పు:** 40 అడుగుల వెడల్పు రోడ్డు-36 అడుగులు, **దక్షిణం:** ప్లాట్ నెం.30-50 అడుగులు, **పడమర:** ప్లాట్ నెం.55 యొక్క 36 అడుగులు, **ఉత్తరం:**ప్లాట్ నెం.32లో స్థలం-50 అ.లు. ఈ సరిహద్దుల పరిధిలో 200 చదరపు గజాల ఓపెన్ ప్లాట్.

18	9870408	వెంకటేశ్వర రావు మొంద్రు, మొంద్రు సునీత	**రూ. 13,39,605/-** (రూపాయలు పదమూడులక్షల ముప్పైతొమ్మిదివేల ఆరువందలఐదు మాత్రమే) **& 05-02-2024**	**రూ.11,00,000/-** (రూపాయలు పదకొండు లక్షలు మాత్రమే)	**రూ.1,10,000/-** (రూపాయలు ఒకలక్షా పది వేలు మాత్రమే)	భౌతికంగా	**రూ.16,05,554/-** (రూపాయలు పదహారు లక్షల ఐదువేల ఐదువందల యాభైనాలుగు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.896/2017 ఆధారంగా శ్రీమతి మొంద్రు సునీత వారి పేరునగలనాగవరప్పాడు గ్రామం, గుడివాడ మున్సిపల్ ఏరియా మరియు గుడివాడ మండలం, గుడివాడ సబ్-రిజిస్ట్రీ, కృష్ణా జిల్లాలోని ఆర్ఎస్ నెం.193/2లోని 145.2 చ.గ.ల విస్తీర్ణపు సైటు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దులు ఉన్నాయి: **సరిహద్దులు: తూర్పు:** గంటా నిర్మల కుమారికి చెందిన సైటు- 42.6 అ.లు, **దక్షిణం:** అరికిపాటి యేసుమ్మకు చెందిన ఇల్లు & స్థలం-29.6 అ.లు, **పడమర:** మున్సిపల్ రోడ్-45.0అ.లు, **ఉత్తరం:** మలిరెడ్డి విజయ రామిరెడ్డి & నాయుడుకు చెందిన సైటు-30.0అ.లు. సరిహద్దుల లోపల 145.2 చ.గ.లు లేదా 121.40 చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ స్థలం.

19	9791082	శ్రీమతి శ్రీ రామ్ నీరాజా శ్రీ వెంకటా రత్నాకర్ శ్రీరామ్	**రూ.1,15,26,949/-** (రూపాయలు ఒకకోటి పదిహేను లక్షల ఇరవైఆరువేల తొమ్మిది వందల నలభై తొమ్మిది మాత్రమే) **& 12-12-2022**	**రూ.90,00,000/-** (రూపాయలు తొంభై లక్షలు మాత్రమే)	**రూ.9,00,000/-** (రూపాయలు తొమ్మిది లక్షలు మాత్రమే)	భౌతికంగా	**రూ.1,65,85,303/-** (రూపాయలు ఒకకోటి అరవైఐదు లక్షల ఎనభైఐదువేల మూడువందల మూడు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.11750/2016 ఆధారంగా శ్రీమతి శ్రీరామ్ నీరజ వారి పేరునగల విద్యాధరపురం, విజయవాడ టౌన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్, విజయ వాడ జిల్లా రిజిస్ట్రార్, కృష్ణాజిల్లా పరిధిలోని ప్లాట్ నెం.105ఎ కలిగిన ఆర్.ఎస్.నెం.20/1 లోగల అన్ని ఈస్‌మెంట్ హక్కులతో పాటుగా నివాసిత సైట్ యొక్క 320.34 చ.గ.లు లేదా 267.84 చ.మీ.ల విస్తీర్ణపు మొత్తం భాగం మరియు ఈ క్రింది విధంగా సరిహద్దు చేయబడింది: **సరిహద్దులు: తూర్పు:** ఆర్.ఎస్.నెం. 19లో యాదనపూడి గోవర్ధనరావు ఆస్తి,**పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.104లో ఆస్తి, **దక్షిణం:** ప్లాట్ నెం.16లోని ఆస్తి.

వేలంలో, సాధారణంగా ప్రజలు తమ బిడ్(లు)ను వ్యక్తిగతంగా సమర్పించమని ఆహ్వానించబడతారు. ఈ అమ్మకానికి సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించాల్సిన అధికారి లేదా ఇతర వ్యక్తి, అయితే, విక్రయించిన స్థిరాస్తిలో ఏదైనా వాటా కోసం ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా బిడ్ చేయకూడదు, పొందకూడదు లేదా పొందేందుకు ప్రయత్నించకూడదు.
ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో నిర్దేశించిన నియమాలు మరియు దిగువ తదుపరి షరతుల ప్రాతిపదికన అమ్మకం ఉంటుంది :
గమనిక: ఆస్తుల ఇ-వేలం 12-03-2025న మ.2.00 గం.లు నుండి మ.3.00గం.ల మధ్య ప్రతి 5 నిమిషాల పరిమిత పొడిగింపుతో పోర్టల్: https://sarfaesi.auctiontiger.net ద్వారా చేపట్టబడును.

నియమ & నిబంధనలు :

1) ఇందు దిగువ షెడ్యూలులో ప్రత్యేకించి సూచించినవి క్రింది సంతకందారు యొక్క సమాచారం మేరకు గాంది, కానీ ఈ ప్రకటనలో ఏదైనా తప్పు, తప్పు ప్రకటన లేదా మినహాయింపుకు దిగువ సంతంకదారు వ్యక్తి బాధ్యత వహించదు. బిడ్ మొత్తంలో ఏవేని వివాదం ఏర్పడిన సందర్భంలో లేదా బిడ్డరుదారుగా, అధీకృత అధికారి నిర్ణయం ప్రాతిపదికన మరొకసారి స్థిరాస్తి వేలం పెట్టబడుతుంది. **2) స్థిరాస్తిని రిజర్వు ధరకు తక్కువకు విక్రయించబడదు. 3)** బిడ్ పెంపుదల మొత్తం: **రూ.10,000/- (రూపాయలు పది వేలు మాత్రమే). 4)** ఆస్తి కొనుగోలు కొరకు దాఖలుచేయబడిన బిడ్స్‌అన్నీ **"టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున **బ్రాంచ్ చిరునామా** వద్ద చెల్లుబడు నట్లుగా డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో పై పేర్కొన్నట్లుగా ధరావత్తు కలిగియుండవలెను. వేలం తరువాత గెలుపొందని బిడ్డరుదారులకు డిమాండ్ డ్రాఫ్టులు తిరిగి ఇచ్చి వేయబడుతాయి. ఎన్ఇఎఫ్టీ/ఆర్టీజిఎస్/ఐఎంపిఎస్ ద్వారా ధరావత్తు చెల్లింపుకు దయచేసి అధీకృత అధికారిని సంప్రదించండి. **5)** అత్యధిక బిడ్డరుదారును గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడును మరియు బిడ్‌కు చట్టబద్ధంగా అర్హుడైనాడని అతన్ని/ఆమెకు సమకూర్చ బడుతుంది మరియు బిడ్ మొత్తం రిజర్వు ధరకు తక్కువగా లేదని సమకూర్చబడుతుంది. ఇది అధీకృత అధికారి నిర్ణయిం మేరకు ఆఫర్ ధర స్పష్టతలేనట్లు భావించబడి రద్దు చేయబడుతుంది. **6)** కారణాలకు రికార్డు చేయబడిన, అధీకృత అధికారి నిర్ణయం మేరకు అమ్మకం నిలిపివేయబడవచ్చు/ వాయిదా వేయబడవచ్చును. **7) ముందస్తు అనుమతితో స్థిరాస్తి 05-03-2025న ఉ.11.00 గం.ల నుండి సా.5.00గం.ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. 8)** గెలుపొందిన బిడ్డరుదారుగా ప్రకటించబడిన వ్యక్తి, ప్రకటించబడిన తరువాత వెంటనే 24 గంటల్లోగా అధీకృత అధికారికి కొనుగోలుచేసిన సొమ్ము/ బిడ్ మొత్తానికి ఇరువై-ఐదు శాతం డిపాజిట్ చేయవలసి ఉంటుంది మరియు అట్టి డిపాజిట్ చేయుటలో విఫలం చెందినట్లైతే, తాజా వేలం/ ప్రైవేట్ ట్రీటి ద్వారా అమ్మకం పెట్టుటకు ఆస్తి జప్తు చేబయడుతుంది. **9)** పై విధంగా ప్రారంభ డిపాజిట్ చేసిన, కొనుగోలు చేసిన మొత్తాలు యొక్క మిగతా మొత్తాలను ఆస్తి అమ్మకం ఆమోదించబడిన తేదికి ముందు 15వ రోజున లేదా ముందుగా అధీకృత అధికారికి కొనుగోలుదారుచే చెల్లించవలసి ఉంటుంది లేదా 15వ రోజున ఆదివారం లేదా ఇతర సెలవుదినమైనచో, 15వ రోజన తరువాత మొదటి ఆఫీసు దినమున చెల్లించవలసి ఉంటుంది. **10)** పైన పేర్కొన్న కాలవ్యవధిలోగా ఏవేని చెల్లింపులు చేయుటలో డిఫాల్టిచెందిన సందర్భంలో, ఆస్తిని తాజా వేలం/ప్రైవేట్ ట్రీటి అమ్మకంకు పెట్టబడును. ధరావత్తుతోపాటు డిపాజిట్‌చేసిన మొత్తాలను **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**చే జప్తు చేయబడుతుంది మరియు డిఫాల్టి చెందిన కొనుగోలుదారుఆస్తికి అన్ని క్లెయింలు పోగొట్టుకుందురు. **11)** ఆస్తికి సంబంధించి **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తెలిసిన ఏవేని రుణభారాల వివరాలు: పై పట్టిక ప్రకారం ఉండును. ఆస్తి పన్ను, ఎలక్ట్రిసిటి బకాయిగల చట్టబద్ధమైన బాకీతోసహా ఆస్తిపైగల రుణభారాల గురించి ఆసక్తిగల బిడ్డరుదారు స్వంతగా స్వతంత్రంగా విచారణ చేసుసుకోవాల్సిందిగా సలహా ఇవ్వబడినది. **12) ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణకు విధానం కొరకు లేదా ఏవేని ఇతర వివరాలకు నిర్దిష్ట బిడ్డరుదారులు వీరిని సంప్రదించవచ్చు: సర్వీస్ ప్రొవైడర్, మెస్సర్స్ ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (వేలం టైగర్), చిరునామా: బి-705, వాల్ స్ట్రీట్ 2, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కళాశాల దగ్గర, ఎల్లిస్ బ్రిడ్జి, అహ్మదాబాద్ -380 006 గుజరాత్ (ఇండియా). మొబైల్: 8000023297 / 9173528727 &9265562818/ 9265562821/079-6813 6842/6869, ఇమెయిల్ ఐడి: support@auctiontiger.net & ramprasad@auctiontiger.net లేదా మనీష్ బన్సాల్, ఇమెయిల్ ఐడి: Manish.bansal@tatacapital.com, అధీకృత అధికారి మొబైల్ నెంబరు: 8588983696. వాట్సాప్ నెంబరు-9999078669 పై దయచేసి మీ ప్రశ్నను పంపండి. 13)** అత్యధిక ప్రకటించిన బిడ్ మొత్తంలో అత్యధిక బిడ్డరుదారుచే 1% టిడిఎస్ చెల్లించాలి. అవసరమైన చెల్లింపును యజమాని/ రుణగ్రహీతల పాన్‌లో అత్యధిక బిడ్డరుదారు డిపాజిట్‌చేయాలి మరియు చలాన్ కాపీని మా కంపెనీకి సమర్పించాలి. **14)** పై పేర్కొన్న వివరాలకు దయచేసి సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్: **https://surl.li/yqtzji** లో ఇవ్వబడిన దిగువ లింకును పరిశీలించవచ్చును. **15)** దయచేసి లింక్‌ను కూడాను దర్శించండి: **https://www.tatacapital.com/property-disposal.html**

దయచేసి గమనించండి : ఈ ఆస్తి యొక్క అమ్మకం/ వేలం కొరకు పేర్కొన్న వేలం పార్ట్‌నర్ కాకుండా ఎవరైనా బ్రోకర్/ ఏజెంట్‌ను టిసిహెచ్ఎఫ్ఎల్ నియమించలేదు. ఈ విషయంలో అన్ని ప్రశ్నలు & విచారణ కొరకు క్రింది సంతకందారు లేదా అధీకృత అధికారిని మాత్రమే ఆసక్తిగల పార్టీలు సంప్రదించాలి.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
తేది : 22-02-2025

సం/- అధీకృత అధికారి,
టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్మికులను తగ్గించే కుట్రలు తగవు

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ




ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

స్టీల్‌ప్లాంట్‌లో కార్మికులను తగ్గించే కుట్రలను యాజమాన్యం మానుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, ఎన్.రామారావు డిమాండ్ చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారానికి 1472వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎఐటియుసి నాయకులు, పలు విభాగాల ఉక్కు కార్మికులు కూర్చున్నారు. వారినుద్దేశించి నాయకులు మాట్లాడుతూ.. ఒకపక్క శాశ్వత ఉద్యోగులకు విఆర్ఎస్ పేరుతో బయటకు సాగనంపుతూ.. మరో పక్క కాంట్రాక్టు కార్మికులను తొలగించి స్టీల్ ప్లాంట్‌లో కార్మికులను తగ్గించే కుట్రలకు యాజమాన్యం తెగబడుతోందన్నారు. స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం, కేంద్ర ప్రభుత్వ చర్యలతో అన్ని విధాలుగా కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. ఇప్పుడు ఉన్న ఉపాధిని కూడా తొలగించే చర్యలు చేపట్టడం దారుణమన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అదానీ వివాదం వ్యక్తిగతమెలా అవుతుంది?

- ప్రశ్నించిన రాహుల్‌గాంధీ



రాయ్‌బరేలి : అదానీ గ్రూపు వివాదాన్ని వ్యక్తిగతంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొనడాన్ని కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ ఖండించారు. అది దేశానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు. అదానీ గ్రూపు వ్యవస్థాపకులు గౌతమ్ అదానీ అమెరికాలో 'అవినీతి, దొంగతనం' అభియోగాలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల అమెరికా పర్యటనలో అక్కడి మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ప్రధాని మోడీ స్పందిస్తూ.. అదానీ వివాదాన్ని వ్యక్తిగతంగా పేర్కొన్నారు. ఈ విషయాన్ని రాహుల్‌గాంధీ ప్రస్తావిస్తూ 'మోడీ నిజంగా భారతదేశ ప్రధానమంత్రి అయివుంటే, అదానీ వివాదంపై దర్యాప్తు చేస్తామని, అవసరమైతే అదానీని విచారణ కోసం అమెరికా పంపుతామని చెప్పేవారు' అని అన్నారు. తన నియోజకవర్గం రాయ్‌బరేలిలోని లాల్‌గంజ్ ప్రాంతంలో శుక్రవారం పర్యటించిన ఆయన అక్కడి యువకులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బిజెపి, ఆర్ఎస్ఎస్‌లు ప్రజలు ఇంగ్లీష్ నేర్చుకోకుండా అడ్డుపడుతున్నాయని, ఇంగ్లీష్ మాట్లాడకూడదని మోహన్ భగవత్ అంటున్నారని చెప్పారు.

బిబిసి వరల్డ్ సర్వీస్ ఇండియాకు రూ.3.44 కోట్ల జరిమానా

న్యూఢిల్లీ : ఫారెన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిందంటూ బిబిసి వరల్డ్ సర్వీస్ (డబ్ల్యుఎస్) ఇండియాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) శుక్రవారం రూ.3.44 కోట్లకు పైగా జరిమానా విధించింది. 2021 అక్టోబర్ 15 నుంచి సమ్మతించిన తేదీవరకూ రోజుకు రూ.5 వేల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. కంపెనీ డైరెక్టర్లు గైల్స్ ఆంటోనీ హంట్, ఇందు శేఖర్ సిన్హా, పాల్ మైకేల్ గిబ్బన్స్‌లకు ఒక్కొక్కరికీ కోటీ 14 లక్షల 82 వేల 950 చొప్పున జరిమానా విధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. 2023 ఆగస్టు 4న బిబిసి డబ్ల్యుఎస్ ఇండియా, దాని ముగ్గురు డైరెక్టర్లు, ఫైనాన్స్ హెడ్‌కు షోకాజ్ నోటీసు ఇచ్చిన తరువాత విచారణ ప్రారంభమైంది. 2019 సెప్టెంబర్ 18న ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ ప్రమోషన్ శాఖ డిజిటల్ మీడియా కోసం 26శాతం ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ పరిమితిని నిర్దేశిస్తూ ప్రెస్‌నోట్ జారీ చేసిందని, బిబిసి డబ్ల్యుఎస్ ఇండియా ఎఫ్‌డిఐ వంద శాతం కొనసాగించి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిందని పేర్కొంది.

గ్రూప్-2 వాయిదా కోరుతూ అప్పీల్

ప్రజాశక్తి-అమరావతి

ఈ నెల 23న జరగాల్సిన గ్రూప్-2 ప్రధాన పరీక్షను నిలుపుదలకు నిరాకరించిన సింగిల్ జడ్జి ఉత్తర్వులను పలువురు అభ్యర్థులు డివిజన్ బెంచ్ వద్ద అప్పీల్ చేశారు. గ్రూప్-2 ప్రధాన పరీక్షను నిలిపేయాలంటూ సింగిల్ జడ్జి వద్ద పిటిషన్ దాఖలు చేసిన ఎం పార్థసారథే ఈ అప్పీల్ పిటిషన్ వేశారు. 'గ్రూప్-2 పోస్టుల భర్తీ నిమిత్తం 2023లో ఎపిపిఎస్‌సి జారీ చేసిన నోటిఫికేషన్, సుప్రీంకోర్టు తీర్పునకు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులకు వ్యతిరేకంగా సింగిల్ జడ్జి ఆదేశాలు ఉన్నాయి. రిజర్వేషన్ రోస్టరును ఖాళీల ఆధారంగా నిర్ణయించారు. ఇది చట్ట వ్యతిరేకం. ఇది సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధం. ఈ నెల 23న జరగాల్సిన ప్రధాన పరీక్షను నిలుపుదల చేయాలి' అని అప్పీల్‌లో హైకోర్టును కోరారు.

త్వరితగతిన మరమ్మతు పనులు

- మంత్రి బిసి జనార్ధనరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గుంతల రహిత రోడ్ల కోసం చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రోడ్లు, భవనాలశాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి ఆదేశించారు. సచివాలయంలో ఈ అంశంపై శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంకు నిధులతో చేపట్టిన పనుల పురోగతిపై సమావేశంలో అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాబార్డు పథకం కింద మంజూరైన రోడ్లు పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. దాదాపు 90 శాతం మేరకు గుంతల రోడ్ల మరమ్మతు పనులు పూర్తయ్యాయని, ఈ నెలాఖరుకు 100 శాతం పూర్తవుతాయని మంత్రికి అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఇఎన్‌సి నయిముల్లా, ఎన్‌డిబి డిసిఇ నిర్మల, ఎండిఆర్ సిఇ వివేకానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు

- హోంమంత్రి అనిత

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో : మహిళలు, చిన్నారులపై దాడుల విషయంలో పోలీసులు కఠిన వైఖరి అవలంభించాలని హోంమంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు. సచివాలయంలో శుక్రవారం డిజిపి హరీష్‌కుమార్ గుప్తాతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. యాప్ మార్చి 8 నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి ఒకటి నుంచి 7 వరకు వారోత్సవాలు నిర్వహించాలని సూచించారు.

ఢిల్లీ రిమోట్ కంట్రోల్‌ను అంగీకరించం

- యుజిసి ముసాయిదా నిబంధనలపై ప్రతిపక్షాల ఆగ్రహం
- రాష్ట్రాల హక్కులు కేంద్రం హరిస్తోంది : పినరయి



సదస్సులో మాట్లాడుతున్న విజయన్

తిరువనంతపురం : యుజిసి ముసాయిదా నిబంధనలపై ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశాయి. ఈ నిబంధనలు ఉన్నత విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలను హరిస్తాయని ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'ఢిల్లీ రిమోట్ కంట్రోల్‌'ను అంగీకరించేది లేదని స్పష్టం చేశాయి. తెలంగాణ, తమిళనాడు, కేరళ, జార్ఖండ్ వంటి బిజెపియేతర పార్టీల పాలనలోని రాష్ట్రాలు గురువారం తిరువనంతపురంలో జాతీయ సదస్సు నిర్వహించాయి. ఇది యుజిసి ముసాయిదా నిబంధనలను వ్యతిరేకిస్తూ ప్రతిపక్షాలు నిర్వహించిన రెండో సదస్సు. ఈ నెల ఐదవ తేదీన బెంగళూరులో జరిగిన మొదటి సమావేశానికి హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు, కేరళ, జార్ఖండ్ సహా ఆరు రాష్ట్రాల ఉన్నత విద్యా శాఖ మంత్రులు హాజరయ్యారు. తిరువనంతపురం సదస్సుకు కేరళ ఆతిథ్యం ఇచ్చింది. దేశ సమాఖ్య మూలాలను దెబ్బతీస్తూ ఉన్నత విద్యలో రాష్ట్రాల హక్కులను హరించేలా కేంద్రం నిబంధనలు తీసుకొస్తున్న నేపథ్యంలో జాతీయ సదస్సు ప్రాధాన్యతను సంతరించుకున్నది. సదస్సును ఉద్దేశించి ప్రసంగించిన కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. ప్రభుత్వ విశ్వవిద్యాలయాల ఏర్పాటు, నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను ఈ సదస్సు పునరుద్ఘాటిస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి కేరళ ఉన్నత విద్యా మంత్రి డాక్టర్ ఆర్.బిందు, ఆర్థిక మంత్రి ఎన్.బాలగోపాల్, కేరళ ప్రతిపక్ష నేత విడి సతీశన్ (కాంగ్రెస్), తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఉన్నత విద్యా మంత్రులు డాక్టర్ ఎంసి సుధాకర్, డాక్టర్ గోవి చెజియన్ తదితరులు హాజరయ్యారు. యుజిసి నిబంధనలను కేరళలోని అధికార ఎల్‌డిఎఫ్‌తోపాటు ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా వ్యతిరేకిస్తోంది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జనవరి 6వ తేదీన ముసాయిదా నిబంధనలను ప్రవేశపెట్టారు. వీటిని ఉపసంహరించుకోవాలని కోరుతూ జనవరి 21న కేరళ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది. నిబంధనల ప్రభావంపై పత్రాన్ని రూపొందించేందుకు ప్రొఫెసర్ ప్రభాత్ పట్నాయక్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులతో రాష్ట్ర ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇచ్చిన నివేదికను కూడా సదస్సులో విడుదల చేశారు.

నిబంధనలు అమలు చేస్తే రాష్ట్ర చట్టాల కింద ఏర్పాటైన ప్రభుత్వ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల నియామకంలో రాష్ట్ర ప్రభుత్వాలకు ఎలాంటి ప్రమేయం లేకుండా పోతుందని విజయన్ తెలిపారు. సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాలకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను ఇవి హరిస్తాయని చెప్పారు. 'ఛాన్సలర్ నుండి ఛాన్సలర్ ఎవరో ఒకరిని ఎంపిక చేస్తే అది కల్పితంగా అధికారంలో ఉన్న వారి ఆదేశాల మేరకే జరుగుతుంది. పాలకులే గవర్నర్లను నియమిస్తారు. దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ గవర్నర్లే యూనివర్సిటీల ఛాన్సలర్లుగా ఉన్నారు' అని అన్నారు. బోధించాల్సిన సబ్జెక్టుల్లో డిగ్రీ లేకపోయినా అసిస్టెంట్ ప్రొఫెసర్లను నియమించడం ఉన్నత విద్యా రంగానికి హానికరమని చెప్పారు. ముసాయిదా నిబంధనలను ఉల్లంఘిస్తే చేపట్టబోయే చర్యలు తీవ్రం, అతిగా, అప్రజాస్వామికంగా ఉన్నాయని అంటూ వీటిని పునఃపరిశీలించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు.

[illegible] : భట్టి

ఉన్నత విద్యను కేంద్రీకృతం చేయడం వల్ల రాష్ట్రాలు తమ సొంత విశ్వవిద్యాలయాల్లోనే ప్రేక్షకులుగా మిగిలిపోతాయని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. 'విద్యను ఢిల్లీ నుండి రిమోట్ కంట్రోల్ ద్వారా నడపలేం. కేంద్రానికి సహకార ఫెడరలిజంపై విశ్వాసం ఉంటే ఆ సహకారానికి సంప్రదింపులు జరపలేదు. మేము నిధులు అడగడం లేదు. కేవలం మా హక్కులనే నొక్కి చెబుతున్నాం' అని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సదస్సును హైదరాబాద్‌లో నిర్వహిస్తామని భట్టి ప్రకటించారు.

పట్నాయక్ కమిటీ ఏం చెప్పిందంటే....

ముసాయిదా నిబంధనల్లో తీవ్రమైన రాజ్యాంగ అంశాలు ఉన్నాయని, అవి రాష్ట్రాల హక్కులపై దాడి చేస్తున్నాయని ప్రభాత్ పట్నాయక్ కమిటీ తన నివేదికలో తెలియజేసింది. ఈ కమిటీలో కేరళ ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ రాజన్ గురుక్కల్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్వీ వర్గీస్ తదితరులు సభ్యులు. రాజ్యాంగంలోని ఏడవ షెడ్యూల్ ప్రకారం ప్రభుత్వ యూనివర్సిటీల ఏర్పాటు, పర్యవేక్షణలో రాష్ట్రాలకు అధికారం ఉన్నదని నివేదిక తెలిపింది. యూనివర్సిటీలను సంప్రదించి ఉన్నత విద్యలో సమన్వయం, ప్రమాణాల రూపకల్పనకే యుజిసి పాత్రను పరిమితం చేసిందని వివరించింది. 'ప్రభుత్వ వర్సిటీలకు 80 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వాలే సమకూరుస్తాయి. అలాంటి రాష్ట్ర ప్రభుత్వాల ప్రమేయాన్ని ముసాయిదా నిబంధనలు తప్పించడమే కాకుండా వర్సిటీలు ప్రజాస్వామ్య బద్ధంగా పనిచేయకుండా అడ్డుకుంటాయి' అని తెలిపింది. 'ప్రైవేటు రంగానికి చెందిన వారిని వైస్ ఛాన్సలర్లుగా నియమిస్తే ఉన్నత విద్య మరింత వ్యాపారమయం అవుతుంది, దాని సమగ్రత దెబ్బతింటుంది, విద్యా సంబంధమైన స్వేచ్ఛ, విమర్శనాత్మక ఆలోచనలకు విఘాతం కలుగుతుందని పట్నాయక్ కమిటీ తన నివేదికలో హెచ్చరించింది.

ఆర్థిక సాయంపై నివేదికలు పరిశీలిస్తున్నాం

- ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన భారత్

న్యూఢిల్లీ : భారత్‌కు ఆర్థికసాయంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. ఈ నివేదికలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ శుక్రవారం మీడియాకు తెలిపారు. భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ జోక్యాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఆర్థికసాయంపై నివేదికలను సంబంధిత అధికారులు, విభాగం పరిశీలిస్తున్నాయని, ఈ దశలో బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం సరైన చర్య కాదని, తుది నివేదిక అనంతరం తగిన విధంగా స్పందిస్తామని తెలిపారు. 'ఓటర్ టర్నవుట్' కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్లను కేటాయించాలని గత బైడెన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ట్రంప్ గురువారం మరోసారి ప్రశ్నించిన సంగతి తెలిసిందే. 'బహుశా మరెవరినో గెలిపించేందుకు వారు ప్రయత్నించినట్లు వుంది.' అని ట్రంప్ మియామిలో జరిగిన ఎఫ్ఐఐ ప్రాధాన్యతా సదస్సులో వ్యాఖ్యానించారు.

రైతులతో నేడు కేంద్రం చర్చలు

- 14న జరిగిన చర్చలకు కొనసాగింపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రైతులతో కేంద్ర ప్రభుత్వం శనివారం చర్చలు జరపనుంది. ఈ సమావేశం గురించి కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ పూర్ణ చంద్ర కిషన్ రైతు నాయకులు జగ్జిత్ సింగ్ దల్లెవాల్, సర్వాన్ సింగ్ పాంధర్‌లకు లేఖ పంపారు. 'ఫిబ్రవరి 14న చండీగఢ్‌లో ఎస్‌కెఎం (నాన్-పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నాయకులతో జరిగిన మునుపటి సమావేశానికి కొనసాగింపుగా ఉంది' అని లేఖలో పేర్కొన్నారు. 'రైతు సంఘాల డిమాండ్లకు సంబంధించి ఫిబ్రవరి 22న చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో కేంద్ర ప్రభుత్వం, పంజాబ్ ప్రభుత్వ మంత్రులతో సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి మిమ్మల్ని (రైతు నేతలు) సాదరంగా ఆహ్వానిస్తున్నాం' అని లేఖలో పేర్కొన్నారు. శంభు, ఖనౌరి సరిహద్దు పాయింట్ల వద్ద ఆందోళనకు నాయకత్వం వహించిన రెండు వేదికల రైతు ప్రతినిధులతో ఈ నెల 14న జరిగిన సమావేశానికి కొనసాగింపుగా చండీగఢ్‌లో శనివారం చర్చలు జరుగుతాయని, దీనిలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర బృందానికి నాయకత్వం వహిస్తారని, తాను కూడా పాల్గొంటానని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. రైతు సంఘం నేత దల్లేవాల్ మాత్రం ఎంఎస్‌పి పంజాబ్‌కు మాత్రమే కాదని, దేశం మొత్తం రైతులకు కావాలని అన్నారు. ఈ నెలలో కేంద్ర మంత్రులు, నిరసన తెలుపుతున్న రైతుల మధ్య నాలుగు రౌండ్ల సమావేశాలు జరిగినా, చర్చలు అసంపూర్తిగా మిగిలిపోయాయి.

పండించిన పంటలకు చట్టపరమైన హామీతో పాటు, రైతుల రుణమాఫీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలని, విద్యుత్ ఛార్జీల పెంపుదల ఉండకూడదని, పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలని, 2021 లఖింపూర్ ఖేరీ హింస బాధితులకు 'న్యాయం' చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించడం, రైతు ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

పరాన్నజీవులనటం సరికాదు

- నిరాశ్రయులపై అలాంటి వ్యాఖ్యలు అన్యాయం
- జస్టిస్ గవాయ్ వ్యాఖ్యలపై మాజీ బ్యూరోక్రాట్ల అభ్యంతరం
- బహిరంగ లేఖ విడుదల

న్యూఢిల్లీ : ఉచితాల విషయంలో నిరాశ్రయులనుద్దేశిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై మాజీ బ్యూరోక్రాట్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. వారిని పరాన్నజీవులుగా పిలవటాన్ని తప్పుబట్టారు. ఈమేరకు రిటైర్డ్ సివిల్ సర్వెంట్లు, దౌత్యవేత్తలు ఆయనకు బహిరంగ లేఖను రాశారు. పిటిషన్ విచారణ సందర్భంగా ఈనెల 12న జస్టిస్ గవాయ్ చేసిన వ్యాఖ్యలను వారు లేవనెత్తారు. "ఇలా అంటున్నందుకు క్షమించాలి, వీరిని ప్రధాన స్రవంతి సమాజంలో భాగం చేయకుండా, ఒక తరగతి పరాన్నజీవులను మనం తయారు చేయటం లేదా?" అని గవాయ్.. పిటిషన్ విచారణ సందర్భంగా వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. నిరాశ్రయుల విషయంలో ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ మాజీ బ్యూరోక్రాట్లు తమ బహిరంగ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. "ప్రభుత్వ విధుల వైఫల్యం కారణంగా పేదరికంలోకి నెట్టివేయబడినవారే నిరాశ్రయులు. ఈ విధులలో తగిన ఇళ్లు, పని, గృహ, లైంగిక వేధింపుల నుంచి రక్షణర, సామాజిక భద్రత, ఆహారం, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ, ప్రత్యేకించి పిల్లల కోసం సురక్షింత, సంతోషకర పరిస్థితుల్లో విద్యాహక్కు ఉన్నాయి. అసంఘటిత కార్మికుల్లో నిరాశ్రయులైన మహిళలు, పురుషులు 'అత్యంత అభద్రత' ఉన్నారు. వారు ప్రతిరోజూ తక్కువ మొత్తానికే పని చేస్తున్నారు" అని మాజీ బ్యూరోక్రాట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

దేశంలోని సంపన్నులకు ఆదాయ పన్ను మినహాయింపులు, పెద్ద కంపెనీలకు రుణ మాఫీలు, ట్యాక్స్ హాలీడేస్‌లను ఉచితాలుగా పరిగణించకుండా.. మన పౌరులకు ఇండ్లు, సామాజిక భద్రత, పని భద్రత, ఆరోగ్య సంరక్షణపై ప్రజా ధనాన్ని ఖర్చు చేయటాన్ని ఉచితాలుగా పరిగణించటం ఆశ్చర్యకరమని వారు వివరించారు. దేంలోని నిరాశ్రయులు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 1కు కట్టుబడి ప్రభుత్వాలు తమ బాధ్యతలు నిర్వర్తించాలేనీ, నిరాశ్రయులకు నైట్ షెల్టర్లు కల్పించాలన్న సుప్రీంకోర్టు గత తీర్పును ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

సంక్షోభాల్లో వున్న భాగస్వామ్య దేశాలకు
సహాయం సౌదీ సంప్రదాయం

- మీడియా ఎడిటర్లు, వ్యాఖ్యాతలు

రియాద్ : యుద్ధాలు, సంక్షోభాల్లో చిక్కుకున్న తమ భాగస్వామ్య దేశాలకు సహాయం చేయడం సౌదీ అరేబియా సంప్రదాయమని ఆ దేశానికి చెందిన మీడియా ఎడిటర్లు, వ్యాఖ్యాతలు తెలిపారు. యూరోప్, పశ్చిమాసియాలో చెలరేగుతున్న వివాదాలను పరిష్కరించడానికి సౌదీ అరేబియా తటస్థ వేదికగా నిలవడం అకస్మాత్తుగా జరగలేదని తెలిపారు. రియాద్‌లో జరుగుతున్న సౌదీ మీడియా ఫోరంలో ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో యుద్ధం నివారించడానికి అమెరికా - రష్యా చర్చలకు, మినీ-అరబ్ శిఖరాగ్ర సమావేశానికి ఆతిధ్యం ఇవ్వడంలో సౌదీ అరేబియా పాత్ర అరబ్‌దేశాల ప్రయోజనాలు రక్షించడంలోనూ, ఈ ప్రాంతం స్థిరత్వాన్ని కాపాడుకునే లక్ష్యంతో ఉంటుందని అన్నారు. '2011 తరువాత సిరియన్లు వివిధ దేశాలకు శరణార్ధులుగా వెళ్లినప్పుడు వారిపై అనేక ఆంక్షలు విధించారు. సౌదీ అరేబియాలో ఆశ్రయం పొందిన సిరియన్లపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. వారు కోరుకున్నచోట పనిచేయడానికి,



నివసించడానికి అనుమతి ఇచ్చారు. ఈ స్ఫూర్తితోనే కింగ్ సల్మాన్ హ్యుమానిటేరియన్ అండ్ రిలీఫ్ సెంటర్ ఏర్పాటైంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సహాయ సంస్థల్లో ఒకటిగా ఎదిగింది' అని సౌదీ అరేబియా దౌత్య చరిత్రకారులు, వ్యాఖ్యాత జస్సర్ అల్ జస్సర్ తెలిపారు. 2011లో ట్యూనిషియాలో తిరుగుబాటు కారణంగా పదవీచ్యుతుడైన అధ్యక్షుడు జైన్ ఎల్ అబిదిన్ బెన్ అలీకి సౌదీ అరేబియా ఆశ్రయం కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. గతంలో పాకిస్తాన్ మాజీ అధ్యక్షులు ముషారఫ్‌కు, మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు కూడా సౌదీ అరేబియా ఆశ్రయం కల్పించిందని తెలిపారు. బాధిత భాగస్వామ్య దేశాల కోసం సౌదీ అరేబియా తన శక్తి మేరకు చర్చల కోసం అవకాశాలను కల్పిస్తుందని ఓకాజ్ వార్తాపత్రిక ఎడిటర్ ఇన్ చీఫ్ జమీల్ అల్ ధియాబి తెలిపారు. మరో సీనియర్ జర్నలిస్టు, వ్యాఖ్యాత మిషారీ అల్ దైదీ మాట్లాడుతూ 'సద్దాం హుస్సేన్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో ఇరాక్ తన సైన్యాన్ని కువైట్‌లోకి పంపినప్పుడు, కువైట్ అధ్యక్షుడు, వారి కుటుంబం కోసం సౌదీ అరేబియా తన సరిహద్దులను తెరిచిందని' గుర్తు చేశారు. గాజాలోని పాలస్తీనా జనాభాను ఇతర అరబ్ దేశాలకు తరలించాలనే ట్రంప్ ప్రతిపాదనను మొదటగా వ్యతిరేకించిన దేశం సౌదీ అరేబియా అని తెలిపారు. ఇజ్రాయిల్‌తో సౌదీ అరేబియాకు ఎలాంటి వివాదం లేదని, కానీ పాలస్తీనా అరబ్ ముస్లిం దేశం అనే వైఖరిపై స్పష్టంగా ఉన్నామని చెప్పారు. ఇజ్రాయిల్ - పాలస్తీనా మధ్య సంక్షోభాన్ని నివారించడానికి రెండు దేశాల ఏర్పాటే పరిష్కారమే మార్గమని మరోసారి స్పష్టం చేశారు.



మీ కోసం

కూరల్లో, పులుసుల్లో, ఉప్పు, కారం ఎక్కువైనప్పుడు రెండు చెంచాలు వేయించిన శనగపిండిని కలిపితే కూర రుచికరంగా ఉంటుంది.

జీవన సౌరభం

ప్రశ్నించనిదే సమాధానం దొరకదు. ప్రయత్నించనిదే విజయమూ దక్కదు.


కోతుల బాధ



కొండపురం అనే ఊరి చుట్టూ పెద్ద పెద్ద కొండలు, అడవులు ఉన్నాయి. ఆ ఊరిలో కోతుల సమస్య ఎక్కువగా ఉంది. కోతులు ఇంట్లోకి వచ్చి వస్తువులు ఎత్తుకెళ్లేవి. చిన్న పిల్లలపై దాడి చేసేవి. ఊళ్లో అందరూ కలిసి దూరంగా తరిమికొట్టినా రెండు రోజులకు మళ్ళీ వచ్చేవి. కోతుల బాధ ఎలా పోగొట్టుకోవాలో తెలియక పంచాయతీ ముందు ప్రజలందరూ సమావేశం అయ్యారు. 'కోతులకు హాని కలగకుండా ఊరి నుండి వెళ్లగొట్టిన వారికి పది వేల రూపాయలు ఇస్తామ'ని సర్పంచ్ చెప్పారు. కొంతమంది యువకులు ముందుకు వచ్చారు. వారు పది బుట్టల్లో మామిడి పండ్లు తెచ్చారు. ఊరి పక్కన ఒక పెద్ద గొయ్యి తవ్వారు. గొయ్యి మీద మామిడి పండ్లను ఒక తాడుకి కట్టి వేలడదీసారు. కోతులు మామిడి పండ్ల కోసం వచ్చి, గోతిలో పడ్డాయి. కోతులకు చాలా భయం వేసింది. కిచకిచమని గోలగోలగా అరిచాయి. అలా పడిన కోతులను కుర్రాళ్లంతా వ్యాన్ తెచ్చి ఓ వల లాంటి దాంట్లో ఎక్కించారు. ఆ తరువాత దూరంగా ఉన్న అడవిలో వదిలిపెట్టారు. ఆ రోజుతో ఊరికి కోతుల బాధ తప్పింది. ఊరి ప్రజలు యువకులను మెచ్చుకున్నారు. బహుమతిగా వచ్చిన పదివేల రూపాయలను కుర్రాళ్లు ఊరి కోసం ఖర్చు పెట్టారు.



- భూంపల్లి సుశాంత్,
7వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,
అనంత సాగర్, సిద్దిపేట జిల్లా.



లెక్క తేల్చండి


పిల్లలూ, ఇక్కడున్న పట్టికలో రకరకాల బొమ్మలున్నాయి. వాటిని అంకెలుగా గుర్తించి గణించాము. చివరి లైన్లో ఉన్న బొమ్మల అంకెల ఆధారంగా జవాబు రాబట్టండి.

జవాబు : 60



నిమ్మకంటి శ్రీనిధి,
6వ తరగతి,
సైబరేజ్ హై స్కూలు,
మేడ్చల్, మల్కాజిగిరి.

నేను గీసిన బొమ్మ



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

తార్కిక ఆలోచన ప్రగతికి నిచ్చెన

ప్రకృతిలోని నిగూఢ సహజ రహస్యాలు, సూత్రాలు, నియమాలు ఒక క్రమానుగత పద్ధతిలో పరిశోధించి తెలియజేయడం, ఆ సూత్రాలు, నియమాలు, పద్ధతుల సహకారంతో మానవ జీవితాన్ని మెరుగుపర్చటం సైన్స్‌కున్న లక్షణం. ఏ పని మొదలు పెట్టినా.. ఒక్క నిముషం ఆలోచిస్తే అందులోని మంచీచెడులు గ్రహించొచ్చు. తార్కిక ఆలోచనే ప్రగతికి నిచ్చెనలా పనిచేస్తుంది.



నేడు ప్రపంచ ఆలోచనా దినోత్సవం

చెట్టుపై నుంచి యాపిల్ పండు భూమిపైనే ఎందుకు పడుతుంది. ఆకాశం వైపు ఎందుకు వెళ్లదు అని ఆనాడు చిన్నారి న్యూటన్ ఆలోచించటం వల్లే భూమికి గురుత్వాకర్షణ శక్తి ఉందని తెలుసుకోగలిగాం. శాస్త్రవేత్త థామస్ ఆల్వా ఎడిషన్ 1100 సార్లు చేసిన ఆలోచనల ఫలితం ఒక బల్బు వెలుగుకు ఊపిరిపోసింది. ఐన్‌స్టీన్, అరిస్టాటిల్ వంటి వందల మందిలో వందల ఏళ్ల కిందటే పుట్టిన ఆలోచనలతో పరిశోధనలు చేపట్టి భూమి, ఆకాశాల పుట్టు పూర్వోత్తరాలను తెలుసుకున్నాం. రాకెట్, కృత్రిమ ఉపగ్రహాల రూపకల్పన కొన్ని లక్షల ఆలోచనల సమాహారంతో తాజాగా పుట్టిందే కృత్రిమ మేథ (ఎఐ, ఎంఐ) సాంకేతిక విప్లవం. ఈ సాంకేతిక విప్లవాలోచనలు ముమ్మందు ఎంతటి ఫలితాలను చూపించబోతోందో ఈ తరానికి అప్పుడే అర్థమైంది. మంచి ఆలోచనలుండాలంటే తర్కం, విజ్ఞానం, నైతికత, ధైర్యం కలిసివుండాలి. అవి ఒకసారి ఏర్పడితే, మన వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా సమాజానికి కూడా మేలు చేసేలా మారతాయి.

ఈ చరాచర జగత్తులో మనిషి జీవితం ఉన్నతమైంది. ఏదోలా బతికాంలే అని కాకుండా దానికొక సార్థకత ఉండేలా చూసుకోవాలి. జంతువులు, మనుషులకు మధ్య ఉండే విచక్షణే అది. జంతువులు బతకటానికి ఆహారాన్ని తీసుకుంటాయి. అదే మనిషి తనకోసమే కాకుండా భవిష్యత్తు తరాలకు సరిపడేలా సంపాదించాలనే ఆశతో ముందుకు సాగుతున్నాడు. మిగతా జంతువులతో పోలిస్తే మనిషిలో ఎక్కువగా స్వార్థం ఉంటోంది. అందుకే 'పుట్టినవాడు గిట్టకమానడు' అన్న వేమన పద్యం సారంతో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో సమాజానికి మేలు చేయకపోయినా ఫర్వాలేదు. కీడుమాత్రం చేయకుండా ఉండటం ఉత్తమం. మనిషిగా పుట్టినందుకు నలుగురికి ఉపయోగపడాలే తప్ప నలుగురితో చెడ్డవాడిగా అనిపించుకోకమానదు.

ఉదయం లేచిన వద్ద నుంచి రాత్రి పడుకునే వరకూ ప్రతి ఒక్కరూ ఉరుకులు, పరుగుల జీవితాన్ని గడిపేస్తుంటారు. వృత్తి, ఉద్యోగం, ఉపాధి ఇలా వివిధ వ్యాపకాలతో గడిపేస్తుంటారు. మనం ఏ రంగంలో ఉన్నా అందులో రాణించాలంటే కొన్ని నైపుణ్యాలు, మెళకువలు అవసరం. ఏదో గుడ్డెద్దు చేలో పడ్డట్టు చందంగా ఒక ప్రణాళిక లేకుండా గానుగెద్దు కార్యక్రమంలా చేస్తే ఈ పనీ పూర్తికాదు. ఎంచుకున్న రంగంలో నిపుణత సాధించలేము. అందుకే ప్రతి ఒక్కరూ మంచిగా ఆలోచించి ఏ పని చేసినా అందులో నిపుణత సాధించాలి.

క్షణికావేశంలో యువత

చదువు, ఉద్యోగం, వ్యాపారం, పెళ్లి ఇలా ఏదైనా కొత్త పని ప్రారంభించే ముందు సవాలక్ష ఆలోచనలు చేస్తుంటాం. అందులో మనకు నచ్చింది ఎంపిక చేసుకుని ఆచరించి ముందుకు సాగుతుంటాం. ఇలా సరికొత్త ఆలోచనలతో ఎందరో శిఖరాగ్రాన నిలిచిన వారూ ఉన్నారు. కొందరి ఆలోచనలు సాంకేతిక విప్లవానికి నాంది పలికాయి. ఇంకొందరివి సామాజిక బాధ్యతలను గుర్తుచేశాయి. ఎలాంటి ఆలోచన లేకుండా అనేకమంది క్షణికావేశంలో ఎన్నో తప్పిదాలకు పాల్పడుతున్న వారు కూడా ఉంటున్నారు. నేటి ఆధునిక కాలంలో యువత తమ చెడు ఆలోచనలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ప్రేమలు, లివింగ్‌లైఫ్‌ల పేరుతో తమ చెడు ఆలోచనలతో జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. చెడు స్నేహాల మూలంగా విపరీతమైన ఆలోచనలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు సైతం పాల్పడుతున్నారు. చదువులో వెనుకబడ్డామనీ, ప్రేమలో విఫలమయ్యామనీ, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామనీ, అనారోగ్యంతో ఉన్నామని ఇంకొందరు క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడుతూ తమ బంగారు జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నారు.

మంచి ఆలోచనలు రావటానికి మన మెదడుకు మేత పెట్టాలి. దానిపై ఒత్తిడి తగ్గించాలి. దానికోసం మనం కొంత శ్రమను సైతం చేయాల్సి వుంటుంది. మనం చేసే పని మంచిదా? కాదా? అనే విచక్షణ కూడా పాటించాలి. ఆలోచనలు మన శక్తిని పెంచి, సరైన నిర్ణయాలు తీసుకోవటానికి దోహదపడతాయి.

స్పష్టత ముఖ్యం : ఏ పనిచేసినా దానికి సంబంధించిన విషయాలపై స్పష్టత ముఖ్యం. ఆలోచనలు స్పష్టంగా ఉండాలి. అస్పష్టంగా ఉంటే ఏ పనీ పూర్తిచేయలేము. అదే స్పష్టతతో ఉంటే సమస్యను అర్థం చేసుకుని పరిష్కారం చేయొచ్చు. అనవసర భావోద్వేగాలను పక్కనపెట్టి వాస్తవాలను గుర్తించొచ్చు.

తర్కబద్ధత : ఏ నిజం, ఏది అబద్ధం అనేది ధృవీకరించుకోవాలి. సైన్స్‌పరంగా నిజమైన వాటినే నమ్మాలి. అసంబద్ధంగా ఉన్న అభూత కల్పనలను నమ్మొద్దు. నిరూపణ అయిన వాటినే నమ్మాలి. ఒక్కో అంశాన్ని విశ్లేషిస్తూ వాటి సంబంధాన్ని అర్థం చేసుకోవాలి. తర్కపూర్వకంగా ఆలోచించటం వల్ల తప్పిదాలు తక్కువగా ఉంటాయి.

విశాల దృక్పథం : ఒకే కోణం నుంచి కాకుండా వివిధ కోణాల్లో ఆలోచించాలి. ఇతరుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవటం అవసరం.

దృఢ సంకల్పం : మంచి ఆలోచన ఉన్నా, దాన్ని అమలు చేయాలనే సంకల్పం లేకుంటే అది పనికిరాదు. సంకల్పశక్తి వల్ల ఆలోచన కేవలం ఊహగా మిగిలిపోకుండా చర్యలోకి వస్తుంది.

ప్రామాణికత : ఏదైనా ఆలోచన నిజమైనదా? లేదా? అనేది పరిశీలించాలి. సోషల్‌మీడియా, అపోహల వల్ల తప్పుదారి పడకుండా, నిజమైన సమాచారం ఆధారంగా ఆలోచించాలి.

ప్రశాంతంగా ఉండటం : నిత్యం ఉరుకులు, పరుగులతో ఉండకుండా కొద్దిసేపైనా ప్రశాంతంగా గడపాలి. హడావిడి, ఒత్తిడితో తీసుకునే నిర్ణయాలు చాలాసార్లు తప్పుగా ఉంటాయి. కొద్దిసేపు కళ్ళు మూసుకుని ఉండటం, ఇష్టమైన సంగీతం లేదా పాటలు వినడం, మానసిక ఆనందానికి సినిమాలు చూడటం, కొద్దిసేపు ధ్యానం చేయటం వంటివి కూడా ప్రశాంతంగా ఉండటానికి దోహదపడతాయి. మంచి ఆలోచనలు కూడా వస్తాయి.

మానవతా దృక్పథం : ఎంత మన గురించి, మన కుటుంబాల గురించే కాకుండా చుట్టుపక్కల వారు, సమాజం గురించి కూడా మంచిగా ఆలోచించాలి. సాధ్యమైనవంతవరకూ మంచి చేయటానికి ప్రయత్నించాలి. మంచిగా ఆలోచనలు మంచి విలువలకు దోహదపడాలి. స్వార్థాన్ని అధిగమించి, సమాజ హితం కోసం ఆలోచించటం ఉత్తమమైన లక్షణం.

మూఢ నమ్మకాలు వద్దు : చిన్నప్పటి నుంచి మన మనసులో పెద్దవారు నాటిన ఆలోచనలే కొనసాగిస్తుంటాం. అందులో చెడు ఆలోచనలు, మూఢనమ్మకాలు సైతం ఉండొచ్చు. అందుకే చిన్నతనం నుంచే పిల్లలకు చక్కటి భావాలు ఉన్న ఆలోచనలు కల్గించాలి. యుక్త వయస్సు వచ్చే సరికి మంచి ఆలోచనలు కల్గివుంటారు. బాల్య దశనుంచే వైజ్ఞానిక ప్రదర్శనల వైపు తమ ఆలోచనలను మళ్లించాలి.



- టి.ప్రమోద్‌కుమార్,
వ్యక్తిత్వ వికాస నిపుణులు,
డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్,
శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం,
చరవాణి : 8074651414



24న 'కొల్లగొట్టినాదిరో' పాట విడుదల

పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం నుండి తాజాగా సెకండ్ సింగిల్ 'కొల్లగొట్టినాదిరో' ప్రోమో విడుదలైంది. ఫిబ్రవరి 24న ఈ పాట విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా శుక్రవారం సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్‌పై నైట్ ఎఫెక్ట్స్‌లో ఈ పాటని చిత్రీకరించినట్లు తెలుస్తోంది. ప్రోమోలో అనసూయ భరద్వాజ్, పూజిత పొన్నాడ కూడా కనిపిస్తున్నారు. ఈ పాటను చంద్రబోస్ రాశారు. ఎం.ఎం. కీరవాణి స్వరపర్చారు. మంగ్లీ, రాహుల్ సిప్లిగంజ్, రమ్య బెహరా, యామిని ఘంటసాల గానం చేశారు. ఎ.ఎం. రత్నం సమర్పణలో ఆయన సోదరుడు దయాకరరావు ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఇది విడుదల కాబోతోంది. తొలి భాగాన్ని మార్చి 28న విడుదల చేయబోతున్నారు. ఈ సినిమాకు కొంత భాగం క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. మిగిలిన భాగం ఎ.ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ పూర్తిచేశారు. నాలుగు రోజుల ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ ఒకటి ఇంకా చిత్రీకరించాల్సి ఉందని, మిగిలిన భాగానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ మొత్తం జరుగుతోందని తెలుస్తోంది. ఈ సినిమాలో ఇతర ప్రధాన పాత్రలను బాబీ డియోల్, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నోరా ఫతేహి తదితరులు పోషించారు.

పాత్రలు కనిపించకుండా 'రా రాజా'



ఆర్టిస్టుల్ని చూపించకుండా కేవలం కథ, కథనాల మీదే నడిచే సినిమా 'రా రాజా'. మొహాలు చూపించకుండా ప్రయోగాత్మకంగా తెరకెక్కుతోన్న సినిమా ఇది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ తెరకెక్కించిన ఈ చిత్రం నుండి తాజాగా ట్రైలర్‌ని, రిలీజ్ డేట్ పోస్టర్‌ను విడుదలచేశారు. ట్రైలర్ విడుదల చేసిన తమ్మారెడ్డి భరద్వాజ ఈ చిత్రం గురించి పలు విషయాలు ముచ్చటించారు. 'ఈ చిత్రంలో ఒక్క మొహం కూడా కనిపించదు. కథే ముందుకు వెళుతుంటుంది. ఇది చాలా పెద్ద ప్రయోగం. ఇది కనుక సక్సెస్ అయితే ఇండస్ట్రీ మొత్తం మారిపోతుంది. ట్రైలర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. మార్చి 7న ఈ చిత్రం రాబోతోంద'ని అన్నారు.



సరికొత్త లుక్‌లో ఎన్టీఆర్

వరుస సినిమాలతో ఎన్టీఆర్ బిజీగా ఉన్నారు. ఆయన నటించిన ఆర్‌ఆర్‌ఆర్, దేవర వంటి సినిమాలు విజయాన్ని సాధించాయి. దర్శకుడు ప్రశాంత్‌నీల్‌తో కలిసి ఆయన 'ఎన్టీఆర్ నీల్' (వర్కింగ్ టైటిల్) అనే పాన్ ఇండియా మూవీలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌పై కళ్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ గురువారంనాడు హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ ప్రకటించి, లొకేషన్‌లోని ఓ ఫొటోని షేర్ చేసింది. 'మూడువేలమంది జూనియర్ ఆర్టిస్టులతో ఓ భారీ యాక్షన్ ఎపిసోడ్ చిత్రీకరణతో షూటింగ్ ప్రారంభించాం. ఆ తర్వాత షెడ్యూల్ నుంచి ఎన్టీఆర్ షూటింగ్‌లో పాల్గొంటారు. ఇప్పటివరకూ చూడని మాస్ లుక్‌లో ఎన్టీఆర్‌ను ప్రశాంత్‌నీల్ చూపించనున్నారు' అని పేర్కొంది.

గంగూలీ బయోపిక్‌లో రాజ్‌కుమార్ రావ్



టీమిండియా మాజీ కెప్టెన్, బిసిసిఐ మాజీ అధ్యక్షులు సౌరబ్ గంగూలీ బయోపిక్ త్వరలో వెండితెరపైకి రానుంది. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ప్రకటించారు. తన పాత్రలో కనిపించనున్న నటుడు ఎవరో కూడా ఆయన రివీల్ చేశారు. ఈ ప్రాజెక్టు గురించి మీడియాతో మాట్లాడిన గంగూలీ పలు విషయాలను పంచుకున్నారు. బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్‌రావ్ నటిస్తున్నారని తెలిపారు. ఆయన షెడ్యూల్స్ బిజీగా ఉండటం వల్ల సరైన తేదీలు ఇంకా సెట్ కాలేదన్నారు. ఈ సినిమా థియేటర్లలోకి రావాలంటే మరో ఏడాది పడుతుందని వివరించారు. గంగూలి బయోపిక్ గురించి చాలారోజులుగా ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. అభిమానులు కూడా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. టీమిండియా మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్లలో సౌరభ్ గంగూలీ పేరు తప్పక చరిత్రలో ఉంటుంది. ఇండియా తరఫున 113 టెస్టులు, 311 వన్డేలలో రాణించిన ఆయన అన్ని విభాగాల్లో కలిపి 18,575 రన్స్‌చేశారు. ఆయన కెరీర్‌లో ఎన్నో ఒడిదుడుకులు ఉన్నాయి. ఇప్పుడు వాటిని వెండితెరపై ప్రముఖ దర్శకుడు విక్రమాదిత్య మోత్వాని చూపించనున్నారు.

'దండోరా' ఫస్ట్ గ్లింప్స్



'కలర్ ఫోటో', 'బెదురులంక 2012' చిత్రాలను నిర్మించిన లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. ఈ సినిమా నుంచి ఫస్ట్ బీట్ పేరుతో వీడియో గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే చక్కటి హాస్యం, హృదయా న్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. శివాజీతో పాటు నవదీప్, నందు, రవికృష్ణ, తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని నిర్మాత రవీంద్ర బెనర్జీ ముప్పానేని తెలిపారు.

చరిత్ర సృష్టించిన కేరళ

- 68ఏళ్ల రంజీట్రోఫీ చరిత్రలో తొలిసారి ఫైనల్‌కు
- 26న టైటిల్‌కై విదర్భతో ఢీ



అహ్మదాబాద్: రంజీ ట్రోఫీ ఫైనల్‌కు చేరి కేరళ జట్టు చరిత్ర సృష్టించింది. నరేంద్ర మోడీ స్టేడియంలో ఉత్కంఠభరితంగా సాగిన సెమీస్‌లో కేరళజట్టు గుజరాత్‌పై రెండు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యతను సంపాదించింది. కేరళ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 457పరుగులు చేయగా.. ఆ స్కోర్‌ను అధిగమించే క్రమంలో ఓవర్‌నైట్ స్కోర్ 7వికెట్ల నష్టానికి 429పరుగులతో ఐదో, చివరి రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన గుజరాత్ జట్టును 455పరుగులకు ఆలౌట్ చేయడంలో కేరళ బౌలర్లు ప్రదర్శించిన తీరు అమోఘం. చివరి మూడు వికెట్లను కేరళ బౌలర్ సర్వటే పడగొట్టాడు. దీంతో 68ఏళ్ల రంజీట్రోఫీ చరిత్రలో తొలిసారి కేరళ ఫైనల్‌కు చేరింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కేరళ జట్టు ఆట నిలిచే సమయానికి 4 వికెట్ల నష్టానికి 114పరుగులు చేసింది. దీంతో ఇరుజట్ల మధ్య జరిగిన ఈ సెమీస్ మ్యాచ్ డ్రా అయ్యింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మహ్మద్ అజారుద్దీన్‌కు దక్కింది. క్వార్టర్‌ఫైనల్లోనూ కేరళ జట్టు జమ్ము-కాశ్మీర్‌పై ఒక్క పరుగు ఆధిక్యతతో సెమీస్‌కు చేరింది.

ఇక నాగపూర్ వేదికగా జరిగిన మరో సెమీఫైనల్లో విదర్భ నిర్దేశించిన 406పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ముంబయి జట్టు 325పరుగులకు ఆలౌటైంది. దీంతో 80 పరుగుల తేడాతో విదర్భ విజయం సాధించి ఫైనల్‌కు చేరింది. చివరిరోజు ఆటలో భాగంగా ముంబయి జట్టులో శార్దూల్ ఠాకూర్(66) అర్థ సెంచరీకి తోడు శామ్స్ ములాని(46), తనుష్ కొటియన్(26), మోహిత్ అవస్థి(34), రోస్టన్ దాస్(23నాటౌట్) బ్యాటింగ్‌లో రాణించినా విజయాన్నందించలేక పోయారు. విదర్భ బౌలర్ హర్ష్ దూబె ఐదు వికెట్లతో రాణించాడు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ యశ్ రాథోడ్‌కు దక్కింది. ఫిబ్రవరి 26న కేరళ, విదర్భ మధ్య రంజీట్రోఫీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

స్కోర్లు...

కేరళ : 457, 114/4, గుజరాత్ : 455
విదర్భ : 383, 292, ముంబయి : 270, 325

రికెల్టన్ సెంచరీ

- బవుమా, డస్సెన్, మార్‌క్రమ్ అర్ధసెంచరీలు
- ఆఫ్ఘనిస్తాన్‌పై దక్షిణాఫ్రికా గెలుపు



కరాచీ: ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో టి20 ప్రపంచకప్ రన్నరప్ దక్షిణాఫ్రికా జట్టు బోణీ కొట్టింది. నేషనల్ స్టేడియంలో ఆఫ్ఘనిస్తాన్‌తో జరిగిన గ్రూప్-బి తొలి లీగ్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 107 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 315పరుగుల భారీస్కోర్ నమోదు చేసింది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 43.3ఓవర్లలో 208పరుగులకే కుప్పకూలింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాను రికెల్టన్(103) సెంచరీతో ఆదుకున్నాడు. మరో ఓపెనర్ టోనీ డిజోర్జీ త్వరగా పెవీలియన్‌కు చేరినా.. రికెల్టన్ మాత్రం మెరుపులు మెరిపించాడు. 106బంతుల్లో 7ఫోర్లు, సిక్సర్ సాయంతో 103 పరుగులు చేసి సమన్వయలోపంతో రనౌటై పెవిలియన్‌కు చేరాడు. కెప్టెన్ టెంబా బావుమా(58), వండర్ డస్సెన్(52), మార్‌క్రమ్(52నాటౌట్) అర్ధసెంచరీలతో మెరిశారు. దీంతో దక్షిణాఫ్రికా భారీస్కోర్ చేసింది. ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లలో మహ్మద్ నబీకి రెండు, ఫరూఖీ, ఒమర్జాయ్ తలా వికెట్ సాధించారు. స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక్క వికెట్ కూడా దక్కలేదు. అనంతరం ఆఫ్ఘనిస్తాన్ మిడిలార్డర్ బ్యాటర్ రామత్ షా(90) మినహా.. మరే బ్యాటర్ రాణించలేదు. ఓపెనర్ గుర్బాజ్(10), జద్రాన్(17), సెద్ధిఖుల్లా(16), కెప్టెన్ షాహిది(0) నిరాశపరిచారు. దీంతో ఆఫ్ఘన్ జట్టు 89పరుగులకే టాపార్డర్ ఐదు వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత రామత్ షా రాణించినా.. అతనికి సహకారం అందించే బ్యాటర్ కరువయ్యాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో రబడాకు మూడు, ఎన్గిడి, ముల్డర్‌కు రెండేసి, జాన్సెన్, మహరాజ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రికెల్టన్‌కు దక్కింది.

స్కోర్‌బోర్డు...

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: రికెల్టన్ (రనౌట్)రషీద్ ఖాన్/గుర్బాజ్ 103, జార్జి (సి)అజ్మతుల్లా (బి)నబీ 11, బవుమా (సి)సెద్ధిఖుల్లా (బి)నబీ 58, డస్సెన్ (సి)షాహిది (బి)నూర్ అహ్మద్ 52, మార్‌క్రమ్ (నాటౌట్) 52, డేవిడ్ మిల్లర్ (సి)రామత్ షా (బి)ఫారుఖీ 14, జాన్సన్ (బి)అజ్మతుల్లా 0, ముల్డర్ (నాటౌట్) 12, అదనం 13. (50ఓవర్లలో 6వికెట్ల నష్టానికి) 315పరుగులు. **వికెట్ల పతనం:** 1/28, 2/157, 3/248, 4/298, 5/299 **బౌలింగ్:** ఫారుఖీ 8-0-59-1, అజ్మతుల్లా 6-0-39-1, నబీ 10-0-51-2, రషీద్ ఖాన్ 10-0-59-0, కుల్‌బుద్దిన్ 7-0-42-0, నూర్ అహ్మద్ 9-0-65-1.

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)మహరాజ్ (బి)ఎన్గిడి 10, జద్రాన్ (బి)రబడా 17, సిద్ధిఖుల్లా (రనౌట్)జాన్సెన్ 16, రామత్ షా (సి)రికెల్టన్ (బి)రబడా 90, హజ్మతుల్లా (సి)బవుమా (బి)ముల్డర్ 0, అజ్మతుల్లా (సి)రికెల్టన్ (బి)రబడా 18, మహ్మద్ నబీ (సి)రబడా (బి)జాన్సెన్ 8, గుల్బద్దీన్ నైబ్ (సి)బవుమా (బి)ఎన్గిడి 13, రషీద్ ఖాన్ (సి)మార్‌క్రమ్ (బి)మహరాజ్ 18, నూర్ అహ్మద్ (బి)ముల్డర్ 9, ఫారూఖీ (నాటౌట్) 0, అదనం 9. (43.3 ఓవర్లలో ఆలౌట్) 208పరుగులు. **వికెట్ల పతనం:** 1/16, 2/38, 3/50, 4/50, 5/89, 6/120, 7/142, 8/169, 9/208, 10/208 **బౌలింగ్:** జాన్సెన్ 8-1-32-1, ఎన్గిడి 8-0-56-2, రబడా 8.3-1-36-3, ముల్డర్ 9-0-36-2, మహరాజ్ 10-0-46-1.



బెంగళూరుకు ముంబయి ఝలక్

- మహిళల ప్రీమియర్ లీగ్

బెంగళూరు: మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపిఎల్)లో మరో హోరా హోరీ పోరు సాగింది. చివరి ఓవర్ వరకు సాగిన ఈ మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ నాలుగు వికెట్ల తేడాతో బెంగళూరుపై విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 167పరుగులు చేయగా.. అనంతరం ముంబయి 19.5ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 170 పరుగులు చేసి గెలిచింది. ముంబయి జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(50), స్కీవర్ బ్రంట్(42)కి తోడు చివర్లో అమన్‌జ్యోత్ కౌర్(34) కీలకపాత్ర పోషించారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ కెప్టెన్ మంధాన(25), హోడ్జ్(9) రఘ్వీ బిస్ట్(1), కనిక అహుజ(3) నిరాశపరిచారు. దీంతో బెంగళూరు జట్టు 57పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఎలైసే పెర్రీ(81), రీచా ఘోష్(28) కలిసి 5వ వికెట్‌కు 50పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. దీంతో బెంగళూరు జట్టు 167పరుగుల గౌరవప్రద స్కోర్ మాత్రమే చేయగల్గింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అమన్ జ్యోత్‌కు దక్కింది.

డబ్ల్యుపిఎల్‌లో నేడు...
ఢిల్లీ క్యాపిటల్స్ × యుపి వారియర్స్

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68